VISALAANDHRA Phone 6376
ఉదయం
* * Regd No. H. 203

విశాలాంధ్ర

702461

సంపుటి 16, సంచిక 258] విజయవాడ 11—12—1966 ఆదివారం [8 పేజీలు 15 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9.75	11 25
ఒక మాసం	3 25	3 75

అంబికేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)
[illegible] మార్టేరు. ప. గో. జిల్లా
సప్తధాతు రసాయనం — రక్తవృద్ధి, బలము [illegible] కలుగజేయును
కేటలాగునకు నేడే వ్రాయండి!
పరిశోధిత మూలికలు విశ్లేషణము — పరిశోధనశాల
250 సశాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రదేశమంతటా ముఖ్య [illegible] ఏజెంట్లు గలరు

కాంగ్రెస్ స్వప్రయోజనాల సాధనకే అత్యవసరపరిస్థితి పొడిగింపు

ప్రభుత్వ దుష్ట నిర్ణయంపై రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా ప్రభృతుల నిశిత విమర్శ

ఈ పరిస్థితిలో ఎన్నికలు స్వేచ్ఛగా ఎలా జరుగుతాయని సూటి ప్రశ్న

న్యూఢిల్లీ డిసెంబరు 10

పాలకపార్టీ స్వార్థ ప్రయోజనాలను ఈడేర్చుకొనడానికే తిరిగి అత్యవసర పరిస్థితిని పొడిగించిందనీ. అత్యవసర పరిస్థితి అమలులో ఉండగా దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగానూ, సక్రమంగానూ ఎలా జరగగలవని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీయుతులు ఎ పి చటర్జీ (మార్క్సిస్టు) జి. మురహరి (యస్ ఎస్ పి) ముల్కా గోవిందరెడ్డి (పి యస్ పి) నిశితంగా విమర్శించారు.

దేశంలో అత్యవసర పరిస్థితి పొడిగించబడినట్లు అంతకు క్రితం హోం మంత్రి శ్రీ చావన్ చేసిన ప్రకటనపై వీరు మాట్లాడుతూ పై విధంగా విమర్శించారు.

శ్రీ భూపేష్ తదితర ప్రతిపక్ష సభ్యులు నిరంతరాయంగా ఎదురు సవాళ్ళు వేస్తూ వుండగా శ్రీ చావన్ తన ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించుకొంటూ ప్రతిపక్షసభ్యులు వాస్తవ విషయాలను తెలుసుకొనకుండానే తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారని ఆరోపించారు.

విదేశీ దురాక్రమణ వల్ల భారతదేశ భద్రతకు ప్రమాదం వున్నందున దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారన్న విషయంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు. అంతరంగిక పరిస్థితితో దీనికి నిమిత్తం లేదన్నారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపు పూర్తిగా విదేశీ దురాక్రమణ ప్రమాదంమీదే ఆధారపడి వుంది. అయితే విదేశీ దురాక్రమణ ప్రమాదాన్ని గురించి మన అంచనా ఏమిటి? అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

దీనిపై శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ ఎ.పి. చటర్జీ మాట్లాడుతూ రాజ్యాంగంలో 352 నిబంధనలో "విదేశీ దురాక్రమణ ఏర్పడిన దృష్ట్యా" అని వుంది "ప్రమాదం" అని లేదు అని పేర్కొన్నారు.

దీనికి శ్రీ చావన్ సమాధానమిస్తూ, విదేశీ దురాక్రమణ ద్వారా భారతదేశ భద్రతకు ప్రమాదం వున్నదనే ఆమాట అర్థం అన్నారు.

శ్రీ చటర్జీ మాట్లాడుతూ విదేశీ దురాక్రమణ ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి ప్రకటించబడిందని. కానీ ప్రస్తుతం విదేశీ దురాక్రమణ ఏదీ లేదుగనుక అత్యవసర పరిస్థితి కొనసాగించడానికి ప్రాతిపదిక ఏదీ లేదని అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. డి. పాండే మాట్లాడుతూ గతకొన్ని మాసాలుగా దేశంలో విద్రోహచర్యలు, గృహ దహనాలు జరుగుతున్నదృష్ట్యా అత్యవసర పరిస్థితిని వెంటనే తొలగించ రాదన్నారు.

శ్రీ చావన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి పొడిగింపు వల్ల సభ్యుల ఆందోళనను తాను అర్థం చేసుకోగలనని, తాను స్వేచ్ఛా ప్రేమిగా ఈ అభిప్రాయంలో పాలుపంచుకుంటున్నానని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ఎత్తివేసే విషయం గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించే సమయం తప్పనిసరిగా వస్తుందన్నారు.

1963 జూన్, డిశంబరు, 1964 డిశంబరు 1966 ప్రారంభంలో అత్యవసర పరిస్థితిని పొడిగించేటప్పుడు ప్రభుత్వం ప్రతి పర్యాయం చేసిన సమీక్షలను ఆయన ప్రస్తావించారు.

ప్రముఖ న్యాయవేత్త, గత మే నెల తేదీన సుప్రీం కోర్టు వెల్లడించిన అభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోని తీసుకొన్నారన్నారు. జాతీయ రక్షణకు లేదా భద్రతకు ప్రత్యక్షంగా సంబంధించిన వ్యవహారాల్లోనే అది అమలు. నేఫా మణిపూర్, నాగభూమివంటి ప్రాంతాలకే దేశరక్షణ చట్టం వర్తింపచేయబడుతుందని తనకు ముందు ఈ పదవిలో ఉన్న హోంమంత్రి కొన్ని మినహాయింపులు ప్రకటించారన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో మాత్రమే అత్యవసర పరిస్థితిని కొనసాగించాలన్న సూచనను శ్రీ చావన్ నిరాకరిస్తూ అత్యవసర పరిస్థితి అనేది అవిభాజ్యమైనదని, ప్రభుత్వం సంప్రదించిన న్యాయ శాస్త్ర ప్రవీణులు చెప్పారన్నారు. దేశంలో ఒక చిన్న ప్రాంతం విదేశీ దురాక్రమణకు గురి అయితే మొత్తం దేశానికంతా వర్తింపజేయవలసి వుంటుందన్నారు.

భారత-పాక్ సంఘర్షణ అనంతరం జరిగిన పునః పరిశీలన, తాష్కెంట్ ఒప్పందం దృష్ట్యాను, న్యాయ శాస్త్రవేత్తల అభిప్రాయాలను దృష్టిలోకి తీసుకొన్న పిమ్మట ప్రస్తుతం అన్ని ప్రత్యేకాధికారాలలోనూ కొన్ని సరి

(మిగతా 2 వ పేజీలో)

రు. 522 కోట్లతో రాష్ట్ర నాల్గవ ప్రణాళిక

బ్రహ్మానందరెడ్డి పత్రికా గోష్ఠి

హైదరాబాద్, డిసెంబరు 10

రాష్ట్ర నాల్గవ ప్రణాళికావ్యయం రు 522 కోట్లుగా తాత్కాలికంగా నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఢిల్లీలో ప్లానింగ్ కమిషన్‌తో చర్చల అనంతరం నేడిక్కడకు వచ్చి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాల నిర్వహణకై కేటాయించిన మొత్తంలో బహుశా రాష్ట్రం వంతు రు. 40 కోట్లు రావచ్చునని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వ యాజమాన్యాన నిర్వహించే పథకాలనిమిత్తం అదనంగా మరో 200 కోట్ల రూపాయలను కేటాయించాలని నిన్నటి సమావేశంలో వాదించటం జరిగిందని ఈ వాదన అంగీకరించబడితే, ఆంధ్రప్రదేశ్‌కు దానిలో మరికొంత వాటా వస్తుందని ఆయన తెల్పారు.

రాష్ట్ర నాల్గవ ప్రణాళికలో ప్రథమ స్థానం విద్యుచ్ఛక్తికి, ద్వితీయ స్థానం నీటి పారుదలకు ఇవ్వనున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని నాగార్జునసాగర్, తదితర ప్రాజెక్టులకై ఎంతెంత మొత్తాలను ఖర్చు పెట్టనున్నారని పత్రికా విలేకరులు ప్రశ్నించగా, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 45 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని, కాని కేంద్రం రు.55 కోట్లను వెచ్చించాలని కోరుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీశైలం జలవిద్యుత్ పథకానికి సుమారు రు. 18 కోట్లు, పోచంపాడు ప్రాజెక్టుకు దాదాపు రు. 15 కోట్లు కేటాయించనున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఆర్థిక వనరుల పరిస్థితి క్లిష్టంగా వున్నదని ఆయన అన్నారు. మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు కేంద్రం నుండి పొందే సహాయం మొత్తాలకన్నా ఎక్కువ మొత్తాలనే రాష్ట్ర ప్రణాళికకు సమకూర్చుకో గలుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మాత్రం ఆ పని చేయలేకపోతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రణాళికా వ్యయం రు. 522 కోట్లు కాగా కేంద్రంచేసే సహాయం రు. 280 కోట్లు అని ఆయన తెల్పారు.

అధికలాభాలను కోరుతూ మిల్లర్లు సమ్మె చేయనున్న విషయాన్ని పత్రికా విలేకరులు ఆయన దృష్టికి తీసికొనిరాగా, వారి వాదనలు వినే నిమిత్తం రేపు మిల్లర్లతో తాను చర్చలు జరుపనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

వలయార్ స్టేషను సమీపంలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్

పాల్ఘాట్ డిసెంబరు 10

ఈరోడ్ నుంచి ఓలవకోట్ వెళ్తున్న పార్సిల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజను పెట్టెలు వలయార్ స్టేషన్ సమీపంలో నేటి ఉదయం రైలు పట్టాలు తప్పాయి.

తత్ఫలితంగా కొచ్చిన్, మంగళూరు - వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్ళన్నీ 8 నుంచి 10 గంటల ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుతున్నాయి.

ఎక్స్‌ప్రెస్ రైలింజను పట్టాలు తప్పిన కారణంగా ప్రాణనష్టమేమీ జరుగలేదని అధికారులు ప్రకటించారు. ప్రమాద కారణాల గురించి దర్యాప్తు జరుగుతున్నది.

అనావృష్టికి గురియైన మన దేశ ప్రజలకు తోడ్పడండి
విరాళాలను నగదు రూపంలో కానీ, వస్తు రూపంలో కానీ
ప్రధాన మంత్రి కరువు సహాయక నిధి
ప్రధాన మంత్రి సచివాలయం,
న్యూఢిల్లీ-11 కు పంపండి.
DA 66/F1

కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల ఆదాయాల పెంపు

ఒప్పందం కుదిరినందున సమ్మె విరమణకు నిర్ణయం

తిరువనంతపురం, డిసెంబరు 10

తమ కోర్కెల విషయమై నేడిక్కడ త్రైపాక్షిక సమావేశంలో ఒక ఒప్పందం కుదిరినదృష్ట్యా రేపు అర్ధరాత్రినుండి ప్రారంభించవలసివున్న సమ్మెను కేరళ విద్యుచ్ఛక్తి బోర్డులో పనిచేస్తున్న కార్మికులు విరమించుకున్నారు.

కొత్తగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఒక్కొక్క ఉద్యోగికి తాత్కాలికంగా అదనంగా నెలకు 52 రూపాయలు బోర్డు చెల్లించవలసి వుంటుంది. ఇందువల్ల విద్యుచ్ఛక్తి బోర్డు సంవత్సరానికి 12 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు పెట్టవలసి వస్తుందని. అధికార ప్రతినిధులు తెల్పారు.

వేతనాల స్కేళ్ళు, కరువుభత్యం. ఇతర కార్మిక కోర్కెలకు సంబంధించిన వివాదాలను, బొంబాయిలోని జాతీయ పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు చెందిన శ్రీ సలీమ్ మర్చంట్ మధ్యవర్తిత్వాన్ని [illegible] ఉభయ పక్షాలు అంగీకరించాయి.

ఒప్పందం కుదిరిన తర్వాత రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ యస్. చంద్రభాను పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, ఒప్పందంప్రకారం ఉద్యోగుల ఆదాయాలను తాత్కాలికంగా పెంచటంవల్ల సంవత్సరానికి బోర్డుకు 12 లక్షల రూపాయలు అదనంగా వ్యయమౌతుందని, అలాగే ఒప్పందంప్రకారం ఉద్యోగులకిచ్చే ఇతర సౌకర్యాలవల్ల మరో 12 లక్షల రూపాయలు అదనంగా ఖర్చవుతాయని అన్నారు.

జాతీయ లక్ష్యాలతో ఎట్టి పొత్తులేని నేటివిద్యావిధానం

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో డాక్టర్ సూరి భగవంతం నిశిత విమర్శ

శాస్త్ర విజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని ఉద్బోధ

వాల్తేరు, డిసెంబరు 10

జాతీయ లక్ష్యాలకూ, ప్రయోజనాలకూ నేటి విద్యా విధానం అనుగుణ్యమైనది కాదని కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్రీయ సలహాదారు డా॥ ఎస్ భగవంతం నేడిక్కడ ఆంధ్రవిశ్వవిద్యాలయ 40 వ స్నాతకోత్సవం సభలో ప్రసంగిస్తూ విమర్శించారు

జాతీయసమస్యల పరిష్కారానికి శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన స్పష్టంచేశారు

'విజ్ఞానం కోసమే విజ్ఞానం అనే వాదనను' ఆయన పూర్తిగా ఖండిస్తూ విశ్వవిద్యాలయాల కార్యక్రమాలూ, పథకాలూ మొత్తం దేశావసరాలతో, ప్రణాళికతో సమన్వయం చేయాలని ఉద్బోధించారు. మన దేశంలో ప్రస్తుతం విద్యార్థులు చదువుతున్న విద్యావిధానం అనిర్దిష్ట [illegible] లక్ష్యంలేని ఎక్కడా పొంతనలేనిదని అన్నారు. విద్యార్థి యువకులలో ఇటువంటి లక్ష్యరహితమైన విద్య [illegible] ప్రారంభమైతే. అది ఇంకా దిగజారుతూ [illegible] అవసరాలలోనే అసంతృప్తి తిరిగి వెనుకకు మరలేస్థితి లేకుండా చేస్తుందని ఆయన హెచ్చరించారు.

నేటి ప్రపంచంలో శాస్త్ర విజ్ఞాన ప్రాధాన్యాన్ని వివరిస్తూ "ఒక వైపున జనాభా పెరుగుదల, శాస్త్రవేత్తల పెరుగుదల విషయమై తులనాత్మక పరిశీలన జరిగింది. ఈ పెరుగుదల రేట్లు రెండూ పూర్తిగా భిన్నంగా వున్నాయని ఈ పరిశీలన తెలియజేస్తున్నది. జనాభా పెరుగుదల సమస్యకంటే శాస్త్రవేత్తలసమస్య నేడు అత్యంత తీవ్రమైనది. జనాభా పెరుగుదలవల్ల తక్షణ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. గాబట్టి, అది ఇతోధికంగా ప్రచారంలోకి వస్తున్నది.

జనాభా 40 లేక 50 ఏండ్లకు ఒక పర్యాయం మాత్రమే రెట్టింపు అవుతున్నది. కాగా, ప్రతి 10 లేక 15 ఏండ్లలోనే శాస్త్రజ్ఞుల సంఖ్య రెట్టింపు అవుతున్నది" అని అన్నారు. జనాభా చరిత్ర శాస్త్రవిజ్ఞాన చరిత్రకు పూర్తిగా భిన్నమైనదని ఆయన చెప్పారు.

"మన శాస్త్రవిజ్ఞానాన్ని నూతన ప్రయోగాలను గురించిగాక రాజకీయాల యుద్ధాలను గురించి చర్చిస్తున్నారంటే పూర్తిగా గతంలోనే జీవిస్తున్నారన్నమాట. శాస్త్రవిజ్ఞానం. నూతన విషయాలు కనుగొనటం మన చరిత్రలోని అంశాలు. యుద్ధాలు, రాజకీయాలు గత కాలపు సమస్యలు. వాటిని సృష్టించిన

(మిగతా 2 వ పేజీలో)

భారతదేశానికి సోవియట్ రుణ సహాయం

ఒప్పందపత్రంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10

నాల్గవ ప్రణాళికా కాలంలో భారత దేశంలో పారిశ్రామిక సంస్థల, ప్రాజెక్టుల నిర్వహణకు రు 250 కోట్లను దీర్ఘకాలిక రుణంగా సోవియట్ యూనియన్ భారత దేశానికి ఇవ్వటానికి కుదిరిన ఒప్పందంపై నేడిక్కడ భారత - సోవియట్ ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు

ఒప్పందం పత్రంపై భారత ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయంలో నేడు సంతకాలు జరిగాయి. సోవియట్ విదేశీ ఆర్థిక సంబంధాల కమిటీ అధ్యక్షులు యస్. ఎ. స్కాచ్‌కోవ్, భారత ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌదరి ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు.

ఈ కొత్త రుణం కూడా గతంలో సోవియట్ భారతదేశానికిచ్చిన సహాయక రుణాల పద్ధతులపైనే మంజూరు చేశారు. ఇప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం రు. 250 కోట్లు రుణం లభించటంతో, సోవియట్ నుంచి భారతదేశానికి నాల్గవ ప్రణాళికకు అందే మొత్తం రుణం దాదాపు రు. 750 కోట్లు (100 మిలియన రూబుల్సు) అవుతుంది.

ఈ ఋణ సహాయం భారతదేశ ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి వినియోగించబడుతుంది. భారతదేశంలోని కొన్ని పారిశ్రామిక సంస్థల నిర్వహణకు, ఉక్కు నాన్‌ఫెర్రస్ లోహాలు, బొగ్గు, గనుల త్రవ్వకం మొదలైన పథకాలకు, నూనె అన్వేషణ, విద్యుచ్ఛక్తి. నాల్గవ ప్రణాళికలో తలపెట్టే తదితర పథకాల నిర్వహణకు, అలాగే భూగర్భ పరిశోధనలకు, ఇతర సాంకేతిక నిపుణుల శిక్షణకు ఈ ఋణసహాయాన్ని వినియోగిస్తారు.

ఈ ఒప్పందంలోని ముఖ్యాంశాలు : భారతీయ సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇవ్వటం, భారత దేశంలో పెక్కు పారిశ్రామిక, సాంకేతిక శిక్షణా కేంద్రాలను నెలకొల్పటం. నాల్గవ ప్రణాళికలో భారత్ - సోవియట్ సహకారంతో నిర్వహించే ప్రాజెక్టులలో భారతీయ సంస్థలకు నమూనాలను తయారు చేయటంలోనేమి ఇతరత్రానేమి అధిక ప్రాధాన్యత ఇవ్వటం.

హైదరాబాద్ వాటర్ వర్క్సు కార్మికుల నిరసన సమ్మె

డిసెంబరు 13 న

హైదరాబాద్, డిసెంబరు 10

ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా, హైదరాబాద్ వాటర్ వర్క్సు డివిజన్ కార్మికులు డిసెంబరు 13 మధ్యాహ్నం 12 గంటలనుంచి సాయంత్రం 6 గంటలవరకు నిరసనసమ్మె జరపాలని నిర్ణయించుకున్నారు.

యూనియన్ కార్యాలయ సమీపంలో నిన్న జరిగిన కార్మికుల సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

ఆ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. యస్. మహదేవన్ తదితరులు ప్రసంగించారు.

మఖ్దూమ్‌కు అభినందనలు

ఆయన కవితా మహోత్సవ సందర్భంలో

విజయవాడ, డిసెంబరు 9

ప్రఖ్యాత ఉర్దూ విప్లవ కవి, శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్‌కు ఆయన కవితా మహోత్సవ సందర్భంలో ఆంధ్రాభ్యుదయ రచయితల సంఘం, విశాలాంధ్ర దినపత్రిక సంపాదకులు, విశాలాంధ్ర ప్రచురణాలయం, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు తమ అభినందన సందేశాన్ని పంపారు. శ్రీ మఖ్దూమ్ చిరాయురారోగ్యాలతో వర్ధిల్లి మరిన్ని ఉత్తమ కావ్యాలను సృష్టించాలని వారు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

ముజాఫర్‌పూర్‌లో పోలీసు కాల్పులు

ఒక అధ్యాపకుని మృతి

మరో విద్యార్థికి తీవ్రమైన గాయాలు

ముజాఫర్‌పూర్ (బీహార్), డిసెంబరు 10

ముజాఫర్‌పూర్‌లోని రామదయాళ్‌సింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు నేడు జరుపుతున్న ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరుపగా, కళాశాల అధ్యాపకు డొకరు అక్కడికక్కడే మరణించారు మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు.

ఈ ఘటనకు ముందు విద్యార్థులు పోలీసులపై రాళ్ళు రువ్వారని, పలువురు పోలీసులు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని అధికార్లు ఆరోపిస్తున్నారు.

ఉదయంనుంచి సాయంత్రం వరకు 3 రోజులపాటు కర్ఫ్యూ అమలులోవుంటుందని అధికారులు నేడు ప్రకటించారు.

* * *

రాజభవన్‌కు 400 మీటర్ల ప్రాంతంలో ఎట్టి ప్రదర్శనలు, బహిరంగ సభలు 24 గంటలపాటు జరపకూడదని తిరువనంతపురం జిల్లా కలెక్టరు నిషేధాజ్ఞ జారీచేశారు.

ఐ. రా. స బడ్జెట్ బాకీని చెల్లించుటకు ఇండొనేషియా సమ్మతి

ఐరాస, డిసెంబరు 8

1965 జనవరి 1 నుండి ఈ సంవత్సరం సెప్టెంబరు 28 వ తేదీ వరకు వున్న 21 మాసాలలో ఐరాసకు ఇండొనేషియా వున్న బాకీని చెల్లించటానికి ఇండొనేషియా అంగీకరించిందని సర్వసభ్య సమావేశ బడ్జెట్ కమిటీ నివేదికలో ఐరాస ప్రధాన కార్యదర్శి ఊథాంట్ వెల్లడించారు.

ఏమాత్రం సిగ్గువున్నా కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేయాలి

సుప్రీంకోర్టు తీర్పుపై

శ్రీ మొహిత్ సేన్ ప్రకటన

హైదరాబాద్ డిసెంబరు 10

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టంలో రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 13ఎ సెక్షన్ రాజ్యాంగవిరుద్ధమని చెల్లనేరదని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వటంతో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమికహక్కులను కాలరాయటానికి కాంగ్రెసు మంత్రివర్గం తయారైన విషయం మరో మారు నిరూపితమైందని, కనుక కాంగ్రెస్ మంత్రులకు ఏమాత్రం సిగ్గూ, లజ్జా వున్నా వెంటనే వారు తమ పదవులకు రాజీనామా యివ్వాలని హైదరాబాద్ నగర కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ మొహిత్ సేన్ నేడిక్కడ విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

* * *

పూరి. డిసెంబరు 9

గోవధను నిషేధించాలని డిమాండ్ చేస్తూ 20 రోజులనుండి నిరాహారదీక్ష జరుపుతున్న జగద్గురు పూరీ శంకరాచార్య ఆరోగ్య పరిస్థితి మరింత ప్రమాదకరంగా వున్నట్లు పూరీ, ప్రభుత్వ డాక్టర్ చెప్పారు. పండ్లరసం పుచ్చుకొనకపోతే పరిస్థితి మరింత క్షీణిస్తుందని, ప్రభుత్వడాక్టర్ రాఘవరావు ఆయనకు తెలిపారు.

వియత్నాంగ్‌కు సోవియట్ అమూల్య సాయం

ప్లయికూ (దక్షిణవియత్నామ్,) డిసెంబరు 9

అమెరికా బి-52 భారీ యుద్ధవిమానాలు వియత్కాంగ్ కేంద్రాలమీద దాడికి బయలు దేరుతున్నాయనగా రెండుగంటలు ముందుగానే గ్వామ్‌ద్వీప తీరప్రాంతంలో తిరుగాడే సోవియట్ నౌకలు రహస్య సంకేతాలద్వారా. ఆ దాడివిషయాన్ని వియత్కాంగ్ పోరాటవీరులకు తెలియచేస్తున్నట్లు నేడు వియత్కాంగ్ గెరిల్లా ఫిరంగీలద్వారా వెల్లడైంది.

గ్వామ్‌దీవులనుంచి సుమారు 2500 మైళ్ల ప్రయాణంచేసి అమెరికాయుద్ధ విమానాలు వియత్నామ్ మీద దాడి చేస్తాయి. ఈ భారీ యుద్ధ విమానాలు ఒక్కొక్కటి 27 టన్నుల బాంబులను మోసుకొని పోగలవు. అందుచేత ఇవి చేయకలిగిన విధ్వంసకాండ చాలాభయంకరమైనది.

అమెరికా సైనికోద్యోగులు, సోవియట్ నౌకలు రేడియో సంకేతాలద్వారా అమెరికా బాంబర్లు బయలుదేరుతున్న సంగతిని

అమెరికా బాంబు దాడుల గురించి రహస్య సమాచారం

హానోయికి అవతలలో వున్న వియత్కాంగ్ గెరిల్లాలరహస్య కేంద్రాలకు సైతంముందుగానే తెలియజేస్తుండటం వలన వారు ముందు జాగ్రత్త తీసుకోగలుగుతున్నారని అన్నారు.

నిజాన్ని చూడనొల్లని చైనా పాత పాట

హాంకాంగ్, డిసెంబరు 9

ఒక వైపున వియత్నామ్ పోరాటదళాలకు సోవియట్ అనేక విధాల సహాయం చేస్తుండగా చైనా నాయకులు తమ సోవియట్ అంధవ్యతిరేకతతో వియత్నామ్ ప్రజల పోరాటానికి ద్రోహం చేస్తుందని నేడుమరో సారి తన పాతపాటను వల్లించింది.

వియత్నాం ప్రజానీకానికి సోవియట్ ద్రోహం చేసిందంటూ నేటి రాత్రి చైనా నిందా ప్రచారాలతో కూడిన ఒక ప్రకటన చేసింది.

తైవాన్ ప్రతినిధి పాల్గొన్న సింగపూర్ అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశానికి సోవియట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక అధికార ప్రతినిధిని పంపినందుకు చైనా ఈ ప్రకటన చేసింది.

గత అక్టోబరునుంచి ఆగ్నేయాసియాలో చాంగ్‌కై షేక్ ముఠా సరసన సోవియట్ యూనియన్ [illegible] ఇది 11వ సారి అని చైనా తన ప్రకటనలో నిందించింది.

జెనీవా ఒప్పందాలను సంపూర్ణంగా అమలు జరపడంద్వారా వియత్నాం సమస్యను పరిష్కరించాలనే తన పాటను సోవియట్‌యూనియన్ వదులుకొన్నదనికూడా ఆరోపించింది.

వత్తిడి తెచ్చి బస్సు పర్మిట్ ఇప్పించిన మంత్రి

రాజబహదూర్‌పై యస్. యస్. పి. సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10

1964 లో అప్పటి రవాణా శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ తన పలుకుబడిని ఉపయోగించి, వత్తిడిచేసి బస్సు పర్మిట్లు ఇప్పించారని ఎస్.ఎస్.పి.సభ్యులు శ్రీ రాజ్‌నారాయణ్ నేడు తిరిగి రాజ్యసభలో విమర్శించటంతో, కాంగ్రెస్ సభ్యులు హఠాత్ ప్రత్యారోపణలు చేయటం ప్రారంభించారు.

యస్. యస్. పి. సభ్యులు శ్రీ రాజ్ నారాయణ్, కాంగ్రెసు సభ్యులు ఒకరిమీద మరొకరు, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవటంతో, సభాకార్యక్రమం కొంత సేపు కుంటుపడింది.

శ్రీ రాజ్ నారాయణ్ తన ముందున్న కొన్ని పత్రాలను నేలకు విసిరికొడుతూ, రవాణా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్, రవాణా శాఖపైన, ఢిల్లీ చీఫ్ కమిషనర్ మీద బస్సు పర్మిట్లను ఇప్పించేందుకు వత్తిడి తెచ్చారని ఉద్ఘాటించారు.

సభ నాయకులు శ్రీ యం. సి. చాగ్లా మాట్లాడుతూ, ఈ ఆరోపణలు చేస్తానని శ్రీ రాజ్‌నారాయణ్ ముందుగా మంత్రి రాజ్ బహదూర్‌కు నోటీసు ఇచ్చారో లేదో తనకు తెలియదని అన్నారు.

మన రాజకీయాలు

వాస్తవికతతో కూడిన విజ్ఞత! ఊహాజనితమైన అతిశయం

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి రానున్న ఎన్నికల్లో పాల్గొనే పార్టీ, అభ్యర్థుల మొదటిజాబితాను విడుదలచేసింది. 72 శాసనసభస్థానాలకు, 14 లోక్‌సభ స్థానాలకు ప్రస్తుతానికి అభ్యర్థులను ప్రకటించింది. మరి కొన్ని స్థానాలకు తర్వాత ప్రకటించనున్నది.

ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర రెడ్డి వివరించినట్లు సాధ్యమైనన్ని స్థానాలలో కాంగ్రెసును ఓడించే లక్ష్యంతోనే, ఈజాబితా తయారు చేయబడింది. తనకు పూర్తిబలమున్న స్థానాలను మాత్రమే ప్రదేశ్ సమితి ఎన్నుకున్నది.

ఈ ఎన్నికలలో, వీలైనన్ని స్థానాలు కమ్యూనిస్టు పార్టీ సంపాదించుకోవాలనే లక్ష్యంతో పాటు, ఇతర ప్రజాతంత్ర ప్రతిపక్షాలు కూడా తమ బలాన్ని వృద్ధిచేసుకోవాలనే లక్ష్యంతోనే ఇప్పటికీ కమ్యూనిస్టు పార్టీ వ్యవహరించుచున్నది.

మార్క్సిస్టుపార్టీతో దీర్ఘకాలంగా జరిపిన ఎన్నికల సర్దుబాట్లు సంప్రతింపులు విఫలమైన ఫలితంగా, 22 శాసనసభ స్థానాలకు, 4 లోక్‌సభ స్థానాలకు ఉభయ పార్టీల మధ్య పోటీ ఏర్పడ్డది.

ఆంధ్రలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఎన్నికల ఒప్పందం కుదిరినట్లయితే వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు అది ఎంతో బలాన్ని చేకూర్చుతుందనే అవగాహనతో గత 8, నెలలుగా ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య ఎన్నికల సర్దుబాట్లకై కమ్యూనిస్టుపార్టీ నిర్విరామంగా కృషి చేసింది.

ఎన్నికలలో కాంగ్రెసును ఓడించటం ప్రధాన లక్ష్యం. ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్యగల సిద్ధాంత విభేదాలపై ప్రజలు తీర్పు చెప్పటం సమస్య కానేకాదు. గనుక, ఎన్నికల కాలంలో, సిద్ధాంత వివాదాలకు స్వస్తి చెప్పవలసిందిగా ప్రతిపాదించింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య, పార్టీల అనుచర వర్గాల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడటానికి ఎంతగానో తోడ్పడగల ఈ ప్రతిపాదనను మొదట్లోనే మార్క్సిస్టుపార్టీ నిరాకరించింది.

ఐక్యతకు మార్క్సిస్టు నాయకత్వం వ్యతిరేకత

మొదట్లో అసలు సంప్రతింపులలే మార్క్సిస్టు నాయకత్వం వైముఖ్యం వెలిబుచ్చింది. ఐనప్పటికీ కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిన ఎన్నికల సర్దుబాట్ల నినాదం, ప్రజావాంఛకు అనుగుణమైన నినాదమైనందునా ఉభయ కమ్యూనిస్టు పార్టీల అనుచరవర్గంలోని అధిక సంఖ్యాకుల ఆకాంక్ష ప్రతిబింబమైనందున, మార్క్సిస్టు పార్టీనాయకత్వం, సంప్రతింపులకుఅయిష్టతో నైనప్పటికీ అంగీకరించక తప్పలేదు.

కాని గత ఏడెనిమిది నెలలుగా జరిగిన దఫాలవారీ చర్చలలో ప్రతి సందర్భంలోనూ, ఒకప్రక్క సర్దుబాట్లకు తామూ సుముఖమేనని పైకి అంటూనే, ఆచరణలో, బలాబలాల ప్రస్తావననే ప్రతి సందర్భంలో నూ మార్క్సిస్టు నాయకత్వం చేస్తూవచ్చింది, అందునా తమ బలాన్ని అతిగా అంచనా వేసుకుంటూ, సిసలైన కమ్యూనిస్టు ఉద్యమానికి తామే వారసులమనే అహంభావ ధోరణితో వ్యవహరిస్తూ వచ్చింది. కాంగ్రెసును ఓడించాలనే లక్ష్యంకంటె, తామే నిజమైన కమ్యూనిస్టు పార్టీ అని నిరూపించుకోవాలనేఆత్రయంతోవీలైనన్నిచోట్లకమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఓడించాలనే లక్ష్యాన్ని చేపట్టింది. ఈ ఎత్తుగడలకు ప్రాతిపదికగా ద్విముఖ పోరాటమనే సిద్ధాంతాన్ని జనశక్తి జన్మ దిన సంచికలోనే ప్రతిపాదించింది. ఆదే సిద్ధాంతాన్ని మరో రూపంలో ఆ పార్టీ నాయకులైన శ్రీ నాగిరెడ్డి "సిద్ధాంత రీత్యా రివిజనిజాన్ని ఓడించటం కాంగ్రెసు ఓటమికి తొలి షరతు" అనే సూత్రీకరణ ద్వారా వెల్లడించారు.

ఈ దుష్ట సిద్ధాంత ప్రభావంతోనే మార్క్సిస్టు నాయకత్వం నేటికీ వ్యవహరిస్తున్నది.

ఇందుకు ప్రతిగా, కమ్యూనిస్టు పార్టీ మొదటినుండి ఈనాటికీ, కాంగ్రెసు ఓటమికై వామపక్షాల ఐక్యత అనేనినాదాన్నిమాత్రమే చేపట్టింది. మార్క్సిస్టుపార్టీతో సిద్ధాంత రాజకీయ విభేదాలు లేక కాదు. ఆ సిద్ధాంత రాజకీయ సమస్యలలో మార్క్సిస్టుపార్టీ వైఖరి పూర్తిగా పొరపాటనే గుర్తింపు లేకా కాదు, కాంగ్రెసు ఓడించాలనే ప్రధానలక్ష్యంతో యావత్ ప్రజానీకం ముందుకు సాగుతున్న దశలో అప్రస్తుతాంశాలను లేవనెత్తరాదనే విజ్ఞత ఉన్నందువలననే కమ్యూనిస్టుపార్టీ ఇలా వ్యవహరించింది. నేటికీ వ్యవహరిస్తున్నది.

కనుకనే, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించే లక్ష్యంతో మార్క్సిస్టు నాయకత్వం విచ్ఛిన్నకర వైఖరిని అవలంబిస్తున్నప్పటికీ కమ్యూనిస్టుపార్టీ మాత్రం, దెబ్బకుదెబ్బతీసే వైఖరిని అవలంబించబోదని ప్రదేశ్‌కమ్యూనిస్టు సమితి కార్యదర్శి స్పష్టంచేశారు.

కమ్యూనిస్టు పార్టీ వైఖరి సరైనది, ప్రజాతంత్ర శక్తుల ప్రయోజనాలకు అనుగుణమైనది. మార్క్సిస్టునాయకత్వం అప్రస్తుతాంశాలను లేవనెత్తి విచ్ఛిన్నకర ధోరణిని ఎంతగా అవలంబించినా, కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్రశక్తులలోని ఐక్యతా వాంఛ విచ్ఛిన్నకరుల బహిష్కరించగలవనే, కమ్యూనిస్టుపార్టీ దృఢ విశ్వాసం. ప్రజాతంత్రశక్తుల పైగల విశ్వాసమే, ప్రదేశ్‌సమితికార్యదర్శి పత్రికా గోష్ఠిలో వెలిబుచ్చిన నిగ్రహపూర్వకమైన హుందాతనానికి కారణం.

ఎందుకీ ఆత్మస్తుతి

ఇందుకు విరుద్ధంగా మార్క్సిస్టు నాయకత్వం అత్యంత అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ రాష్ట్రి కార్యదర్శి నవంబరు 30 న జరిపిన పత్రికాగోష్ఠిని డిశంబరు 1 న జనశక్తి ప్రకటించింది. అందులో వారిలా అన్నారు :

"రివిజనిస్టులను కమ్యూనిస్టులని మేము గుర్తించము, కాంగ్రెసును ఎన్నికలలో వ్యతిరేకిస్తున్నా మంటున్నారు గనుక సరే కానివ్వండి అంటున్నాం. కమ్యూనిస్టు ఉద్యమ బలం మాకే ఉంది .. మేము నిజమైన కమ్యూనిస్టులం"

మార్క్సిస్టు పార్టీ బెంగాల్ శాఖ కార్యదర్శి శ్రీ ప్రమోదదాస్‌గుప్తాగారు ఇదే ధోరణిలో మాట్లాడుతున్నారు

ఉభయ పార్టీలమధ్య వివాదగ్రస్తమైన స్థానాలవిషయం మధ్యవర్తితీర్పును కోరదామని కమ్యూనిస్టు నాయకులు సూచించగా,

"సీట్ల కేటాయింపు రాజకీయ సమస్య. అటువంటి సమస్యలు మధ్యవర్తి తీర్పుద్వారా పరిష్కరించడానికి వీలులేదు" అన్నారు.

ఒక స్థానం కొరకు రెండు పార్టీలవారు ప్రయత్నిస్తున్నప్పుడు ఎవరికివారు తమకే ఎక్కువ బలమున్నదని భావించటం,సహజం. అట్టి సందర్భాలలో బలాబలాలను నిర్ణయించటానికి, అందుకు సరియైన కొలతబద్దలను రూపొందించటానికి మధ్యవర్తి ఒక్కడే తగినవాడు. అట్టి మధ్యవర్తి నిర్ణయానికి సైతం మార్క్సిస్టు నాయకత్వం సిద్ధపడక, సీట్ల విషయం రాజకీయ సమస్య అనటంలోనే వారి అసలు వైఖరి అర్థమౌతున్నది.

"రివిజనిస్టులను సిద్ధాంత రీత్యా ఓడించటం తొలివర్య"అని ఎన్నికల సందర్భంలో ప్రస్తావించటం అసంగతం కాదా అని ప్రశ్నిస్తే "దానిదేముంది ఎన్నికలకోసం సిద్ధాంతాలను వదలుకోముగదా" అని మార్క్సిస్టు నాయకత్వం అంటున్నది, మరి సర్దుబాటు విషయంలో మధ్యవర్తి తీర్పుకు అంగీకరించరాదా అంటే అది కుదరదు, ఆర్థిక రాజకీయ సమస్య అని దాట వేస్తున్నారు

డొంక తిరుగుడు వాదనలు

బలాబలాలను నిర్ణయించే ప్రత్యక్ష పరిశీలనను వ్యతిరేకించేందుకై అదొక రాజకీయ సమస్య అని అంటున్నారు. కాంగ్రెసును ఓడించే రాజకీయ కర్తవ్యం ఉన్నదిగదా అంటే, "మా సిద్ధాంత విభేదాలను ఎలా వదులుకుంటాము" అని అంటున్నారు. ప్రతి సందర్భంలోను అప్రస్తుతాంశాలను లేవనెత్తి తక్షణ కర్తవ్యాన్ని పక్కదారులు పట్టిస్తున్నారు.

ఈవిధమైన డొంక తిరుగుడు వాదనలతో మార్క్సిస్టు నాయకత్వంతనఐక్యతా వ్యతిరేక విచ్ఛిన్నకర ధోరణిని దాచిపెట్టుకో యత్నిస్తున్నది,

కాంగ్రెసును ఓడించాలనే తక్షణ రాజకీయ లక్ష్యంకంటే, తమ పార్టీకే కమ్యూనిస్టు పార్టీకంటె బలాధిక్యత వున్నదని నిరూపించుకోవాలనే పాక్షిక దృష్టే మార్క్సిస్టు నాయకత్వంలో ప్రధానంగా వ్యక్తమౌతున్నది. కేరళలో తమ బలాధిక్యత నిరూపితమైనందుననే ఒప్పందం సాధ్యమైందని, యితర రాష్ట్రాలలోకూడా ఈ ఎన్నికలలో ఆ అంశం నిరూపితం కావలసివుందని వారు బాహాటంగా ప్రకటించు కుంటున్నారు.

ఈ ధోరణి మార్క్సిస్టు నాయకత్వంలో కొనసాగినంతవరకు వామపక్షాలమధ్య సర్దుబాట్లు అసాధ్యం. కనుకనే ఈ విచ్ఛిన్నకర ధోరణినుండి మార్క్సిస్టు నాయకత్వాన్ని మరల్చటానికి ఉభయులకూ మిత్రులూ శ్రేయోభిలాషులూఅయినవారూఇప్పటికీ కృషి చేయవలసిందిగా ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

పరిస్థితుల గురించిన వాస్తవ అంచనా, సుహృద్భావం,విజ్ఞత, ప్రజాతంత్ర శక్తులపై విశ్వాసాలపై ఆధారపడి కమ్యూనిస్టుపార్టీ వ్యవహరిస్తున్నది, ఇందుకు విరుద్ధంగా తామే నిజమైన విప్లవకారులమనే అహంభావపూరిత ధోరణితో మార్క్సిస్టు నాయకత్వం వ్యవహరిస్తున్నది. అహంకార పూరిత ధోరణిని ఓడించి విజ్ఞతే గెలుపు అని ఆంధ్రలోని ప్రజాతంత్ర శక్తులు నిరూపించగలవనే మా నమ్మకం.

—బలరామమూర్తి

తపాలా ఎక్‌స్ట్రాడిపార్టుమెంటు ఉద్యోగుల డి. ఎ. పెంపుదల

విజయవాడ, డిసెంబరు 10

తపాల ఉద్యోగుల మూడవ తరగతి సంఘం దీర్ఘకాలంగాగావించినఆందోళనఫలితంగా తపాలా అధికారులు ఈ దిగువ విధంగా డి. ఎ. పెంచుతున్నట్లు నే డిక్కడకు సమాచారం అందింది.

1-12-65 నుండి ఎక్‌స్ట్రా డిపార్టు మెంటల్ సబ్ పోస్టుమాష్టర్లకు ఇంతవరకు వున్న రూ. 16 డి. ఎ. ను రూ. 17.50 కు పెంచారు.

1-8-66 నుండి దీనిని రు. 19.50 లకు పెంచారు.

ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ బ్రాంచి పోస్టు మాష్టర్లకు, డెలివరీ ఏజంట్లకు, మిగతా ఇ. డి ఉద్యోగులందరకు 1-12-65 నుండి రు. 12 నుండి 13 రూ॥లకు డి.ఎ పెంచారు. 1-8-66 నుండి 14-50 లకు పెంచారు.

'నిబంధనల మేరకే పని'

కేరళ సచివాలయోద్యోగుల నిర్ణయం

తిరువనంతపురం, డిసెంబరు 9

కేరళ రాష్ట్రి సచివాలయ ఉద్యోగుల సంఘాలవారు తమ ప్రత్యక్ష కార్యాచరణలో భాగంగా డిసెంబరు 12 నుండి నిబంధనల మేరకే పని చేయవలెననట్టు ఈ రోజు ప్రకటించారు నేటితో వారి కోర్కెల వారం ఆందోళన పూర్తి అయింది.

సచివాలయంలో నిబంధనల ప్రకారమే పని చేస్తామని, అధికంగా ఒక్క నిమిషం కూడా పనిచేయమని 1700 మంది సచివాలయ ఉద్యోగుల తరఫున సచివాలయ కార్యాచరణ సమితి నేటిక్కడ ప్రకటించింది.

వీరు పై కోర్కెలతోపాటు కేంద్ర ఉద్యోగులతో సమానంగా డి. ఎ. ఇవ్వాలనీ, స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలనీ, గృహ వసతులకు డిమాండ్ చేస్తున్నారు.

గోవధ నిషేధంపై చర్చలకు సర్వదళీయ సమితి అంగీకారం

న్యూఢిల్లీ, డిశంబరు 9

గోవధ నిషేధాన్నిగూర్చి చర్చలు జరుపుటకై ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసిన సూచనను సర్వదళీయ గోరక్ష మహాభియాన్ సమితి నేడు అంగీకరించింది

ఈ విషయాన్ని ముని సుశీల్‌కుమార్ ఒక లేఖ ద్వారా ప్రధానికి తెలియజేశారు.

ఫిజీ దీవులకు స్వాతంత్ర్య ప్రదానం

ఐరాస ధర్మకర్తృత్వ సంఘ తీర్మానం

ఐ.రా.స, డిసెంబరు 9

ఐ.రా.స. ధర్మకర్తృత్వ సంఘం ఫిజీ దీవుల విషయంలో బ్రిటిష్ ప్రతినిధి అభ్యంతరాలను త్రోసిపుచ్చి, అక్కడి యదార్థ పరిస్థితులను తెలుసుకోటానికి పరిశీలక బృందాన్ని పంపడానికి అంగీకారం తెలియజేసింది.

ఫిజీదీవులలో ఒక పౌరునికి ఒకే వోటు, ప్రాతిపదికను సార్వత్రిక ఎన్నికలు జరిపి, పార్లమెంటును ఏర్పరచి, ఆ పార్లమెంటు ఏర్పరిచిన ప్రభుత్వానికి పూర్తి అధికారాన్ని దత్తం చేయవలసిందిగా కోరుతూ, ఆ కమిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఫిజీదీవులకు స్వతంత్రం యివ్వడానికి త్వరలోనే ఒక తేదీని నిర్ణయించాలనీ, ఆ భూభాగంలో జాతీయ ఐక్యతను, వివిధ ప్రజలమధ్య సద్భావాన్ని నెలకొల్పడానికి వీలుగా విచక్షణతో కూడిన అన్ని విధానాలకు స్వస్తిచెప్పాలనికూడా ఆ తీర్మానంలో విజ్ఞప్తిచేసింది.

ఆ తీర్మానం జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్ట బడుతుంది.

వియత్నామ్‌పై పోప్‌పాల్ విజ్ఞప్తి

అమెరికా సానుభూతితో పరిశీలిస్తుందట

ఆస్టిన్, డిసెంబరు 9

క్రిస్మస్ సందర్భంగానూ, సంవత్సరాది సందర్భంగానూ వియత్నాంలో అమలు జరుపుతున్న తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందాన్ని దీర్ఘ కాల యుద్ధవిరమణగా విస్తృత పరచాలని కోరుతూ పోప్‌పాల్ చేసిన విజ్ఞప్తిని అమెరికా సానుభూతితో పరిశీలిస్తుందని అమెరికా అధ్యక్ష భవనంనుండి నేడు తెలియజేసింది.

"వియత్నాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పోప్‌పాల్ వెలిబుచ్చిన వాంఛలో అమెరికా ప్రభుత్వం పూర్తిగా పాలుపంచుకొంటుందని" అధికార ప్రతినిధి తెలియజేశారు. "ఆయన సూచనలను ఎల్లప్పుడూ తమవైపునుండి సానుభూతితో పరిశీలిస్తూనే వుంటామని"కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ స్నాతకోత్సవం

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వాలు, రాజనీతిజ్ఞులు నేడు చరిత్రలో కనిపించే వ్యక్తులు మాత్రమే.

ఈ విశ్వ విద్యాలయంలోని మీరు, భారత దేశంలోని మనందరమూ, ప్రపంచంలోని ఈ కోర్కెలను గుర్తించకుండా, మన జాతీయ సమస్యల పరిష్కారానికీ, మన అవసరాలను తీర్చే నిమిత్తం మన పరిశ్రమల, ఫ్యాక్టరీల విస్తరణకూ, ఆధునిక సాంకేతిక విజ్ఞాన ఫలితాలను పూర్తిగా ఉపయోగించుకొనకుండా ఈ నిర్దిష్టమైన లక్ష్యాల సాధనకు శాస్త్రీయ విజ్ఞానాన్ని సమీకరించడానికి మన యువలోకానికీ, [illegible] శిక్షణ గరపకుండా వుంటే మన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం భగ్నమౌతుంది. మనం సత్వర చర్యలు గైకొనని పక్షంలో వాటిని తిరిగి సవరించుకొనడం దుస్తరమౌతుంది. వాస్తవంలో ఇది విస్తృతంగా స్నాతక ప్రాయంగా గుర్తించదగినది. మానవుని చేతిలో అపారమైన భౌతిక వనరులున్నాయి. సాంకేతిక దృష్ట్యా చూస్తే, ప్రపంచంలో ఏ మూలా ఆకలి, అజ్ఞానం, కష్టాలు, క్లేశాలు వుండనవసరమేలేదు. అలాంటప్పుడు భారత దేశంలో ఏ మూలనైనా దారిద్ర్యం తాండవిస్తూ వుండడాన్ని మనం ఎలా సహించగలం? ప్రస్తుత ప్రపంచ పరిస్థితికి భారతదేశ పరిస్థితి భిన్నంకాదు, భారతదేశ యువకులు సైతంనేటి సవాలుకు అతీతులుకారు. వారిని ఇవన్నీ ఎదుర్కొంటాయి.

వర్తమాన దేశంలాంటి మనభారతదేశంలో కేవలం శాస్త్ర విజ్ఞానం మాత్రమే పరిష్కరించలేని అనేక సమస్యలు వున్నాయనే విషయం నాకు తెలుసు. పశ్చిమ దేశాల సాంకేతిక విజ్ఞానాన్ని మనం ఉన్నదున్నట్లుగా మక్కికిమక్కి కాపీచేయాలని నేను చెప్పటం లేదు.సుదీర్ఘమైన సంప్రదాయాలు,మహత్తరమైన విజయాలు సాధించివున్న మన దేశం లాంటి దేశానికి ఈ విధంగా కాపీ చేయటం మంటే నిస్సందేహంగా అవమానమే. ఆధునిక శాస్త్ర జ్ఞానం మానవజాతికి అపారమైన సౌభాగ్యాలతోపాటు తీవ్రమైన ప్రమాదాలను కూడా కల్పించిందని నాకు తెలుసు.

వీటిని విడమర్చటం చాలా కష్టం. ఇది ఆలోచించే వారి కందరికీ తీవ్రమైన ఆందోళన కల్పిస్తున్నది. ముల్లులేకుండా గులాబీ పువ్వువుండదు, అంతేగాని గులాబీ పువ్వు మాత్రమే తమకుకావాలనీ, ముల్లు మాత్రం పొరుగు వాడికి పోవాలనీ ఎవరూకోరుకోరు. వాస్తవంలో నేడు మానవుడు సాంకేతికంగా అత్యున్నత ప్రగతి సాధించాడు. కానీ తాత్వికంగా పరిపూర్ణత సాధించలేదు. మానవుడు తన పరిసరాలపై పూర్తి అజమాయిషీ సాధించాడు. కాని తనపై మాత్రం అతనికి అజమాయిషీలేదు. ఈ అసమానతలను మనం పోగొట్టడమెలాగ? ఇది నేటి శతాబ్దానికి తీవ్రమైన సవాలు. మొత్తం మానవజాతిని తీవ్రంగా ఎదుర్కొంటున్న సవాలు ఇది.ఇదే దీనిఅంతిమ పరీక్షకావచ్చు

భారత దేశానికి సంబంధించినంత వరకూ మనం ఈ విషయంలో జోక్యం పూర్తిగా కల్పించుకొనడానికి మన నాగరికత, విశ్వాసాల కుదురు ఎక్కడ ఉన్నాదో ఆ లోతు పాతులను మనం గమనించలేనిక తీసుకోవాలి, ప్రధానంగా మనది శాంతికాముక దేశం. తాత్వికచింతన ప్రధానంగా గలది. దానిని మనం త్రోసిపుచ్చలేము

తాత్విక చింతనలో ప్రదీపితమైన శాస్త్ర విజ్ఞానం భారతదేశానికి అవసరమని కీర్తిశేషులైన మన ప్రధాని తరచుగా చెప్పే మాటలను నేడిక్కడ గుర్తుచేస్తున్నాను.

ఇలా చెప్పేటప్పుడు మన సంప్రదాయక వైఖరులనూ అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతులనూ బాగా ఉపయోగించు కోవడమే ఆయన ఉద్దేశ్యమని నేను భావిస్తున్నాను. శాస్త్రవిజ్ఞానాన్ని సక్రమంగా సమీకరిస్తే అది మన ఉన్నతికి త్రోవ తీస్తుంది. సాంకేతిక భౌతిక సౌభాగ్య శిఖరాలను అధిరోహింప జేస్తుంది. ఈ శిఖరాలను అధిరోహించేటప్పుడు మన తలతిరగకుండా మనలను సరిఅయిన స్థితిలో వుంచడానికి ఆధ్యాత్మిక ప్రశాంతత మనకు వీలు కలిపిస్తుంది" అని ఆయన అన్నాడు.

శ్రీ భగవంతం అంతకుముందు శాస్త్ర విజ్ఞానం సాధించిన ప్రగతి సోపానక్రమంగా వివరించారు. పిమ్మట గత కొన్ని దశాబ్దాలుగా ఈ శాస్త్ర ప్రగతిని మానవవిధ్వంసక మహామారణాయుధాల సృష్టికి వినియోగిస్తున్న విషయాన్ని ప్రస్తావించి నేడు నిర్మించిన థర్మో న్యూక్లియర్‌బాంబు ఒక్కటే గత ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాలలో ఉపయోగించిన ఆయుధాలన్నింటినీ మించిన శక్తి గలిగి వుంటుందని చెప్పారు.

ప్రపంచంలో నేడు నిల్వఉన్న అణ్వాయుధాలను అంచనా వేస్తే తల తిరిగి పోతుందన్నారు. ప్రపంచ జనాభా మొత్తం 320 కోట్లు అయితే దాదాపు 3 లక్షల 20 వేల మెగాటన్నుల అణ్వాయుధాలు నేడు నిల్వఉన్నాయన్నారు, అంటే ప్రపంచ జనాభాలో ప్రతి ఒక్క మానవ ప్రాణికి వందటన్నుల టి. యన్. టి. ప్రేలుడుశక్తి సమానంగా వుందన్నారు. అంటే ప్రస్తుత ప్రపంచ జనాభా అనేక రెట్లు పెరిగినప్పటికీ దానినంతటినీ సమూలంగా తుడిచిపెట్టగల అణ్వాయుధ సంపత్తి ఇప్పటికే ఉన్నదని చెప్పారు.

ఈ అణ్వస్త్ర సృష్టికైనేడుఉపయోగిస్తున్న వనరులను వ్యయాన్ని ప్రస్తావిస్తూ ఆధునిక బాంబరు విమానానికిగాని లేదా సూపర్ సానిక్ యుద్ధ విమానానికిగాని ఒక దానికయ్యే నిర్మాణ ఖర్చుతో పశ్చిమదేశాలలో నేడున్న అధునాతన ఆస్పత్రులలాంటి వాటిని వంద పడకలుగల 75 ఆస్పత్రులను నెలకొల్ప వచ్చునన్నారు. ఈ వ్యయంతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలాంటి కొన్ని విశ్వవిద్యాలయాలను వంద సంవత్సరాల పాటు ఏ ఆర్థిక చిక్కులులేకుండా నిర్విఘ్నంగా నడపవచ్చునని చెప్పారు.

అందువల్ల శాస్త్రీయ విజ్ఞానాన్ని విధ్వంసకాండకు గాక మానవ కల్యాణానికి వినియోగించాలనీ, ఇందుకై నేటి యువతీయువకులు **కృషి చేయాలనీ ఉద్బోధించాడు.**

ఇతర రాష్ట్రాలతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు డి. ఎ

ఇవ్వాలని కమ్యూనిస్టు నాయకులు శ్రీ పిల్లలమర్రి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 10

ఆంధ్రరాష్ట్రి ఉద్యోగుల సమస్యలపై ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ఇలా వుంది,

మద్రాసు ప్రభుత్వం రాష్ట్రి ఉద్యోగులకు వారి తరగతులనుబట్టి 9 రూపాయల నుండి 20 రూపాయలవరకు డి. ఎ. పెంపు చేసింది, కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎల్లప్పుడునూ ప్రభుత్వోద్యోగుల సమస్యలపట్ల నిర్దాక్షిణ్య వైఖరిని అవలంబిస్తున్నదని శ్రీ పిల్లలమర్రి విమర్శించారు,

కేంద్ర ప్రభుత్వము, యితర రాష్ట్రి ప్రభుత్వాలు పెంపుదల చేస్తున్న డి. ఎ. ననుసరించిగాని లేక ఒక శాస్త్రీయ పద్ధతి పైనగాని డి. ఎ. రేటును నిర్ణయించటానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రయత్నించ లేదనిఆయన అన్నారు.

ఈ సమస్యపై నియమించిన ఏక వ్యక్తి వేతనాల కమిషన్ గత 18 మాసాల నుండి నిద్రపోతున్నదని ఆయన విమర్శించారు. వెంటనే ఇతర రాష్ట్రాలు పెంపుదల చేసిన డి.ఎ. ప్రాతిపదిక పై రాష్ట్రి ప్రభుత్వోద్యోగులకు డి. ఎ. పెంపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలా చేయుటలో ప్రభుత్వం విఫలమైన పక్షంలో తప్పక విమర్శలకు, బాధ్యురాలు అవుతుందని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

ఐ రా స పాత్రికేయ సంఘ అధ్యక్షులుగా శ్రీ రాఘవన్ ఎన్నిక

ఐ రా స, డిసెంబరు 8

ఐక్యరాజ్య సమితిలోని విలేకరుల అసోసియేషన్‌కు 1967 సంవత్సరానికి అధ్యక్షులుగా పి. టి. ఐ. విలేకరి శ్రీ చక్రవర్తి రాఘవన్ ఎన్నికైనట్లు నేటిరాత్రి ప్రకటించారు. మూడు రోజులపాటు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగాయి.

చికాగో డెలీ న్యూస్‌కు చెందిన మిల్టన్ ఫ్రెడన్ హోంపై శ్రీ రాఘవన్ గెలుపొందారు.

ఉపాధ్యక్షులుగా క్రిస్టియన్ సైన్సుమోనిటర్ విలేకరి ఎర్లెపోల్, పోలిష్ వార్తా సంస్థకు చెందిన సీస్లాగోర్స్కికి, జపానువార్తా సంస్థకు చెందిన తోషిమో హారికావా ఎన్నికయ్యారు.

సాధారణ ఎన్నికల కార్యక్రమంపై శ్రీ సుందరం వివరణ

బొంబాయి, డిసెంబరు 9

రానున్న ఎన్నికలు కేరళ, పంజాబు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో సహా అనేక రాష్ట్రాలలో ఒకే రోజున పూర్తవుతాయని నేడిక్కడ చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం తెలిపారు. బొంబాయి పాత్రికేయుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు రెండు మూడు రోజులపాటు నిర్వహించబడతాయని, దేశవ్యాపితంగా ఎన్నికలు ఫిబ్రవరి 15 న ప్రారంభమై 21 న ముగుస్తాయని చెప్పారు

ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 21 న ప్రారంభమవుతుందని, ఫలితాలను తరువాత ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

బ్యాలెట్ పెట్టెల సక్రమ రక్షణకు తగు చర్యలు తీసుకుంటాం. ఫిబ్రవరి ఆఖరులోగానే నూతన శాసన సభలు యేర్పడతాయని తెలిపారు.

హైదాబ్రాద్ సింథటిక్ మందుల ఫ్యాక్టరీ

1966-67 చివరకు ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

హైదరాబాదులోని సింథటిక్ మందుల ఫ్యాక్టరీ 1966, 67 సం॥ చివరలో, ఉత్పత్తి ప్రారంభించ వచ్చునని, ఇండియన్ డ్రగ్స్ ఫార్మ స్యూటికల్స్ కంపెనీ నిర్వహణ సమీక్షలో తెలిపారు.

1965, 66 సంవత్సరంలో, పై కంపెనీ నివేదికను జోడించి, యీ సమీక్షను, నేడు, రాజ్యసభముందు వుంచారు. ఈ సంవత్సరం చివరలో, ఋషీకేష్‌వద్దవున్న క్రిమిసంహారక ఔషధ ఫ్యాక్టరీ ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభిస్తుందని భావిస్తున్నారు.

కృష్ణన్‌కు సన్మానం

మద్రాసు, డిసెంబరు 9

డేవిస్ టెన్నిస్‌కప్ పోటీలలో (బ్రెజిల్‌పై విజయం సాధించిన రామనాథన్ కృష్ణన్‌ను మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ నేడిక్కడ సన్మానించింది. ఆస్ట్రేలియాలో జరిగే చాలెంజ్‌రౌండ్‌లో విజయం పొందాలని ఆశీర్వదించింది,

మేయరు [illegible] స్వాగతం చెప్పారు.

ఐ. రా. స. కమిటీనుండి ఫ్రాన్సు వాకౌటు

ఫ్రెంచి సోమాలీలాండ్‌పై చర్చ సందర్భంగా

ఐ. రా. స. డిసెంబరు 10

ఫ్రెంచి సోమాలీలాండ్ సమస్యపై నిన్న ఐ. రా. స కు చెందిన స్వయం పరిపాలన లేని దేశాల విషయమై చర్చించడానికి ఉద్దేశించిన ఉపసంఘంలో చర్చ జరుగుతుండగా, ఈ సమస్య కేవలం అంతరంగిక సమస్య అని వాదిస్తూ ఆ సమావేశంనుండి ఫ్రాన్సు వాకౌట్ చేసింది.

ఫ్రెంచి సోమాలీలాండ్‌లో స్వాతంత్ర్య ప్రకటనకై వచ్చే సంవత్సరం జులై 1 వ తేదీ జరగనున్న జనవాక్య సేకరణ సమయంలో ఐ రా స ఆధ్వర్యం అవసరమని డిమాండు చేస్తూ 17 ఆఫ్రికా ఆసియా దేశాలు ప్రతిపాదించిన తీర్మానం ఈ ఉపసంఘంలో నిన్న చర్చకు వచ్చింది.

ఈ జనవాక్య సేకరణను ఐ. రా. స. పర్యవేక్షించాలనే ఈ తీర్మానం నేడు చర్చకు వచ్చిన సందర్భంలో తీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలు కోరాయి.

◆ ◆ ◆

సవరణ

విశాలాంధ్ర శనివారం సంచిక మొదటి పేజీలో ఎన్నికల జాబితా ప్రకటనకు సంబంధించిన శ్రీ రాజశేఖరరెడ్డిగారి ప్రకటనలో రెండవకాలం రెండవపేరా చివర ఈక్రింది వాక్యం చేర్చుకోవాలి.

"మరొకవైపున మాపార్టీ శాసన సభ్యులున్న 3 స్థానాలను వారికి ఇచ్చాము" పొరపాటుగా పై వాక్యం వదలివేయబడ్డందుకు విచారిస్తున్నాము.

(వి. సం.)

◆ ◆ ◆

ఐ. రా. స. రక్షణ బలగాల సమస్య

నిర్ణయం వాయిదా వేయాలని భారత, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలతీర్మానం

ఐ. రా. స. డిసెంబరు 10

ప్రపంచంలో సంఘర్షణ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేపేరుతో ఐ.రా.స. రక్షణ సైన్యాన్ని పంపే ప్రతిపాదనలపై ఎట్టి నిర్ణయాలను ఒక సంవత్సరంపాటు వాయిదా వేయాలని కోరుతూ భారతదేశం, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలు నిన్న ఐ. రా. స. రాజకీయ కమిటీలో ఒక తీర్మానం ప్రతిపాదించాయి.

ఈ వ్యవహారాన్ని పునఃపరిశీలనకు 33 దేశాలతో కూడిన ఉపసంఘానికి తిరిగి పంపాలని ఈ తీర్మానం కోరుతున్నది.

విదేశాలలో ఐ.రా.స రక్షణ దళాల వ్యవహారంపై పరిశీలన జరపడానికి ఐ.రా.స సర్వసభ్య సమావేశం రెండు సంవత్సరాల క్రితం 33 దేశాలతో ఒక ఉప సంఘాన్ని నియమించింది, వచ్చే సంవత్సరం ఐ.రా.స సమావేశానికి ఈ ఉపసంఘం తన నివేదికను సమర్పిస్తుంది.

ఈ తీర్మానం సోవియట్ యూనియన్ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తున్నది. ఐ. రా. స **కర్తవ్యాలకు, మున్ముందు వ్యవహారాలపై** త్వరపడి నిర్ణయం చేస్తే 1964 లో ఐ రా స స్తంభించినటు తిరిగి జరగగలదని ఈ దేశాలు భావిస్తున్నాయి.

1964 లో ఐరాస రక్షణ బలగాలకయ్యే ఖర్చును సోవియట్ యూనియన్ చెల్లించనిదే ఐరాసలో సోవియట్‌కు ఓటింగు హక్కు వుండరాదని అమెరికా పట్టు పట్టడం కాంగో లాంటి దేశాల్లో సామ్రాజ్యవాదులకు బాహాటంగా ఉపయోగపడుతున్న ఈ ఐరాస బలగాలకయ్యే ఖర్చు దమ్మిడీ కూడా తాను చెల్లించననీ సోవియట్ పట్టుపట్టడం. దీనితో ఐరాస వ్యవహారాలు పూర్తిగా స్తంభించిపోయే దశకు వచ్చిన స్థితిలో అమెరికా ఈ విషయంలో పట్టువిడవటని ఇతర దేశాల జోక్యం చేసుకొనటం పాఠకులకు విదితమే.

ఎలుకల వల్ల పంటలకు నష్టం జరగకుండా నివారించటానికి సుస్పష్టమైన మార్గాలు చూడాలని బెంగాల్ ముఖ్యమంత్రి కోరారు.

మహాకవి శ్రీశ్రీకి సన్మానం

'ఖడ్గసృష్టి' కావ్య నిర్మాణానికి 'సోవియట్‌భూమి' నెహ్రూ అవార్డు
(సాహిత్య బహుమతి) పొందిన సందర్భంలో

ది 11-12-66 ఉదయం 9 గంటలకు
విజయవాడ, వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో

అధ్యక్షులు :
- శ్రీ కందుకూరి రామభద్రరావు (ఏ. ఐ. ఆర్.)

ఉపన్యాసకులు :
- శ్రీ విద్వాన్ విశ్వం.
- శ్రీ తుమ్మల వెంకట్రామయ్య.
- శ్రీ నాగళ్ల గురు ప్రసాదరావు. (ఆంధ్ర లయోలా కాలేజి)
- శ్రీ రెంటాల గోపాలకృష్ణ
- శ్రీ వేల్చేరు నారాయణరావు (సి. ఆర్. ఆర్. కాలేజి ఏలూరు)
- శ్రీ గజ్జల మల్లారెడ్డి
- శ్రీ స్వర్ణ హనుమంతరావు.
- శ్రీ సెట్టి ఈశ్వరరావు.

వివిధ పౌరసంస్థలచే సన్మాన పత్రాల సమర్పణ.

ఇట్లు
కె రామకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి
భారత సోవియట్ సాంస్కృతిక సంఘం, ఆంధ్ర ప్రదేశ్
విజయవాడ, 10-12-66

అత్యవసర పరిస్థితి కొనసాగింపుపై ప్రతిపక్షాల ఖండన

(1 వ పేజీ తరువాయి)

హద్దు ప్రాంతాల్లో మాత్రమే ప్రివెంటివ్ డిటెన్షన్‌కు దేశ రక్షణ నిబంధనలు ఉపయోగించ బడుతున్నా యన్నారు.

శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 10

దేశంలో ప్రస్తుతానికి అత్యవసర పరిస్థితిని కొనసాగించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని హోంమంత్రి శ్రీ చావన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపుపై తీసుకొన్న నిర్ణయాన్ని ఆయన సమర్థించుకొంటూ, పరిస్థితిని మొత్తంగా అంచనావేసిన పిమ్మటనే ఈ నిర్ణయం జరిగిందన్నారు.

"కొన్ని సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఇప్పటికీ ఆ ప్రాంతాల భద్రతకు ప్రమాదకరంగానే కొనసాగుతున్నది" అని ఆయన అన్నారు.

గత నాలుగేండ్లుగా దేశంలో ప్రకటించిన అత్యవసర పరిస్థితిని తక్షణం రద్దు చేయాలని కోరుతూ, ప్రతిపక్ష సభ్యులు రాజ్యసభలో ప్రతిపాదించిన 'కాల్ అటెన్షన్' నోటీసుకు హోం మంత్రి సమాధాన మిస్తూ అత్యవసర పరిస్థితిని రద్దు చేసే సమస్యపై అనేక సందర్భాల్లో కూలంకషంగా చర్చ జరిగిందన్నారు. దానిపై ప్రభుత్వ విధానమేమిటో తనకు ముందు ఈ పదవిలో ఉన్నవారు స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు.

"విదేశీ ప్రమాదం, జాతీయ భద్రతా పరిస్థితి దృష్ట్యా, అత్యవసర పరిస్థితిని కొనసాగించ వలసిన అవసరం వుంది. పరిస్థితి మొత్తాన్ని అంచనా వేశాం. ప్రభుత్వ విధానాన్ని ప్రస్తుతానికి మార్చుకోవలసిన అవసరం లేదు" అని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ప్రధానమంత్రి హాజరు కానందువలన విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ యం. సి. చాగ్లా అధ్యక్షతన ఈ రోజు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది.

నందా నిష్క్రమణకారణంగా మంత్రివర్గంలో చాగ్లా ద్వితీయ స్థానంలోవున్నారు.

మంత్రివర్గ కార్యదర్శి డి. ఎస్. జోషి 3 రోజులపాటు బీహార్ పర్యటనను ముగించుకొని నేడు న్యూఢిల్లీకి తిరిగివచ్చారు. ఆయన తోపాటు కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి ఎ. యల్. దియాస్‌కూడా వున్నారు.

జోషీ గయ, పూర్ణియా జిల్లాలలో పర్యటించారు. కరువుప్రాంతాలకు ఆహార సరఫరాను గూర్చి వీరు బీహారు ముఖ్యమంత్రి సాహా తదితర అధికారులతో చర్చలు జరిపారు.

తన బీహార్ పర్యటనను గూర్చిన నివేదికను త్వరలో వీరు ప్రధానమంత్రికి సమర్పిస్తారని తెలుస్తున్నది.

విద్యార్థి మహాసభకు కర్నూలుజిల్లానుండి పలువురు ప్రతినిధులు

హైదరాబాదు, డిసెంబరు 10

ఈ నెల 17, 18 తేదీలలో గుంటూరులో జరగనున్న 30 వ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో పాల్గొనుటకు కర్నూలు పట్టణము నుండి 10 మంది, మార్కాపురం నుండి 5 మంది ప్రతినిధులు వస్తున్నట్టు నేడు విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయానికి వార్తలందినవి.

ఆదోని విద్యార్థి ఫెడరేషన్ శాఖనుండి కూడా ప్రతినిధులు వస్తున్నట్లు తెలుస్తున్నది. కాని ఎంతమంది వస్తున్నది వారు తెలియపరచలేదు.

రొడీషియా సమస్యపై బ్రిటన్ అసమగ్ర ప్రతిపాదనలు

రాజ్యసభలో చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 9

రొడీషియాపై విధించాలని బ్రిటన్ సూచించే ఆంక్షలు సమగ్రమైనవిగా వుండవనీ, వాటివల్ల సత్ఫలితం వుంటుందనిఆశించటం తగదని విదేశాంగమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా యీ రోజు రాజ్యసభలో ప్రకటించారు.

స్మిత్ ప్రభుత్వం పతనం కావాలంటే, ఎగుమతి దిగుమతులపై చట్టబద్ధమైన, సమగ్రమైన ఆంక్షల్ని ఖచ్చితంగా అమలు జరపవలసివుంటుందని చాగ్లా అన్నారు.

రొడీషియా సరుకుల్ని మిగతా దేశాలు దిగుమతి చేసుకోవటం మానివేయటంతో పాటు ఆదేశానికి అవసరమయిన ఆయిల్, పెట్రోలియం సరకులు, నూలుబట్టలు, యంత్రాలు, ఎరువులు సప్లయి కాకుండా చేయాలన్నారు. వీటిలో ఆయిల్, పెట్రోలియమ్ సరకులకు ఎక్కువ ప్రాధాన్యత వున్నదని చెప్పారు.

రొడీషియాలో స్మిత్ మైనారిటీ ప్రభుత్వం పతనమయి, మెజారిటీ ప్రజల ప్రభుత్వం ఏర్పడాలనేది మన లక్ష్యమనీ, ఇందుకనుగుణంగా మిగతా ఆసియా, ఆఫ్రికా దేశాలతో సంప్రదించి మన వైఖరిని అతిస్పష్టంగా ప్రకటించవలసిందిగా ఐరాసలోని మన ప్రతినిధికి సూచించామని చాగ్లా అన్నారు.

రొడేషియాపై సమగ్రమైన చట్టబద్ధ ఆంక్షలు విధించాలని కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో మెజారిటీ దేశాలుచేసిన సూచనను విల్సన్ ప్రభుత్వం సంపూర్ణంగా అమలు జరపాలని అన్నారు,

ఆంక్షలవల్ల ప్రయోజనం లేకపోతే బల ప్రయోగమే మార్గమనే వైఖరిని భారతదేశం మిగతా ఆసియా - ఆఫ్రికా దేశాలతోపాటు బలపర్చుతుందని అన్నారు.

హైదరాబాద్ విద్యార్థి యూనియన్ మహాసభ

హైదరాబాద్ డిసెంబరు 10

డిసెంబరు 13 వ తేదీన హైదరాబాద్ విద్యార్థి యూనియన్ మహాసభ నారాయణగూడలోని యం. సి. ఎ హాలులో జరగనున్నది. ఈ మహాసభను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ కె. వి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రారంభోత్సవానికి హైదరాబాద్ సాయంత్ర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. రాజగోపాల్ అధ్యక్షత వహిస్తారు.

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జోగీంద్‌సింగ్ దయాల్, కార్యదర్శి శ్రీ హిరేన్‌దాస్ గుప్తాలు ఈ మహాసభకు అతిథులుగా విచ్చేస్తున్నారు.

ప్రజాస్వామ్యరక్షణకునిజమైన ప్రజా ప్రతినిధులు అవసరం

వరంగల్, డిసెంబరు 8

గ్రామ పంచాయతీల దగ్గరనుండి, పార్లమెంటు వరకు రాజకీయ పార్టీలచే నిజమైన 'ప్రజాప్రతినిధులను' ఎన్నుకొన్నప్పుడు ప్రజాస్వామ్యం బలపడుతుందని శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) నేడిక్కడ అన్నారు.

ప్రజా సమస్యలపట్ల అవగాహన కలిగి, మానవ జీవిత అభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల వేదిక ఎన్ని రాజకీయ ప్రాబల్యం కలిగి వున్నప్పటికీ, ఈ రాజకీయ గుత్తాధికారాన్ని బద్దలుకొట్టటానికి నిజమైన ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని అన్నారు.

ఎన్నికలలో నిజమైన ప్రజా ప్రతినిధులుగా ముందుకు రావటానికి విద్యావేత్తలకు యిది మంచితరుణ మన్నారు.

మున్సిపల్ పరిపాలనా శాఖామంత్రి శ్రీ వెంకట రామానాయుడు ఈ నెల 12 వ తేదీన కర్నూలు వెళతారు.

అధికారుల ఆలనా పాలనా నోచుకోని

వ్యవసాయ తరుణాలలో వచ్చిపోయే వలస వ్యవసాయ కార్మికుల యిక్కట్లు

కనీస మానవసౌకర్యాలుకూడా లేకుండా విజయవాడలో వారుపడే అవస్థలు

అదనపు ప్రయాణ సౌకర్యాలు కల్గించని రైల్వే అధికారుల అలక్ష్యం

[విశాలాంధ్ర విలేకరి]

దేశానికి స్వాతంత్ర్యంవచ్చి దాదాపు రెండు దశాబ్దాలవుతూంది. మూడు ఎన్నికలు గడిచి పోయాయి. నాల్గవ ఎన్నికలు జరగబోతున్నాయి

కాంగ్రెస్ పాలకులు స్వరాజ్యం తరువాత సురాజ్యమన్నారు. ప్రజారాజ్యమన్నారు. సోషలిజమన్నారు. దున్నేవాడికి భూమి అన్నారు. మధ్యదళారీలను తొలగిస్తామన్నారు. సమాజంలో వ్యత్యాసాలను తొలగిస్తామన్నారు. ఒకటేమిటి ప్రతీ ఎన్నికలలోను ప్రజలకు కడుపునిండా కూడు, వంటి నిండాబట్ట, ఉండటానికి యిల్లు యిస్తామని వాగ్దానాలపై వాగ్దానాలు చేస్తూనే ఉన్నారు.

ప్రజలు ఈ మాటలను నమ్ముతూ కాంగ్రెస్‌నే మూడు ఎన్నికలలోను గద్దె ఎక్కించారు. కాని ప్రజల జీవితం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉండిపోయింది. దేశంలో పేదరికం తొలగలేదు. కష్టించేవాడికి కడుపునిండా ఈనాటికీ కూడు లభించటంలేదు. పులిమీద పుట్ట అన్నట్టు ధరలు మాత్రం ఆకాశాన్నంటి సామాన్యుడి ప్రాణం కడంటి పోతోంది.

మరోవైపున కాటకంతో అనేక చోట్ల ప్రజలు మలమల మాడిపోతున్నారు. కాంగ్రెస్ ప్రభువులు భూసంస్కరణ లన్నారు. అధిక పంట లన్నారు. ఆహార స్వయంపోషకం అన్నారు. కనుచూపు మేరలో ఆహార కొరత తీరే ఉపాయం ఎక్కడా కనపడటం లేదు.

ఏమిటన్యా ఇందులో రహస్యం అంటే కాంగ్రెస్ పాలకులు చెప్పిన భూసంస్కరణలు బూటకమయ్యాయి. వ్యవసాయ రంగంలో తీసుకు రావలసిన సమూలమైన మార్పులను కాంగ్రెస్ పాలకులు తీసుకురాలేదు. భూమి కేంద్రీకరణ తగ్గలేదు. గ్రామీణ సంపద కొద్దిమంది చేతులలో పోగుపడి అశేష జన సామాన్యం దుర్భర దారిద్ర్యావస్థలోనే ఉన్నారు.

అందులో ఒక భాగమే వ్యవసాయ కార్మికులు. వ్యవసాయోత్పత్తిలో ఎండనక వాననక కష్టించి పంటలు పండిస్తున్న వారిలో ప్రధాన వర్గానికి చెందినవారు

వీరి జీవితం ఈ 19 సంవత్సరాల్లోను ఎలా ఉంది? వారి జీవన ప్రమాణాలు ఎతవరకు అభివృద్ధి చెందాయి?

ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల ఆర్థిక, సాంఘిక జీవన స్థితిగతులపై నివేదికలెతే ప్రచురించింది. వారి జీవన ప్రమాణాలు నికృష్టంగా ఉన్నాయని అందులో చెప్పింది. కాని ఫలితం ఏమిటి? ఆచరణలో వారి జీవితాలు బాగుచేయడానికి వీసమెత్తు చర్య తీసుకోలేక పోయింది. వారి పరిస్థితులు ఈనాటికీ ఎంత దుర్భరంగా ఉన్నాయో విజయవాడ స్టేషన్‌లో ప్రతీ ఆరు నెలలకు ఒకసారి వచ్చి పోయే అసంఖ్యాక వ్యవసాయ కార్మికులను చూస్తే ప్రత్యక్షంగా కనబడుతుంది. ఈ ప్రత్యక్ష కథనం వినండి :



విజయవాడ స్టేషన్‌లో పడిగాపులుపడి ఉన్న వలస వ్యవసాయ కార్మికులు

ప్రతి పదిహేను రోజులుగా మీరు ఎప్పుడైనా విజయవాడ స్టేషన్‌కు వచ్చారా? వస్తే మీకు కనబడిన దృశ్యాలు ఒక్కసారి జ్ఞాపకం చేసుకోండి. విజయవాడ తూర్పు, పడమర ప్రయాణీకుల విశ్రాంతి భవనాలు, బుకింగ్ ఆఫీసులు ముందు, బైటా సర్వత్రా మీకు కనబడింది ఏమిటి? వారు ఎవరు: మానవులా, లేక మానవులలా కనబడుతున్న మరెవరైనా? స్త్రీలు, పిల్లలు, ముసలులు అలా క్రిక్కిరిసి పోయి, కూడుసేచోటు, పడుకునేచోటు లేక వంటిమీద గుడ్డలు సరిగా లేక చలిలో ముడుచుకొనిపోతూ ఉన్నది ఎవరు? ఆ దేవదారు చెక్క పెట్టెలేమిటి? ఆ గంపలు, చేటలు, కుండా, ఖుంటా ఏమిటి? ఒక్కొక్క గంపలో ఒక్కొక్క సంసారమంతా పెట్టుకొని గంపెడు సంసారంతో ఎక్కడినుండి వచ్చారు? ఎక్కడికి పోతున్నారు?

గుడివాడ, బందరు - కైకలూరుపోయే బళ్ళదగ్గర మూగిపోయి ఎక్కేచోటులేక, ఎక్కితే మనిషిమీద మనిషి కూచున్నట్టు యిరుక్కొని, పెట్టెలలో ఇంత చలి కాలంలోనూ ఆవిరి, పొగలు, సెగలు, వేస్తూ కూచున్నది ఎవరు? చోటు లేక బైటనే నిలబడిపోయి నెత్తిన దేవదారు చెక్క పెట్టెలు గంపలు, చంకల్లో పిల్లలున్న స్త్రీలు, భుజాన మూటలు కావిళ్ళవున్న మొగవాళ్ళు అలా దిగాలు పడిపోయి రైలు దొరలను బతిమాలుకుంటూన్నది ఎవరు?

మాసిపోయిన గుడ్డలు, నూనె - తైల సంస్కారం ఎరగని తలలు, నీళ్ళు ఎరగని శరీరాలతో దారిద్ర్యం, అపరిశుభ్రత మూర్తీభవించిఉన్న ఈ అసంఖ్యాక జనసందోహం ఎవరు?

వాళ్ళే...వాళ్ళే ..నీకు ఆహార ధాన్యాలు అందిస్తున్న కర్మవీరులు ... జాతికి కోటానుకోట్ల గ్రామీణ పేద ప్రజలకు ప్రతినిధులు, వ్యవసాయ కార్మికులు!

ప్రతీ ఆరు నెలల కొకసారి నాట్లకాలంలో కోతల కాలంలో విజయవాడ మీదుగా డెల్టా ప్రాంతాలకు వేలాదిగా వలసపోయే ఈ వ్యవసాయ కార్మికులను అందరూ చూస్తూనే ఉంటారు.

పైపెచ్చు ఆ సమయంలో రైళ్ళలో చోటు దొరక్క ఈ వ్యవసాయ కార్మికులను ఛీకొడుతూనే ఉంటారు. స్టేషన్‌లో అడుగు పెటటానికే సందు లేకుండా ఉందనీ, "ఛీ ఏమిటీ మనుషులు? వీళ్ళు మనుష్యులా, పశువులా? అంత అసహ్యంగా ఉన్నారనీ. అలగా జనమనీ, కంపుకొడుతూందనీ. ముక్కు మూసుకుని దూరంగా తొలగిపోయే మహారాజులు నాగరికతా సంపన్నులు పాపం బాధ పడుతూనే ఉంటారు!

కాని వేల సంఖ్యలో మెట్టప్రాంతాల నుండి మాగాణిప్రాంతాలకు, సంసారాలకు సంసారాలు తరలి నాట్లు, కోతలు మొదలైన వ్యవసాయ ముమ్మరపు రోజుల్లో వచ్చి, అహోరాత్రులు, ఇంత అమూల్యమైన పాత్ర నిర్వహించుచున్న ఈ వ్యవసాయ కార్మికుల గురించి ఎవరు పట్టించుకుంటున్నారు?

గుంటూరు, కృష్ణా, ఖమ్మం, వరంగల్, నెల్లూరు, కర్నూలు మెట్టప్రాంతాల నుండి వచ్చి విజయవాడ స్టేషన్‌లో, మునిసిపల్ ఆడిటోరియంలో, [illegible], ఎక్కడ కొంచెం జాగా ఉంటే అక్కడ దిగి అక్కడే వంటలు వండుకొని, అక్కడే తిని, అక్కడే పండుకుంటూ, బేరాలు ఒప్పుకొని వెళ్ళిపోతూ తిరిగి మళ్ళీవచ్చి ఈ విధంగా నాట్ల కాలంలో సుమారు నెలా రెండునెలలు, కోతల కాలంలో సుమారు నెల రోజులు ఈ వ్యవసాయ కార్మికులు వలస జీవితం గడుపుతారు.

విజయవాడలో దిక్కు దివాణంలేని స్థితి

విజయవాడలో ఉండగా ఇన్ని వేల మంది వ్యవసాయ కార్మికుల గురించి వారికి కావలసిన కనీస సౌకర్యాల గురించి దిక్కు దివాణం ఎవరూ పట్టించుకోరు. మున్సిపాలిటీకి పట్టదు. రైల్వే అధికారులకు పట్టదు ఆరోగ్యం శాఖకు పట్టదు. నాట్ల కాలంలో వర్షాలు, కోతల కాలంలో శీతకాలం - వీరు అదే విధముగా స్టేషన్ వెలుపల మున్సిపల్ ఆడిటోరియం రోడ్లమీద వర్షాలకు తడుస్తూ ఎండకు ఎండుతూ, చలికి వణికి పోతూ ఆరు బయళ్ళలో అదే విధంగా కాలం గడుపుతారు.

కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఈ మహాపట్టణంలో ఈ నాగరిక జీవనసంమధ్య ఎక్కడ? వీరికి కాలవగట్లే శరణ్యం. స్త్రీల పరిస్థితి మరింత దుర్భరం చీకటి పడిన తరువాత గాని వీరు కాలకృత్యాలకు పోవడానికి వీలుపడదు. రౌడీలు, జేబుదొంగలు, మోసగాళ్ళు వారికి గురౌతూ, భయం, భయంగా తమ మగవాళ్ళ వెంట రాగా వ్యవసాయ కార్మిక స్త్రీలు కాలవగట్లకు, బహిః ప్రదేశాలకు పోయే స్థితి ఘోరం. వారికి స్నానాలకు సౌకర్యంగాని మరుగుదొడ్డి సౌకర్యాలుగాని, పిల్లలనైనా పడుకోబెట్టుకోడానికి ఇంత నీడగాని ఏవీ సౌకర్యాలు ఉండవు.

రైళ్ళలో చోటులేక పడే అవస్థలు

గ్రామాలనుండి కూలీలు కావలసిన మోతుబరులు, వారి ఏజంట్లు రైతులు వచ్చి గ్రామాలకు తీసుకొని పోయేటప్పుడు ఈ కార్మికులు పడే అవస్థలు వర్ణనాతీతం. ఒక్క రైలు పెట్టె అయినా అదనంగా వేయాలని రైల్వే అధికారులకు తోచదు. ఉండే మామూలు రైలు పెట్టెలలోనే వీరు ఎక్కాలి. అందువలన క్రిక్కిరిసి పోతారు. మామూలు ప్రయాణీకులకు చోటు వుండదు. వారు చీదరించుకుంటూవుంటారు. పెట్టెలు, మూటలు, తట్టలతో వచ్చినందుకు తిట్టుకుంటారు. వారి జీవితమంతా ఆ గంపలు, ఆ మూటలు, ఆ పెట్టెలలోనే ఉన్న విషయాన్ని ఎవరూ గుర్తించరు. దేశానికి అన్నదాతలు వారేనని ఎవరూ అనుకోరు.

అనారోగ్య పరిస్థితులు అంటు రోగాలు

ఇక గ్రామాలలో కూడా వీరి అవస్థలు అనేకం. పొలాల్లోనే మకాం, అన్నిచోట్ల పాకలు ఉండవు. నాట్లకాలంలో వర్షాల్లో తడుస్తూ, బోదెలలో నీరు తాగుతూ ఉంటారు. అందుచేత కలరాలు, విగట విరోచనాలు సర్వసాధారణంగా వర్షాకాలంలో వ్యాపించి అనేకమంది మరణిస్తారు. గ్రామాలలో ఈ అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదాలు ఏర్పడతాయి. వీరికి తగు మంచినీటి వసతి, ఉండటానికి తగు ఆరోగ్య ప్రదేశాలు చూడవలసిన బాధ్యత ఎవరూ వహించరు. ప్రభుత్వం ముందుగానే కలరా ఇంజక్షన్లు వగైరాలు యివ్వడంలోగాని, గ్రామాలలో [illegible] శ్రద్ధ తీసుకోవడంగాని చేయరు.

వ్యవసాయ తరుణంలో వలసలు బయలుదేరే వ్యవసాయ కార్మికుల గురించి అసలు ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లే కన్పించదు.

వండుకోటానికి తింటానికి ఉంటానికి చోటా...? పైన ఆకాశం-క్రింద భూమి... మూడు రాళ్ళపొయ్యిలమీద విజయవాడ స్టేషన్ ఆవరణలో ఉడుకుతున్నకూడు :
వలస వ్యవసాయ కార్మిక కుటుంబం

దగాలు - మోసాలు

వలస వచ్చే వ్యవసాయ కూలీలకు సర్వసాధారణంగా స్థానిక కార్మికుల కంటే తక్కువ రేటుకే తీసుకువస్తారు. అందువలన వారికి స్థానిక కార్మికులకు స్పర్థ ఏర్పడుతూంది. స్థానిక కార్మికుల సహాయ సహకారాలు వేరుండి వచ్చిన కార్మికులకు ఎక్కడోగాని ఉండదు. అందువలన వలస వచ్చిన కార్మికులకు అనేక అన్యాయాలు జరిగినా వారికి రక్షణ ఉండదు.

మొదట యిస్తామని చెప్పిన రేటు ఒకటి, చివరకు యిచ్చే రేటు మరొకటి అయినా నోరు మెదపకుండా వచ్చిన కూలీ పుచ్చుకొని వెళ్ళిపోవాలి. కొందరు మాత్రమే న్యాయంగా చెప్పిన రేటు యిచ్చి అలనా పాలనా చూసేది,

సర్వసాధారణంగా /ఎకరకు కోతలలో 3.4.0. శేరు బియ్యం యిస్తారు. పాతబియ్యం ఉండదు కొత్త బియ్యం యిస్తారు. ఫలితం అనారోగ్యాలు.

చివరకు మిగిలేది?

వ్యవసాయ కార్మికులు పనులు పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణం అయ్యేసరికి మిగిలేది యించుమించు ఏమీఉండదు. కొన్నిసమయాలలో ప్రయాణమునకు డబ్బులు కూడా ఉండవు.

విజయవాడ స్టేషన్‌లో ఈ విలేకరి స్వయంగా కలుసుకున్నప్పుడు వ్యవసాయ కూలీలు చెప్పిన తమగోడు వినండి.

మావర్ల దగ్గర తోళ్ళపల్లి: పదిమంది కుటుంబం బైలుదేరింది. 11 రోజులు ఒక గ్రామంలో కోతలు కోశారు. జతకు రోజుకు 3-25 రూపాయలు శేరు బియ్యం యిచ్చారు. బియ్యం తిండికి సరిపోవు అదనంగా కొనుక్కోవాలి. పైఖర్చు పెట్టుకోవాలి. మధ్యలో వర్షాలు వచ్చిన రోజుల్లో పని లేదు. అందుచేత తిండి కూడా సరిగా గడవలేదు వచ్చేటప్పుడు అప్పుచేసి ప్రయాణమై వచ్చారు. చేతిలో యిప్పుడు సరిగా తిండికైనా డబ్బులేదు. మరో గ్రామంలో కోతలున్నాయని అక్కడికి పోతున్నాం అని చెప్పారు.

మరికొన్ని గ్రామాలనుండి వచ్చిన కార్మికులు తమకు జరిగిన అన్యాయాలు చెప్పారు. జతకు రు. 4 లు యిస్తామని మాట్లాడి తీసుకొనివెళ్ళారు. రు. 3.25 లు చొప్పున నే యిచ్చారు. ఏమను మాట్లాడితే కొడతా మన్నారు.

జబ్బులు వస్తే దిక్కులేదు

"అయ్యా. రోగం మాత్రం వస్తే మా గతి చెప్పలేమయ్యా! దిక్కూ మొక్కూ లేదు."

"ఒక కుటుంబం వంటి పిల్లవాడితో వచ్చింది. తల్లి కోతకోస్తూండగా చంటిపిల్ల చేష్ట వచ్చింది. కూలిని చేలోంచి కదలనివ్వలేదు. చివరకు కూలిబిడ్డ చనిపోయారు.

అని" ఒక కార్మికుడు గోడు గోడు మన్నాడు.

మరో కుటుంబం : రెండు సంవత్సరాల నుండి పంటలు లేని పలనాడు ప్రాంతంనుండి వచ్చింది. ఋణాలు తీర్చుకుందామని వచ్చాం. ఋణం తీరడం సరికదా. ప్రయాణం ఖర్చుల కోసం చేసిన ఋణం మిగులుతుంది అని తమ దుర్భరస్థితిని వెళ్ళబుచ్చారు.

పొట్ట వెళ్ళటమే సంపాదన

ఒక వ్యవసాయకూలీ స్త్రీ ఇలా చెప్పింది : "పొట్ట వెళ్ళటమే మాసంపాదన బాబు, వున్న వూళ్ళో పనులు లేవు. పొద్దుగడిచి పోతుందని బయలుదేరుతాం చివరకు కాళ్ళీడ్చుకుంటూ మళ్ళీ వూరు చేరతాం" అన్నది.

వాస్తవం చెప్పాలంటే ఈ ఒక్కమాట లోనే వలస వ్యవసాయ కార్మిక జీవిత పరిస్థితి అర్థమవుతుంది.

బ్రతుకు వెళ్ళబుచ్చుకొనటం కోసమే వారు వూళ్ళనుండి బయలుదేరుతారు. పని ఉన్న రోజులలో కూలీడబ్బులు వారి పొట్టలు నింపడానికి కూడా సరిగా సరిపోవు. అల్లాగే వారు పనిచేస్తున్నారు వెళ్ళిపోతున్నారు.

వర్షాలలో, చలిలో ఎండలలో పనిచేస్తూ, కలరా వంటి వ్యాధులతో చనిపోకుండా వుండే అన్యాయాలకు. ఆక్రమాలకు గురికాకుండా వుండే తిరిగి క్షేమంగా గ్రామాలకు చేరతారు.

వలస వచ్చే వ్యవసాయ కార్మికుల సమస్య ఒక ప్రత్యేక సమస్య. డెల్టా ప్రాంతాలలో నాట్లు కోతలు వ్యవసాయరంగంలో వారు నిర్వహించేది ముఖ్యమైన పాత్ర.

వారి ప్రయాణాలకు, వారు నివసించడానికి, మానవులుగా వారు కనీస సౌకర్యాలు పొందడానికి ప్రభుత్వం ఎక్కడికక్కడ వారికి తాత్కాలికంగానైనా తగు ఏర్పాట్లు ఎందుకు చేయదు?

విజయవాడలో ఈ వ్యవసాయ తరుణములో మున్సిపాలిటీ, రైల్వే అధికారులు వారిపట్ల తగు శ్రద్ధ ఎందుకు తీసుకోరు? కొన్ని ఖాళీ ప్రదేశాలలో తాత్కాలిక షెడ్లు, పందిళ్లు, పాయిఖానాలు. మంచినీటి సౌకర్యం మున్నగునవి కల్పించకూడదా? వీరిపై సాగే పోలీసుజులుం, రౌడీల బెడదలు తొలగించే నాథుడు లేడా?

అదనపు రైళ్ళు కాకపోయినా అదనపు బోగీలను వెయ్యాలన్న ఆలోచన రైల్వే అధికారులకు ఎందుకు కలగదు?

ముఖ్యంగా ఆరోగ్య శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని అంటువ్యాధులు రాకుండా తగుచర్యలు తీసుకొని పారిశుధ్య ఏర్పాట్లు చేయరేమి?

గ్రామాలలో కూడా తాత్కాలిక వసతి, మంచినీరు, యితర సౌకర్యాలు కల్పించడం. కూలిరేట్లు న్యాయంగా వుండేటట్లు న్యాయంగా ముట్టేటట్లు చూడటం అవసరం కాదా? అందుకు స్థానిక ప్రజాసంస్థలు కూడా తగు శ్రద్ధ తీసుకోవాలి కదా!

వలస వ్యవసాయ కార్మికుల సమస్య ఒక ప్రత్యేక సమస్యగా అధికారులు పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం ఎప్పుడు?

ఇవన్నీ ప్రశ్నార్థకాలు. విజయవాడ స్టేషనులో మేము సంభాషించిన కర్మవీరుల దీనవదనాలలో ద్యోతకమైన మూగప్రశ్నలు, పాలకులు ఆలకిస్తారా?

"నాల్గురోజులు...పొట్టలు నింపటమే మాసంపాదన..."
ముసలమ్మ - ముసలి - మూటల సంసారాలు

విశాలాంధ్ర

సమగ్ర ఆంధ్ర సాహిత్యం పదవ సంపుటం,

నాయక రాజుల యుగం-1

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

"కొత్తొచ్చె మొదలాడు" అని సామెత. తెలుగులో సాహిత్యం పుట్టిన నాటినుంచీ ఈ నాటిదాకా ఏ "కొత్త" రావటమూ సాహిత్యం మొదలాడటమూ జరుగుతూనే ఉంది.

గడచిన ఇరవై ముప్పై ఏళ్ళే తీసుకోండి. తెలుగు సాహిత్యానికి కుదురుగా పనిచేసిన పురాణాలతో మనకింత వరకూ పనితీరలేదు వాటికింకా కాలదోషం పట్టలేదు.

నాటకాలు కొత్తగా వచ్చినప్పుడు మళ్ళీ పురాణాలను ముందుకు తెచ్చాం. సినిమాలొచ్చాయి. మరొకసారి పురాణాలను పైకి తెచ్చాం. చవుక పత్రిక లొచ్చాయి. బొమ్మల కథలొచ్చాయి, పిల్లల సాహిత్యం వచ్చింది, రేడియో లొచ్చాయి, టెలివిజన్ వస్తున్నది. మళ్ళీ వీటిలోనే కొత్త కొత్తవిధాలు వస్తున్నాయి. ఎప్పుడే కొత్త కళాప్రయోగం జరిగినా పురాణాలను ముందుకు తెస్తున్నాం. యాభై ఏళ్ళ క్రితం ఫాల్కేగారు మూకీలను పురాణ కథలతో ప్రారంభించటం వింత కాదు, ఈనాడు భారత, రామాయణ కథల చిత్ర నిర్మాణం [illegible] జరుగుతూ వుండటం నిశ్చయంగా వింతే కాని మన సంస్కృతి దాదాపు వెయ్యేళ్ళుగా ఒకే సుడిగుండంలోపడి తిరుగుతున్నది. దాన్ని గురించి చెయ్యగలిగిన దేమిటో తెలిసినవారు తప్పక చేస్తారు.

అందుకే సమగ్ర ఆంధ్ర సాహిత్యం ఆరుద్ర ఈ పదో సంపుటం ద్విపద భారత రచనతో ప్రారంభమై కృష్ణలీలా విలాసంతో అంతమవుతున్నది. ఒక్క భారతమే కాదు. భాగవతమూ, రామాయణమూ కూడా ద్విపదలో రావటం మనం ఈ సంపుటంలో చూస్తాం. శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారన్నట్టు యీ ద్విపద పురాణాలు మరో రకం ప్రయోజనం కోసం పుట్టి పాత పురాణాలకన్న ప్రజలకు మరింత సన్నిహితమైనవి. ఇలా ప్రజలకు సన్నిహితంగా వచ్చేకృషి సాహిత్య చరిత్రలో అడపా దడపా జరుగుతూ ఉంటుంది, కాని అవి ఎన్నడూ ప్రజాసాహిత్యమైపోదు. పైపెచ్చు, కొద్ది కాలమయాక సాహిత్యం ఉయ్యాలలాగా వెనక్కునడిచి పండితులు సైతం కొరుకుడుపడని చిత్ర బంధ శ్లేష ద్వ్యర్థి వగైరా రూపాలలోకి పోతుంది. అనుప్రాసలతోనూ, యమకాలతోనూ నృత్యాలు చేస్తుంది. ఉదాహరణకు, కృష్ణాధ్వరి రచించిన "నైషధ పారిజాతం" లోని ద్వ్యర్థి శ్లేషాలంకారాలు. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వంటి పండితోత్తములకి పూర్తిగా అర్థం కాలేదుట! "కవి తానే దీనిని వ్యాఖ్యానించిన బాగుండెడిది" అన్నారాయన నిస్పృహతో.

తెలుగు సాహిత్య చరిత్రలో రెండర్థాల కావ్యాలను పన్నెండింటినీ, మూడర్థాల కావ్యాలను నాలుగింటినీ, నాలుగర్థాల కావ్యాలను రెంటినీ ఆరుద్రగారీ సంపుటంలో (పేజీ 221) జాబితా ఇచ్చారు. అవన్నీ ప్రజల కెంత సన్నిహితంగా ఉండినదీ మనం చదవకుండానే తెలుసుకోవచ్చును. తిట్టుకవిత్వం మరొక రకం వైరికల. కవులయినవారు తిట్టకూడదని కాదు. "కుట్టనితేలు కుమ్మరిపురుగుతో సమానం" అన్నదీ నిజమే, కాని ఈ తిట్లు తగులుతాయనీ, కవిత్వానికి మంత్రశక్తి ఉన్నదనీ, అది కొన్ని అక్షరాలు కొన్ని స్థానాలలో ఉంటే దానంతట అదే ఏర్పడుతుందనీ, కొన్ని కొన్ని పరిస్థితులలో దీవెన సైతం తిట్టుగా తగులుతుందనీ, మరి కొన్ని పరిస్థితులలో ఆడుగుపెట్టినా దీవెనగా పరిణమిస్తుందనీ కొందరు నమ్మారు. ఇతరులను నమ్మించారు. వాళ్ళు సామాన్య ప్రజలలో కవిత్వం అంటే ఎలాటి బెదురు పుట్టించివుంటారో ఊహించవచ్చు. సాహిత్యానికి ఎంతో సేవ చేసిన అప్పకవే యిలాంటి పనికూడా చేసి ఉండటం చిత్రం. తిట్టుకవిత్వంతో శపించిన పదిమంది పూర్వకవులను అప్పకవి పేర్కొన్నాడు. వాళ్ళ జాబితా ఈ సంపుటంలోని 128వ పేజీలో ఉన్నది.

ఈ సంగతులు ఇలా వుంచినట్టయితే, ఈ సంపుటంలో మనం కొందరు [illegible] పరిచయం చేసుకుంటాం. వారిలో మొదటివారు రఘునాథ నాయకుడు. "ప్రాడీజీ" అనదగినవాడు. ఒక్క రాత్రిలో పారిజాతాపహరణ ప్రబంధాన్ని అనువుగా చెప్పి తన తండ్రి చేతనే నిండుసభలో కనకాభిషేకం చేయించుకున్నవాడు. సాహిత్యాన్ని ప్రజలకు దగ్గిరిగా తెచ్చినవారిలో ఒకడు. ఆయన ద్విపదలోనల చరిత్ర[illegible] "శిలలలోఎల వెన్న చిలికిన కరణి. అలము సంస్కృతమునుల యర్థంబులెల్ల - తెలుగుననాటల తేటతెల్లంబుగాగ చెలువొందు" అన్న కవిత్రయాన్ని మెచ్చుకున్నాడు.

ప్రజల అభిరుచిని సంస్కృతాన్ని శిలతోనూ తెలుగు మాటలతోను వెన్నతోను పోల్చటం గమనించదగ్గది. శ్రీనాథుని నైషధానికి రఘునాథుడు మెరుగులుదిద్దటం కూడా జరిగిందని ఆరుద్రగారంటున్నారు.

రఘునాథుడు ద్విపద కావ్యాలే గాక సంస్కృతంలో మూడు పుస్తకాలు రాశాడు, తెలుగులో ప్రబంధాలూ యక్షగానాలూ కూడా రాశాడు. ఆతను స్వయంగా కవేగాక ఎందరో ఇతరకవులకు గుడుపూ, పోషణా కూడా ఆయాడు

"విజయవిలాసం" రచించిన చేమకూర

(మిగతా 6 వ పేజీలో)

సమగ్ర ఆంధ్ర సాహి
10 వ సంపుటి
రచన: శ్రీ ఆరుద్ర
వెల: 5.00
ప్రచురణ: యం. శేషాచలం & కంపెనీ,
మద్రాసు - మచిలీపట్నం - సికింద్రాబాదు

A JOURNEY THROUGH SOVIET UNION
Subscription Campaign

COMPETITION 1967
Anyone collecting ten or more subscriptions will receive a gift of a Diary for 1967 along with a ball point pen through the authorised agent to whom subscription orders have been forwarded by the collector.
For particulars contact one of the authorised agents.

GIFT
12-sheet multi-coloured calendar 1967. 2 Year and 3 Year subscribers will receive, in addition, calendar for 1968 and 1968, 1969 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

SUBSCRIBE NOW

ADMARK

	Subscription	1 year	2 year	3 year	Single Copy
SOVIET UNION	ILLUSTRATED MONTHLY	Rs. 6.75	Rs. 10.00	Rs. 13.50	Rs. 0.75
SOVIET WOMAN	MONTHLY MAGAZINE	Rs. 4.25	Rs. 6.00	Rs. 8.50	Rs. 0.50
Moscow NEWS	WEEKLY NEWS MAGAZINE	Rs. 4.50	Rs. 7.00	Rs. 9.00	Rs. 0.10
Culture and LIFE	CULTURAL MONTHLY	Rs. 6.00	Rs. 9.00	Rs. 12.00	Rs. 0.60
soviet film	SCREEN MONTHLY	Rs. 7.00	Rs. 11.00	Rs. 14.00	Rs. 0.75
INTERNATIONAL AFFAIRS	FOREIGN AFFAIRS MONTHLY	Rs. 6.75	Rs. 10.00	Rs. 13.50	Rs. 0.75
Sports in the USSR	SPORTS MONTHLY	Rs. 4.00	Rs. 6.00	Rs. 8.00	Rs. 0.25
New TIMES	POLITICAL WEEKLY	Rs. 6.00	Rs. 9.00	Rs. 12.00	Rs. 0.20
SOVIET LITERATURE	LITERARY MONTHLY	Rs. 6.00	Rs. 9.00	Rs. 12.00	Rs. 0.60

Authorised Agents:
Visalaandhra Publishing House
ELURU ROAD CENTRE VIJAYAWADA - 2
Visalaandhra Book House
SULTAN BAZAR HYDERABAD

నర్తనకథ

నటరాజ రామకృష్ణ

(గత సంచిక తరువాయి)

అటుచూడండి. ఆ అమ్మాయి అలంకరించుకొంటుంది. ఇక్కడ చూడారా - ఈమె వాయిద్యాలు సరిజేసుకుంటుంది - అదుగో ఆమె పాడుతుంది. ఎన్నని చెప్పగలను - రోజులు, వారాలు నెలలు దాటిపోవు వర్ణించడానికి. అందువల్ల ఈ స్థలం చూడాడు గనుక పెద్దవారై తీరికగా యిక్కడకు వచ్చి నారూపాలన్నీ చూచి చక్కగా అర్థం చేసుకోండి. ఆనందించండి. ఇవి రాతిబొమ్మలు గనుక దశాబ్దాలు గడిచినా చెక్కుచెదరక అలాగే వుంటాయి.

కర్ణాటక దేశంలో మరొకవింత. ఎక్కడ చూచినా నంది విగ్రహాలు ఎక్కువగా కనిపిస్తాయి. వాటిని 'బసవేశ్వరుడు' అంటారు. వాటిని పూజిస్తారు.

బసవేశ్వరుడు అనే ఒక రాజువుండేవాడు. అతడు శైవ మతం ప్రచారం చేయడానికి తన రాజ్యం వదలి యోగి అయిపోయాడు. అతడు వీర శైవమతం ప్రచారం చేశాడు. ప్రజలకు అర్థమయ్యే భాషలో శివ కథలు యెన్నో వ్రాశాడు: 'బసవ పురాణం' ఆ కథలనే చెప్తుంది.

'విశాలాంధ్ర'లో - నా ఆత్మకథ చదువుతున్న ఒక కళోపాసకుడు నాకొక లేఖ వ్రాశాడు.

ఇంతవరకూ పెద్ద పెద్ద పండితులుగూడా తెలియని నా జీవిత విశేషాలు బహు సులభంగా తేలికభాషలో అందరికీ తెల్పుతున్నందుకు సంతోషించాడు. ముఖ్యంగా బాలల కొరకు నేను చేయుస్తున్న రచన గురించి, ఆనందం వెలిబుచ్చాడు. నేటి బాలలు రేపటి పౌరులు, వారి విజ్ఞానం పెరగడానికి నేను చేస్తున్న కృషికి మెచ్చారు - ఒక చిన్ని కోరిక కోరాడు. విదేశాల్లోని ఇతర నృత్యాల గూర్చి గూడామరికొంత తెల్పమన్నాడు. నేనిదివరకు బాలే, టాపు నృత్యం గురించి వ్రాశాను. ఓపెరా, అక్రోబ్యాట్సు, బాల్‌రూం నర్తనం, యిత్యాదుల నారూపాల గురించి తెల్పాలని కోరాడు. అదిమంచికోరికే. లేకుంటే నేను వాటినిగూర్చి మరచిపోయే వాణ్నేమో? నా చరిత్రలో, సంపూర్ణత లోపించేదిగదూ. అతనికి ధన్యవాదాలు తెల్పుతున్నాను.

పాశ్చాత్యుల నాట్యాల్లో ముఖ్యమైనవి. బ్యాలె, టాపునృత్యము, ఓపెరా, అక్రోబ్యాట్సు, బాల్‌రూం నర్తనం ఈ అయిదింటిలో అన్ని రకాల సంగీత పోకడలు, పాద విన్యాసాలు వుంటాయి. భంగిమలు వుంటాయి. కథకు ఆటవుంది, సంగీతానికి ఆటవుంది. తాళానికి ఆటవుంది. పాటకు ఆటవుంది.

బ్యాలేగురించి యిదివరకు చెప్పాను. 'ఓపెరా' అంటే ఏమిటో చెప్పుతాను. సంగీత రూపకాన్ని 'ఓపెరా' అంటారు. అంటే ఏమిటి? ఒకకథ పాటల్లోగాని పద్యాల్లోగాని వ్రాయబడుతుంది. దాన్ని అభినయించడం ఓపెరా. అంటే పూర్తిగా అర్థం కాలేదుకదూ?

ఒక కథలోని అనేక పాత్రలు పాడుతూ ఆడటం - అది నృత్య నాటకం. బ్యాలె అనవచ్చునుగదా? ఓపెరా యెలా అవుతుంది?

దీనికొక ఉదాహరణ చెప్పుతాను. అంతటితో మీ సందేహం తీరిపోయింది.

ఆంధ్రదేశంలో తిరుపతి వేంకటకవులుండేవారు - వారు చాలాపేరు సంపాదించారు. వారు కురుక్షేత్రము అనే నాటకం వ్రాశారు. అది మహాభారతయుద్ధాన్ని తెల్పేకథ. అదే 'పాండవోద్యోగ విజయాలు' అనే పేరుతో యెక్కువగా ఆడుతుంటారు. అది ఒకసారి చూడండి. అందులో కృష్ణుడు, అర్జునుడు, ధర్మరాజు, దుర్యోధనుడు యెవ్వరైనాసరే - వారుచెప్పే ప్రతిమాట పాడుతారు. రాగ వరుసలో ఊరికే మాట్లాడరు. ఆ పాడినపాటలోని అర్థాన్ని ముఖముమీద చూపుతారు. చేతులు, కాళ్లు, తల కదలికలో తెల్పుతారు.

'ఓపెరా' లో నర్తకులు పాడుతారా? వారు పాడరు - ఒక్కొక్కప్పుడు కొద్దిగా మాటలను తమలో తాము అనుకోవచ్చును. సంగీత బృందం పాడుతారు. వారు భావం పలికిస్తారు.

అలాంటప్పుడు - 'ఓపెరా'కు - బ్యాలే'కు తేడా ఏమిటి?

మీతో పెద్ద చిక్కేవచ్చిందే? "మరేమిటను కున్నారు నర్తనంగారూ! పిల్లలకు విద్య చెప్పడం, అదీ వారికి అర్థమయ్యేలా బోధపరచడం పెద్దవాళ్ళకు చెప్పేటంత సులభమనుకున్నారా? మీరు మాస్టారుకి దిగివాలి. మాకు తెలిసేటంత విపులంగా చెప్పాలి. సులువుగా వుండాలి."

సరే! తప్పుతుందా చెప్పుతాలెండి.

ఒక చిన్న ఉదాహరణతో ఒక కథా రూపంలో తెల్పుతాను -

పూర్వం ఒక ఊరిలో ఒకగుడివుంది. అది చాలా పెద్దది. అందులో దేవుని కొరకు నాట్యం ఆడడానికి ఒక నర్తకి వుండేది. ఆమె ప్రతిరోజూ ఉదయం సాయంత్రం అక్కడ నాట్యం చేసేది. ఒకరోజు అలా ఆడుతుండగా ఆ వూరి రాజు కొడుకు - అందమైన అబ్బాయి అక్కడకు వచ్చాడు. ఆమె అతన్ని చూచింది. తను చేస్తున్న పని మరిచిపోయింది. అతన్ని సంతోషపెట్టడానికి ఆడటం మొదలుపెట్టింది. ఆ గుడికి ఒక మూలలో ఒక నాగుపాము పుట్టవుంది. అందులో నాగేంద్రుడు వున్నాడు. అతడు ప్రతిరోజూ ఆమె నృత్యం చూచి సంతోషిస్తాడు. ఆ రోజు ఆమె చేస్తున్న పని చూచాడు. ఆమె తప్పుచేస్తూంది. అతనికి కోపం వచ్చింది. బుసలుకొట్టుతూ బైటకు వచ్చి కాటేసి వెళ్ళిపోయాడు. వెంటనే ఆమె చచ్చి పోయింది. రాజకుమారుడు ఆ సంఘటనకు తను బాధ్యుడని తెలిసికొన్నాడు క్షమించమని, నాగేంద్రుని ప్రార్థించాడు. ఆమె తప్పుచేసినందుకు నాగేంద్రుడు శిక్షించాడు. గనుక వెంటనే మన్నించాడు. తన విషాన్ని తను తీసుకున్నాడు. ఆమె మళ్ళీ బ్రతికింది. తన తప్పుతెలిసికొంది. విచారపడింది. మరల నాట్యం చేసింది. వారిద్దరికీ పెండ్లి జరిగింది. కథ యింతటితో ముగిసింది; - కథ కంచికి వెళ్ళింది. కానీ బ్యాలే-కీ-ఓపెరాకూ భేదం తెలియలేదు.

కాస్త ఆగండి మరి చెప్పేదాకా.

ఆ కథ ముగిసిందిగాని, మన కథ యెక్కడ ముగిసింది.

ఆ కథను మాటల్లో చెప్పకుండా, పద్యాల్లో చదవకుండా, పాటల్లో పాడకుండా, అందులోని ఒక్కొక్క భావాన్ని వాయిద్యాల సంగీతం ఆధారంతో అనేక భంగిమల్లో చూపెట్టామనుకోండి. అంటే తాళలయలను అనుసరించి నర్తనం చేశామనుకోండి అప్పుడు దాన్ని ఏమంటామూ?

'ఏమంటామూ...బ్యాలే — బ్యాలే అంటాము.'

మరి ఆ కథను పాటలలో చెప్పుతాము, పద్యాలుగా పాడుతాం. కీర్తనలుగా గానం చేస్తాం. వీటిలోని భావాన్ని అటు ఇటు కదులుతూ, నడుస్తూ, ముఖంపై భావాల ప్రకటనతో, చేతుల కాళ్ళ కదలికతో ప్రదర్శిస్తాం - ఇదే మవుతుంది—

'ఇదా సంగీత రూపకం అవుతుంది.' అంటే "ఆపెరా" యేగా: ఇప్పుడు బోధపడిందా. రెండింటిలో తేడా.

ఓపెరాలో భావ ప్రకటన వుంటుంది. తాళ లయలతో కూడిన ఆట వుండదు. బ్యాలేలో తాళ లయలతో కూడిన ఆటద్వారా భావ ప్రకటన వుంటుంది.

టాపు నృత్తము గురించి చెప్పేశాను. అక్రోబ్యాట్సు అంటే ఏమిటి?

బ్యాలే ఆడేటప్పుడు అందులో కత్తి యుద్ధం చూపించవలసి వస్తుంది - కర్రయుద్ధం చూపవలసి వస్తుంది. ముష్టి యుద్ధం ప్రదర్శించవలసి వస్తుంది. కుస్తీపట్టు జూపవలసి వస్తుంది. ఇలాంటి వన్నీ తాళం లయలో ప్రదర్శించాలి. చక్కగా ఆడాలి. రక్తికట్టేలా వుండాలి. వీటన్నింటినీ 'అక్రోబ్యాట్సు' అంటారు. కనుకనే యివన్నీ 'బ్యాలే'లో ఒక భాగంగా నేర్వవలసివుంటుంది.

బాల్ రూం నర్తనం

ఈ నాట్యం చేసే ప్రజలు చలిప్రదేశాల్లో నివసించేవారు. వారి శరీరాలు ఆరోగ్యవంతంగా వుండటానికీ, కావలసిన వేడి శరీరంలో పుట్టడానికి ఈ నాట్యం వ్యాయామంగా ఉపయోగపడుతుంది. ఇది స్త్రీ, పురుషులు కలిసి, ఒకరి కొకరు దగ్గరగాచేరి చేసే నాట్యం - ఇందులో రకరకాల అడుగులు వేస్తారు. కొన్ని చాలా తొందర తొందరగావేసే అడుగులు. మరి కొన్ని చాలా నెమ్మదిగా వేసేవి. దీనిలో భావంగాని, కథగాని ఏమీ వుండదు. గనుక వ్యాయామంగా ఉపయోగపడే కళ.

రాక్ అండ్ రోల్, చ-చ-చ.., ట్విస్టు నాట్యాలు - ఇవి కొనవద నాట్యాలనే చెప్పవచ్చు - ఇందులో కళ తక్కువ. ఉద్రేకం కలిగించే కాళ్ళు చేతుల కదలికలు యెక్కువగా వుంటాయి. ఇది "అటమిక్ ఏజ్"-పరమాణు యుగం - రోజు రోజుకు లోకంమారి పోతుంది. మనుష్యుడు చంద్రమండలం చేరడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటుపై యింకా యెలాంటి క్రొత్త రూపాలు నాకు కనిపెట్టుతాడో - ఎలాంటి వినోదాలు నాకు కల్పిస్తాడో -

ఆరంభంలో నేనునారవస్త్రాలు ధరించా - అటుపై ఉన్ని, నూలు, పట్టు బట్టలు కట్టుకున్నాను. ప్రస్తుతం గాజుగుడ్డలు కూడా కట్టేస్తున్నా - ఇంకెలాంటి అలంకరణలు సమకూరుస్తారో - ఇతర గ్రహాలకు స్పేస్‌షిప్ యేటువంటి రూపాలు సృష్టించమని యింకా యెంత పోరుపెట్టుతారో - నేను పోనూ నాకు తీరిక వుండదు. నేనూ మానవులలాగే నిరంతరం పరిశోధన చేయవలసి వుంటుంది. నూతన నర్తనరీతులు కనిపెట్టవలసి వుంటుంది, మారిపోతున్న లోకంతో సరిగా నేనూ ముందుకు సాగాలనుకుంటాను; లేకుంటే వెనుకబడి పోతాను.

ఈ కాలంలో కొందరు 'కొత్త, ఫ్యాషను' అనే పేరుతో అన్ని పద్ధతుల్లోనుంచీ కొన్ని కొన్ని విషయాలు తీసుకొని అతుకులబొంతలా తయారు చేస్తున్నారు. అదేనారూపమని ప్రచారం చేస్తున్నారు. అది చూడ్డానికి నాకే యెంతో బాధ కలిగిస్తుంది - ఒక చిన్న సంఘటన జ్ఞాపకం వచ్చింది. ఈ సందర్భంలో చెప్పుతాను—

ఒకసారి రైలు బండిలో ప్రయాణము చేస్తున్నాను - బండి ఒక పెద్ద స్టేషనులో ఆగింది. కాఫీ.టీ, అమ్మేవారు కేకలు పెడుతూ తెగ తిరిగేస్తున్నారు. ఒకడు 'టీ-టీ' అని అరుస్తూ మొదటిసారి ఒకప్రక్కకు వెళ్ళాడు. మళ్ళీ తిరిగివస్తూ 'కాఫీ, కాఫీ' అని అరుస్తూ వస్తున్నాడు. చేతిలోమాత్రం అదేపాత్రవుంది నాకు ఆశ్చర్యం కలిగింది. వాణ్ణి పిలిచి అడిగాను వాడు బెదిరిపోలేదు; భయపడలేదు నవ్వుతూ సమాధానం చెప్పాడు.

'అయ్యా' టీ. ఏమిటి? కాఫీ ఏమిటి? అంతా ఒకటే వాడు ఏది అనుకొని త్రాగితే ఆపానీయానికి ఆరుచి వస్తుంది. వస్తువులో యేముందండీ భావనలో వుందిగాని" అని నేను మాట్లాడేది వినకుండానే వెళ్ళిపోయాడు. ఈ కాలం నాట్యాలూ అల్లాగే వున్నాయి. వారు ప్రదర్శించే నా రూపం ఏ పద్ధతికో తెలియక నేను వారి నడిగితే - ఒక్కటే మిటండీ 'సర్వం జగన్నాదం' అన్నట్లు అంతా కళే-కళా. దేవి నా కిలా సాక్షాత్కరించింది - అని నాకే ఒక చిన్న ఉపన్యాసమిస్తారు. నవ్వాలో, విచారించాలో తెలియక నే నలాగే చూస్తు వుండిపోతాను.

ఇప్పుడు ద్రవిడ, ఆంధ్ర దేశాల్లోని నారూపాలను గూర్చి తెల్పుతాను.

ద్రవిడ దేశాన్నే తమిళనాడు అంటారు. ఈ రాష్ట్ర ప్రజలు మాట్లాడే భాష తమిళం. తమిళులకు, ఆంధ్రులకు సాంస్కృతికంగా చాలా దగ్గర సంబంధాలున్నాయి. ప్రత్యేకంగా నృత్యం, సంగీతంలో దక్షిణాది సంగీతం నృత్యరచనలు నూటికి తొంభై తెలుగులో వున్నాయి. కాని వాటిని ఆరాధించే వారు యెక్కువగా తమిళులే. వారు సంగీత ప్రియులు, తమ భాష తమ సంప్రదాయాలు, తమ జాతియొక్క విశిష్టత నిల్పుకోడానికి చాలా పట్టుదలగలవారు. అంతే యితరులను ద్వేషిస్తారనిగాదు - ఈ దేశంలో సంగీతము యెంత అభివృద్ధి చెందిందంటే ఈ దేశంలో పారే-కావేరినది నీరు త్రాగితే చాలు సంగీత మబ్బుతుందని ప్రజలంటారు. తమిళ దేశాన్ని ప్రారంభంలో ద్రవిడ రాజులు, తరువాత తెలుగు రాజులు. తరువాత మహారాష్ట్రులు పాలించారు. అందువల్ల ఈ మూడు ప్రాంతాల ప్రభావముతో కూడి వుంటుంది, అక్కడి కళా వికాసం - తమిళనాడు ఆలయాల దేశం - ఎక్కడ జూచినా ఆలయాలే, చిన్నవి పెద్దవి చక్కని శిల్పాలతోకూడినవి, అనేక దేవుళ్ళకు కట్టినవి; పట్టణాల్లో, పల్లెల్లో, పేటల్లో కోటల్లో యెక్కడ చూచినాగుళ్ళూ గోపురాలు కనిపిస్తాయి. కంచిపురం తమిళదేశ సంస్కృతికి చాలా ముఖ్యమైన పట్టణం. ప్రాచీన కాలంలో ఉత్తర దేశంలో ఉజ్జయిని, పాటలీపుత్రము. దక్షిణాదిని కంచీపురం చాలా ప్రఖ్యాతిచెందాయి. మన సంచారంలో మీకు పెద్దపెద్ద కోటలుచూపించాను. ఊరంత కోటలోపలే యిమిడిన ప్రదేశాలు చూపించాను. కానిఒక వూరంతా గుడిలోయిమిడిన ప్రదేశం చూపించానా? లేదుగదూ? అదే శ్రీరంగం - కావేరీనది ఒడ్డున వుంది ఆ గుడి - అది శ్రీ మహావిష్ణు ఆలయం - ప్రపంచంలో అలాంటి గుడి, వూరు మరెక్కడాచూడలేము. ఆ గుడిలో దేవుడు ఆదిశేషువు - అనే పాము తల్పంగా అమరివుండే దానిపై పడుకొని విశ్రాంతి తీసుకుంటుంటాడు. కంచి, తంజావూరు, చిదంబరంలోవున్న శివుని ఆలయాలు చాలా పెద్దవి. అందులో నేను ప్రదర్శించే 108 శాస్త్రీయ భంగిమలు చాలా చక్కగా చెక్కబడ్డాయి. చిదంబరంలో ఒక స్త్రీ ఆడుతున్నట్లు చెక్కారు. మిగిలిన బొమ్మ శివుడే ఆడుతుంటాడు —

తమిళరాజుల కాలంలో కంచీపురం సంస్కృతికి పీఠంగా వుండింది. తెలుగు రాజుల కాలంలో తంజావూరు, మధుర సంగీత నాట్యాలకు నిలయాలై వెలిశాయి. మహారాష్ట్ర రాజుల కాలంలో మరల తంజావూరు ప్రకాశించింది

మధురలో 'మీనాక్షి' దేవి ఆలయం చాలా ప్రసిద్ధి గాంచింది. ఆ దేవాలయంలో పార్వతీ దేవి - మీనాక్షీ రూపంలో పూజింపబడుతుంది. ఈ దేవి సన్నిధిలో నాట్యం, సంగీతం యెంతో వృద్ధిచెందింది. 'మీనాక్షి' అంటే చేపఆకారంలో నేత్రాలు గలదేవి అని అర్థం - అలాగే కంచిలో దేవికి కామాక్షి అని పేరు.

తమిళదేశంలో నేనంటే ఎంతో భక్తితో చూస్తారు. ఆ దేశంలోని భక్తులందరూ నా ద్వారా భగవంతుని చూచారు. వారు నమ్మిన దేవుని గురించి నా ద్వారా ప్రచారం చేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ
నోటిఫికేషన్

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1967 మార్చి - జూన్ యూనివర్శిటీ పరీక్షలు ఈ క్రింద నీయబడిన తేదీలలో జరుపబడతాయి పూర్తి వివరములతో నున్న టైంటేబుల్స్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు పంపబడును. మరియు 1967 ఫిబ్రవరి ఆఖరి వారంలో ప్రచురించబడు ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో కూడ ప్రచురించబడును.

వ. నెం.	పరీక్ష పేరు	జరుగు తేదీ
1.	బి. ఇడి; బి. ఇ. (O. R); బి. ఇ. II; III; IV మరియు V (N. R.) డిగ్రీ పరీక్షలు	8 ఏప్రియల్ 1967
2.	ఫైనల్ యం. బి. & బి. యస్. (O. R.) పార్టు I మరియు సెకండ్ యం. బి. & బి. యస్. (O. R.) పార్టు I పరీక్ష	8 ఏప్రియల్ 1967
3.	మెట్రిక్యులేషన్: ప్రి-యూనివర్శిటీ. ఓరియంటల్ టైటిల్స్ సంగీత విశారద, నాట్య విశారద, వేద్య విశారద టైటిల్స్ పార్టు I మరియు సెకండ్ యం. బి. అండ్ బి. యస్. (O. R.) పార్టు II పరీక్షలు	11 ఏప్రియల్ 1967
4.	యం. ఎ. & యం. యస్‌సి. డిగ్రీ పార్టు II మరియు ఫస్ట్ యం. బి. & బి. యస్. పార్టు II (N. R.): బి. ఎ. పార్టు I బి. యస్‌సి. & బి. కాం., డిగ్రీ (మూడు సంవత్సరముల ఓల్డు రెగ్యులేషన్స్) మరియు బి. యస్. పార్టు I మొదటి సంవత్సరం బి. ఎ., బి. యస్‌సి., మరియు బి. కాం. డిగ్రీ (రివైజుడు రెగ్యులేషన్స్) పరీక్షలు.	17 ఏప్రియల్ 1967
5.	మొదటి సంవత్సరం యం. బి. & బి. యస్. పార్టు III (R. మరియు పార్టు I రెండవ సంవత్సరం బి బి. యస్‌సి. & బి. కాం. డిగ్రీ (రివైజుడు రెగ్యులేషన్స్) పరీక్షలు	18 ఏప్రియల్ 1967
6.	నాట్యవిశారద & వేద్యవిశారద టైటిల్స్ పార్టు II: పార్టు II ఆఫ్ బి. ఎ., బి. యస్‌సి., బి. కాం., మరియు బి. యస్., డిగ్రీ(మూడు సంవత్సరముల ఓల్డు రెగ్యులేషన్స్) మరియు పార్టు II ఆఫ్ మొదటి సంవత్సరం బి. ఎ., బి. యస్‌సి. & బి. కాం. డిగ్రీ (రివైజుడు రెగ్యులేషన్స్) పరీక్షలు	24 ఏప్రియల్ 1967
7.	పార్టు II రెండవ సంవత్సరం బి. ఏ., బి. యస్‌సి., అండ్ బి. కాం., డిగ్రీ (రివైజుడు రెగ్యులేషన్) పరీక్షలు	25 ఏప్రియల్ 1967
8.	మూడు సంవత్సరముల బి. ఏ. పార్టు II బి. యస్‌సి., అండ్ బి. కాం., డిగ్రీ (రివైజుడు రెగ్యులేషన్స్) పరీక్షలు	26 ఏప్రియల్ 1967
9.	ఫైనల్ యం. బి అండ్ బి. యస్ (O. R.) పార్టు II పరీక్షలు	3 మే 1967
10.	యం. డి., యం. యస్; యం. యస్ సి; డి. యల్. ఓ., డి. జి. ఓ., డి. ఓ., డి. సి. హెచ్., మరియు డి. సి. పి. పరీక్షలు	12 జూలై 1967
11.	బి. ఇ. I/III; II/III, III/III డిగ్రీ పరీక్షలు ఫర్ గ్రాడ్యుయేట్స్ ఇన్‌సైన్స్, ఫస్టు యం. బి. అండ్ బి. యస్. పార్టు I, మరియు బి. ఇ., యం. ఏ., యం. యస్ సి., యం. యస్., డిగ్రీ మరియు సంగీత ప్రవీణ టైటిల్ పార్టు I పరీక్ష	తరువాత తెలియజేయబడును.

ఈ క్రింద తెలిపినవి 1967 మార్చిలో జరుపబడు మెట్రిక్యులేషన్ పరీక్ష సెంటర్లు.

1. జి. ఏ. కాలేజి — అనంతపురం.
2. జి. ఎ. కాలేజి — కడప.
3. ఉస్మానియా కాలేజి — కర్నూలు.
4. వి. ఆర్. కాలేజి — నెల్లూరు [illegible]
5. యూనివర్శిటీ కాలేజి — తిరుపతి.

పైన తెలిపిన అన్ని పరీక్షలకు హాలు టిక్కెట్లు, టైమ్ టేబుల్స్, అభ్యర్థులకు సూచనలు ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌కు పంపబడతాయి. అభ్యర్థులు వారి హాలు టిక్కెట్లు ఆయా పరీక్షలు జరుపుటకు మూడు రోజుల ముందుగా వారివద్దనుండి తీసుకొనవలెను.

(సం) వై. విశ్వనాథం,
రిజిస్ట్రార్.

సీరియల్

ఒలెస్యా

మూలం:
అలెగ్జాండర్ కుప్రిన్

అనువాదం:
పిల్లలమర్రి వేదవతి

[గత సంచిక తరువాయి]

"క్రావా సరి. అందుకే అంతబావుంది. ముఖ్యంగా బారెల్ ఎంతో తీరుగావున్నది. అటువంటి దీంట్లోవుండటం ఎన్నిదిగావా?"

మా యిద్దరి కళ్లూ కలిసినై. వాడిమొహం మీద కనబడీ కనబడకుండా చిరునవ్వు మెరిసింది. వెలుపలు (మూతి చివరలు) కదిలి పూసుకున్నై. లేచి వెళ్ళి గోడనించి తుపాకీ తెచ్చి యెదురుగా పెట్టాను.

"సర్కాసియర్ జాతివారు తమ అతిథుల మెచ్చుకునే వస్తువు వారికి బహూమానంగా యిచ్చే పద్ధతి అలవాటు గల వాడు, మీరూ నేనూ ఆ జాతివాళ్ళం కాకపోయినా, మీకీ తుపాకీని నేనిచ్చే బహూమానంగా స్వీకరించమని వేడుకుంటున్నా"నని స్నేహపూర్వకంగా చెప్పాను.

వాడు దిమ్మెర పోయినట్టభినయించాడు: "అబ్బే పూరికే బావుందన్నాను. అటువంటి అమూల్యమైన అపురూపమైన వస్తువు నిచ్చి వేయటమేం మర్యాద. స్నేహపూర్వం మాత్రం యేం బాగుంటుంది?"

ఇంక ఆట్టే బతిమాలక్కర్లేక పోయింది. చక్కగా తీసుకుని, తన కాళ్ళమధ్య దానిని నించోపెట్టి శుభ్రమైన రుమాలుతో దానిమూతి తుడిచి సంతోషించాడు. ఈ న్యాయ చట్టపాలకుని భీతిలో నా తుపాకీ పెట్టి, అది వాడి పరం చేశానని. దానికి సిగ్గు వదిలానని తెలిసిం తరవాత పీడ నా మాట అంగీకరించి నట్టేనని మనసుకి సద్దిచెప్పుకొన్నాను. తన క్కావలసిందేదో చేత బడంగానే, పోవాలంటూ లేచాడు.

"నేనవతల పని వదిలేసి వచ్చి మీతో కాలాక్షేపంచేసుకున్నాను మాకా రా." నేలమీద పావడాలనంచేస్తూ లేచి చేతికర్ర అందుకున్నాడు. "అటుకేసి వచ్చినప్పుడు మా యింటిక్కూడా రండి."

"ఇంతకూ మాన్యులికా సంగతేం జేయదలచుకున్నారో సెలవీయలే"దని అర్థయుక్తంగా నవ్వుతూ అడిగాడు.

"అదా చూడాంలెండి" అయిష్టంగా గొణిగాడు. "ఆ! అన్నట్టు మరోటడగాలని మరిచిపోయినా. మీ ముల్లంగి దుంపలయని అద్భుతంగా వున్నది."

"నేనే స్వయంగా పండించానవి"

"మరే అందుకే నిగనిగలాడే రంగు నవనవ లాడుతున్న రుచి వచ్చింది దానికి. మా ఆవిడుంది చూడారూ కూరలంటే పడి చస్తుంది. ఏవైనాసరే మహాయిష్టం. ఆ! మీరు మరోలా అనుకోకపోతే యేవో వో చిన్న బుట్టెడు. ఆ!."

"ఎంతమాట. విధిగా పంపనా ఆ సికనోవిచ్! మీ రింతగా చెప్పాలా, అమ్మగార్ని సంతోషపెట్టడం నా కర్తవ్యం గాదా. ఇవాళే బుట్టనిండా పెట్టి నౌకరు ద్వారా పంపుతాను. అన్నట్టు నా దగ్గర తాజా వెన్న పరిశుభ్రమైంది వున్న దది గూడా పంపుతాను. మీరేమనుకోకండి, యేవో రుచి చూస్తారని అన్నాను."

"బానాను, వెన్న గూడా చాలా బావుంది. మరివాడు." యేవో నామీద దయపుట్టినట్టు చూస్తూ హామీ యిచ్చాడు. "ఆ ఆడవాళ్ళిద్దరితో యేవో కొంతకాలంపరకు, వుండొచ్చునని, వాళ్ళ జోలి కెవరూ రారని చెప్పండి. కాని యింకోమాట. ఎవరో వారి తరపున యేవో చేస్తే పూచికునేది లేదని చెప్పండి గట్టిగా." కాస్త హెచ్చు స్థాయిలో చెప్పాడు దాష్టీకంగా. "ఇహ నే వెళ్ళాలి. మీరు చాలా మర్యాద చేశారు. నన్ను సంతోషపెట్టారు. జ్ఞాపక ముంచుకుంటా."

మిలిటరీ పుక్కోగిలాగా మడమలమీద గిరుక్కున వెనక్కు తిరిగి, పెద్ద హోదాగలవాడి వలె ఛాతి విరుచుకుంటూ బండి దగ్గర కెళ్ళాడు. అక్కడ పోలీసు జవాను, యార్మోలా టోపీలు చేతుల్లో పట్టుకుని వినయంగా నించున్నారు.

9

ఆ గుమాస్తా తనమాట నిలబెట్టుకున్నాడు. అడవిలో గుడిసెలోనే వారిద్దరు కాలక్షేపం చేస్తున్నారు. కాని ఒలెస్యాకూ నాకూ మధ్య కొరవాని అగాధమేర్పడి, అనుకోని బాధను కలిగించింది నాకు.

ఇప్పుడు నేను వాళ్ళింటికెళితే, ఒలెస్యా చనువుగానూ, పొచ్చెములేని స్నేహంతోనూ చూసేది, విలాసంగా నవ్వుతూ, వగ చూపుతూ, అల్లరిపిల్లాడితో మెలిగినట్లు ఆటలాడేది. కొంటెమాటలూ తుంటరితనమూ లేదు. ఏమైందో తెలియదు. సంభాషణకూడా స్వేచ్ఛగా సాగక, కట్టుబడిపోయి ముభావంగా వుంటున్నది. ఏదో భీతికలిగినట్టు, ఆహ్లాదకరమైన విషయాలు సంభాషణలోకి రాకుండా జాగ్రత్తపడేది. ఇందుమించు నాతోటి కష్టేస్తున్నట్టే తోచింది నాకు.

నేనెదురుగా కూచునివుంటే తన పనిలో మునిగి, మహా శ్రద్ధా, యేకాగ్రతా వున్నట్టు ప్రవర్తించేదేగాని, చేతిలోంచి కిందపడిపోయి చేతులు వచ్చుబడితే ఒళ్ళో పెట్టుకుని నేల చూపులు చూస్తూ కూచోటం నాకంట బడక పోలేదు. అటువంటప్పుడు పేరు పెట్టి పిలిచినా, యేదైనా ప్రశ్నించినా మెల్లిగా తలెత్తి భయపడి కళ్లతో నా ప్రశ్న అర్థంగానట్టు చూస్తుంది. కొత్తవాళ్ళను చూసినట్టు చూస్తుంది నా రాక ఆమె కిష్టంలేదేమో, విసుగు కలిగిస్తున్నానేమో ననుకున్నాను. కాని కొద్దిరోజుల క్రితంవరకు నేను మాట్లాడిన ప్రతిమాటా చెప్పిన ప్రతీ చిన్న విషయమూ యెంతో వుల్లాసంతో విన్నది గదా అనుకున్నాను. కనుక యీ ముభావానికి కారణం నేనా గుమాస్తాతో మాట్లాడి తన కేదో సాయం చేశానని ఆత్మాభిమానం దెబ్బతిని కోపంవచ్చి వుండవచ్చు, స్వేచ్ఛ పోగొట్టానని క్షమించలేకపోయి వుండవచ్చు.

ఈ వూహగూడా యెక్కువ తృప్తిగలిగించలేదు. ఎందుకనంటే కృత్రిమ వాతావరణంలోగాక అడవిలో స్వేచ్ఛగా, నిరాతంకంగా పెరిగిన పిల్లకు మితిమీరిన అహంభావముంటుందా అనిపించింది

ఆమె మనసులో విషయమేమిటో తెలిసికోవాలని వ్యర్థప్రయత్నం చేశా. విడిగా కూచుని మనసువిప్పి మాటాడుకోటానికే నిరాకరించింది, మొండి కేసినట్టు కనబడింది. సాయంకాలం నన్ను సాగనంపటానికి నాతో గూడా రావటం మానేసింది. ఇంటికి వెళ్ళిపోయే ముందు యెంత స్పష్టంగా యెంత నాజూకుగా, పిలిచినా, పోనీ కళ్ళతో చెప్పినా బొత్తిగా అర్థంగానట్టు నటించి నన్ను నమ్మించాలని ప్రయత్నించింది. ముసలిది చెవిటిదైనా యెందుకనో ఆమె మధ్య అడ్డునావున్నట్టు బాధకలగసాగింది.

రాగా రాగా నామీద నాకే కోపం రావటం మొదలెట్టింది. రోజూవెళ్ళి ఒలెస్యానుచూడకుండా వుండ లేక పోతున్నాను, అక్కడికి వెళ్ళడం మానేస్తే సరిపోలేదూ, ఆమెకూ నాకూవిడదాని కారణానుబంధాలేమున్నైగనుక, నన్ను సరిగా అర్థం చేసుకోని ఆ స్త్రీమదికే నామనసుదేనికి పోతున్నట్టు! ఇది ప్రేమాఅంటే రూఢిగాచెప్పలేను. రాత్రిళ్ళు కంటికి నిద్ర దూరమైంది, చికాకు వేదన, బాధయిని అని చెప్పలేనిస్థితి వచ్చింది. క్షణం యుగంగా వున్నది. ఏవేవోతలపులు రాసాగినై. ఏదిఏమైనా ఏదోయినా, బుద్ధిదేనిమీదికి తిప్పదోయినా మనసుస్వాధీనంగాక ఒలెస్యారూపమే కన్నుల ఎదుటతాండవించింది. శరీరంలో ప్రతిఅణువు ఆమెకై తపించసాగింది. ఆమె చేష్టలు మాటలు ఆవేమంత గుర్తుచేసుకోతగ్గవి గూడా గాదు శరీర కదలికలు హాయిగొలిపేనవ్వు గుర్తుకు వచ్చి గుండెలు మధురవేదనతో నిండి పోయేవి. విధిలేనట్లు పోయి ఆమె పక్కన బెంచిమీద మందమతివలె, పిరికిదాని వలె అవతలివారిని మెప్పించే నేర్పులేనివాని వలె పిలుగు జెందుతూ, తలమొద్దుబారినట్లు చూస్తూ కూచుండేవాడిని.

ఓరోజున మరీ దిక్కులేనట్టు రోజంతా అక్కడే ఒలెస్యా పక్కన గడిపాను. నాకు పట్టిన జబ్బేమిటో నాకు తెలియదు. పొద్దుటి నుంచీ ఒంట్లో బాగాలేదు. సాయంకాల మయ్యేప్పటికి మరీ యెక్కువైంది. తలదిమ్ము. చెవిలో హోరు. తలవెనుక మొద్దుబారినట్టు బాధ. తల బిగిసిపోతున్నట్టు నొప్పి. నోరెండిపోసాగింది. బద్ధకమెక్కువై ఒళ్ళంతా ఒడలిపోయి, ఒకటే ఆవలింతలు, కాళ్ళు బారజాపి వెల్లికలా పడుకోబుద్ధయింది. సూర్యుడివంకచూసినట్టు కళ్ళు నొప్పి. మంట

సాయంకాల మింటికోవ బట్టి పోతుండగా బాగా పొద్దువాలింది. వెన్నులోపల విపరీతంగా చలిపుట్టి వణికిపోయాను. పళ్ళు టకటక కొట్టుకుని యెటు పోతున్నదీ తెలియక తాగిన వాడల్లే తూలుతూ కిందబడుతూ వెళ్ళి పడిపోయాను.

ఇంటికి తెచ్చి పడేసినదెవరో యీనాటి వరకూ తెలియదు. వారంరోజులు నిరాఘాటంగా పొలెస్యేలో వచ్చే జ్వరంవల్ల బాగా నీరసపడిపోయాను. మెల్లగా మాసుకూ గది లోకిపోయి అటూయిటూ తిరిగాను. మోకాళ్ల నొప్పి, బలవంతంగా లేచి గబగబా నడిచినా, రక్తం వేగంగా తలకెక్కి మొహం వేడెక్కి కన్నుచీకట్లు కమ్మేవి. పొద్దుగూకే వేళకి జ్వరం తిరగబెట్టి మరింత ఉధృతమయింది. రాత్రి కాళరాత్రయేది తెల్లవారదా అనిపించేది. విపరీతమైన చలితో గడగడ వణుకుతూ కంబళికింద పడుకుంటే జ్వరానికి వళ్లు సలసలా కాగేది. కాస్త మగత నిద్ర పట్టగానే పీడకలలు, అద్భుతమైన విషయాలు పిచ్చి ఆలోచనలు వచ్చి అసలే జ్వరంతో వేడెక్కిన తలను మరింత బాధిస్తే, ప్రాణం పైకెగానడిపోయి పలవరింతలు. సంధిమాటలు, అర్థంపర్థంలేని విషయాలు నోటివెంట దొర్లిపోయేవి. యెంతో కాలమట్లా యాతనపడి స్మృతివచ్చి కళ్లుతెరవగా గడియారం చూడగా ఒక్క అరగంటన్నా గడవలేదని తెలిసి విసుగు నీరసమూ కలిగేది.

"ఇంకా యెప్పుడు తెల్లవారుతుం"దని వేడి దిండుమీద తల యిటూ అటూ తిప్పి పెదిమలెండిపోగా నిరాశముంచెత్తేది. తగినట్టే తగ్గి మళ్ళీ జ్వరం హెచ్చగా యాతనంతా మొదలు.

ఎట్లాగైతేనేం క్వినైన్ ప్రభావానికి జ్వరం లొంగింది. ఒళ్ళంతా చితక బొదివినట్టు నెప్పులూ. లేచి తిరగ గలిగాను. తలంతా మొద్దుబారటం. తలలో ఆలోచనలేవీ లేకుండా హాయిగా వున్నది. ఆకలి రెట్టింపైంది. రోజు రోజుకీ కోలుకోసాగాను. తేరుకున్న కొద్దీ అన్నీ సుందరంగా హాయిగా కనబడినై, అడవికిపోయి అక్కడిపాక, దానిలోని ప్రాణుల్ని చూడాలనే కోర్కె బలమైంది

ఇంకా పూర్తి బలం చేకూరలేదు. అప్పుడు ఒలెస్యా గుర్తుకు వచ్చింది ఎంత నిర్దయగా ప్రవర్తించిందని ఏడుపొచ్చేది.

10

మరో అయిదు రోజులు గడిచేపాటికి తిన్నగా ఒలెస్యా యింటికి నడవ గలిగేస్థితికి వచ్చాను. అలసటలేదు. తీరా యిల్లు దగ్గర పడేటప్పటికి గుండెదడదడా కొట్టుకోసాగింది

ఒలెస్యాను చూచి పదిహేను రోజులైంది. ఇప్పుడామె గుర్తువస్తే యేదో ప్రత్యేకాభిమానం ఆమెమీద నాకున్నట్టుతెలిసిపోయింది. ఊపిరి బిగబట్టి తలుపుతీయటానికి ప్రయత్నించాను. కళ్ళు గూడా మూసుకుంటే బావుండేట్టు అనిపించింది, తలుపు నెట్టి లోపలి కడుగు బెట్టాను.

లోపలి కడుగుబెట్టిన తరవాతేం జరిగిందీ చెప్పటం కష్టం. దీర్ఘవియోగానంతరం మొదటిసారి, తల్లీ కొడుకులు కలుసుకున్నపుడు గాని, భార్యాభర్తలు కలుసుకున్నపుడు గాని, ప్రేమికులు కలుసుకున్నపుడుగాని మాటాడుకున్న మొదటి మాటలేమిటో చెప్పటం కష్టం. అవి అతి సామాన్యమైనవై యుండవచ్చు. రికార్డు చేసివుంచి తరవాత వింటే నవ్వుగూడా వస్తుంది. కాని అవి అంతగా మనిషి నెందుకు కదిలిస్తయ్యంటే, యెందుకమిత విలువగలవిగా తోస్తయ్యంటే, అవీకు ప్రియమైన వారి నోటినుంచివచ్చినవై గనక

ఒలెస్యా నన్నుచూడగానే తెల్లబోయింది. తరవాత మనోహరమైన ఆమె మొహం మీద ఒక దాని తరవాత ఒకటి కలవరపాటు భయమూ, కనబడని కనబడీన ప్రేమ కనిపించినై, మరి కాసేటికి కొత్తవాసనల్లేతోచింది. ముసలామెయేదో మర్యాదికి పలుకరించింది గాని నేను వినిపించుకోలేదు. ఒలెస్యా కంఠస్వరం మధురంగా వినిపిస్తున్నది.

"ఇట్లా అయిపోయివారేం? బాగా తీసేశారు. జబ్బుపడ్డారా? ఏంజరిగింది చెప్పరేం?"

చాలా సేపటివరకు నేను సమాధానమివ్వలేకపోయినాను. ఒకళ్ళ చేతులొకళ్ళం పట్టుకుని యెదురుగా నుంచుని తదేకంగా చూస్తూ వుండిపోయినాం. ఆ కొద్ది క్షణాలు నా జీవితంలో మరువరాని మధురక్షణాలు. అంతకుముందుగాని ఆటు తరవాతగాని అంతస్వచ్ఛమైన ప్రేమ పరవశత నేననుభవించలేదు. ఇక ఒలెస్యా నల్లని విశాల నేత్రాలలో యేం చూశాను? తిరిగి కనిపించినందువలన పునికి వచ్చే సంతోషం, రాకుండా వుండిపోయినందుకలత, నిందాస్పదమైన వేదన, స్వచ్ఛమైన ప్రేమ, ఆ కళ్లల్లోనే నిస్పందేహమైన, సంకోచంలేని, ప్రతిఫలాపేక్షకోరని, ఆత్మసమర్పణను చూశాను.

మాన్యులికా వంక ఒకసారి చూసి ఒలెస్యాచే నిశ్శబ్దాన్ని పోగొట్టింది. కూచోమని సన్నచేసింది. ఒకరిప్రక్క నొకరు కూచున్న తరవాత ముఖ్యమైన ప్రశ్నలేసి నా అనారోగ్యమూ, ఏ మందులు తీసుకున్నదీ, ఎవరు చూచిందీ అన్నీ అడిగి తెలుసుకున్నది. వైద్యుడు నా కోసమని పట్నంనించి రెండు సార్లు వచ్చి చూచివెళ్లాడు. వైద్యుని ఊరూ, పేరూ యెత్తినప్పుడల్లా ఒలెస్యా పెదవుల మీద వెటకారంతో కూడిన నవ్వుకనిపించేది.

"మీరు జబ్బుపడ్డారని మాటమాత్రం నాకు తెలిసివుంటేనా" అని విచారంగా చూసి "నేనొక్కరోజులో ఆ జబ్బు నయంచేసేదాన్ని. రోగాన్నిగురించిఏమీతెలియనివాడు మందిస్తే మీరెట్లా నమ్మారు? నా కెందుకు కబురు చెయ్యలేదు?"

నేను తడబడుతూ చెప్పాను "అనుకోకుండా జబ్బుచేసింది చూడు, పైగా యెన్ని గుండెలతో రమ్మని కబురంపేది. నీ వేమో విచిత్రంగా ప్రవర్తించటం మొదలెట్టితివి. నీకు కోపమొచ్చిందో, నేనంటే విసుగెత్తిపోయిందో. మొహం మొత్తిందో యెట్లా తెలుస్తుంది నాకు. పోనీ ఆయిందేదో అయిపోయిందిగాని ఒలెస్యా మనిద్దరం మంటే మనిద్దరమే మాట్లాడుకోవాల్సిన విషయాలున్నై. అందాకా వస్తావా?" కంఠస్వరం తగ్గించడిగాను.

సరే నన్నట్టు ముందు కళ్ళు వాల్చేసింది. తరవాత భయం భయంగా అమ్మమ్మ వంక చూసింది. రహస్యంగా చెప్పింది. "పోదాం నాకూ మాట్లాడాలనే వుంది. కాని యిప్పుడు గాదు. కాసేపుండి."

సూర్యాస్తమయ మౌతుండగానే యింటికెళ్ళమని తొందర పెట్టింది. చెయ్యి పట్టుకుని లేవదీస్తూ "లేవండి, యింటికెళ్తురుగాని పొద్దుగూకింది. మళ్ళా చలిగాలి తాకితే జబ్బు చేసి జ్వరం తిరగబెడుతుంది" తొందర పెట్టింది.

మనుమరాలు వున్ని శాలువ పైనవేసుకుని బయలుదేరటం చూసి, మాన్యులికా ప్రశ్నించింది. "నువ్వెక్కడికే ఒలెస్యా!"

"కాస్త దూరంవరకు పంపి యిప్పుడే వస్తా"నని సమాధానం చెప్పింది ఒలెస్యా.

ఆ సమాధానంగూడా అమ్మమ్మ వంక చూస్తూ చెప్పక కిటికీ లోనించి బయటికి చూస్తూ నిర్లక్ష్యంగా చెప్పింది. ఆ కంఠస్వరంలో కానరాని విసుగుదల కనిపించింది.

"ఇంతాచెప్పి వెళ్ళటానికే నిశ్చయించు కున్నా వన్నమాట" అన్నది నొచ్చుకుంటూ.

ఒలెస్యా అమ్మమ్మ వంక చురుక్కున చూసింది.

"అవును వెళతాను. ఏమిటంటావు. దీన్ని గురించి చాలా వాదించుకున్నాంగా. నీ కెందుకసలు. ఇది నాకు సంబంధించింది. నా కర్మకు నన్ను వదిలెయ్" కసిరినట్టన్నది.

(సశేషం)

తోడూ - నీడ



— వి. కె. పిళ్లవ్

ఈ స్టంటే నీకు రక్ష!

ఈస్టంటే ఈస్టు కాదు
వెస్టంటే వెస్టు కాదు
ఈస్టంటే అభ్యుదయం
వెస్టంటే అస్తమయం
ఈస్టంటే మహా మేధ
వెస్టంటే నరకబాధ
కలభాలను గలభాలను
కలుపును, నలుపును, తెలుపును
గడ్డి వెంటుతో చేసిన
నేసిన, శార్దూలాలను
కుట్టి పుట్టుపెట్టు కంది
రీగ తుట్ట పుట్టినట్టి
ఆ తావే, ఆ తీవే ఆ మావే
ఆ మావే ఈ స్టంటే
ఈ స్టంటే ఆ మావే
మా వంటే మావు కాదు
మావు ఎంగ మావు కాదు
చక్కెర విలుకా డెక్కే
చక్కనౌ హుమాయి కాదు
ఈస్టంటే మహామావు
ఈస్టంటే మ్యావు మ్యావు
నే చెప్పే
దీ స్టంటే
ఈ స్టంటే నీకు రక్ష

—'శశవిషాణం'

"బ్రహ్మంగారి సూక్తులు"

తాంబుర వుండంగ తలగుడ్డ వుండంగ
తంతేమి చేసితే ఎలుకా!
మనపూర్వ కర్మంబు మనవెంట వుండంగ
ఎలుకేమి చేసెనా కొడకా ॥తాం॥

కాలంబు కర్మంబు కలసి రావాలంటు
కదలకా కూర్చుంటె చిలుకా!
ఈ మాయ దేహంబు అరవదా అకలని
వెంటనే లేవరా గురుడా! ॥తాం॥

తాంబుర నాదమూ తలగుడ్డ వేషమూ
ఎవ్వారి కోసమే మనసా!
సారాయి గంజాలో బ్రహ్మంబు లేదురా
సత్యంబు కానరా నరుడా ॥తాం॥

ఎన్నికలు వచ్చాయి ఈనాటి పోటుకూ
ఐదేళ్ళ ఆయుష్షు కార్మికా!
లంచాల యిస్తారు కంచాలు పెడ్తారు
మోసాలు చేస్తారు రక్షకా!
మూన్నాళ్ళ ముచ్చటని మురిసేవు మరచేవు
ముందటి వారల పోటునా! ॥తాం॥

శ్రీ పడ్లమూడి సీతారామరావు

సాహితీస్రవంతి

ఖడ్గసృష్టి - శ్రీశ్రీ కవితా దర్శనం

డాక్టర్ మాదిరాజు రంగారావు

[గత సంచిక తరువాయి]

ప్రయోగాత్మక రచనలలో అతి వాస్తవిక ప్రతీకాత్మక రచన లున్నాయి. శ్రీ శ్రీ అభ్యుదయ కవితా మహా ప్రస్థానకుడు. కాబట్టి ఎన్నో ప్రయోగాలు చేయవలసివచ్చింది. ఈ దృష్టితో వీటిని పరిశీలించవలసిఉంటుంది. 'రుబాయాత్' అన్న ఖండికలో ఇటీవలి ఇన్స్పిరేషన్‌గా వాల్ట్ విట్మన్, జోసెఫ్ స్టాలిన్, గ్రేటాగార్బో, వాల్ట్ డిస్నీ, సిగ్మండ్ ఫ్రాయిడ్ మొదలైనవారు పేర్కొనబడ్డారు. ఇదంతా ఆనాటి ముచ్చట. ఇది వ్రాసి సుమారు ఇరవై సంవత్సరాలై ఉంటుంది. ఈనాడు స్టాలిన్ పేరే చరిత్రలో కన్పించకుండా పోయే పరిస్థితి వస్తున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనే మన మూహించని మార్పులు వస్తున్నాయి. ఈ మార్పు సహజం. ఫ్రాయిడ్ సిద్ధాంతాలకూ సవరణలు వచ్చాయి. యుంగ్, ఎడ్లర్ మొదలైన మనస్తత్వవేత్తల పరిశోధనా ఫలితంగా నూతనసిద్ధాంతస్థాపనమూ జరుగుతూంది శ్రీ శ్రీ కి ఇన్స్పిరేషన్ ఇచ్చినవారు చేసిన పనులు చాలా గొప్పవే. ఈనాడు వారినధిగమించి చాలదూరం వెళ్ళాం. ముందు వెళ్ళదలచుకున్నాం కూడ. ఇప్పుడు ఇన్స్పిరేషన్‌కు స్థానం మరొకరు మరొకరు; ఆయావ్యక్తుల అభిరుచి ఆలోచనను బట్టి భేదించవచ్చు. కథకళి, కూచిపూడి నాట్యం, రష్యన్ బ్యాలెట్, తాక్, రుంబా మొదలైనవి హుషారిచ్చేవి. నిషాచేసేవి, కాబట్టి కొంతమార్పులు చేస్తూ ట్రేడ్‌మార్కు భేదాలతో అప్పుడూ ఇప్పుడూ ఒకటే. ఇన్స్పిరేషన్ అవసరమే కాని దానికి స్థానమైన కేంద్ర స్వరూపం మాత్రం ఎప్పటికప్పుడు మారుతూన్న కాలాన్నిబట్టి పురోగమనదృష్ట్యా మారుతూ ఉండాలి. లేకపోతే క్రమంగా ఒకనాటికి 'పాతరాతియుగంలోకి' జారిపోయే ప్రమాదం వుంది. ఈ దశాబ్దంలో నవ్యకవులు చాలామంది దీనిని గుర్తించారుకూడ.

అతివాస్తవికత (Surrealism); ఇది ప్రయోగదశలోనే ఉంది. ఇంతవరకూ అందరూ అంగీకరించిన వాస్తవాల నధిగమించి, సాహిత్యంలో ఉపయుక్తం కాని వస్తుసముదాయాన్ని బైటికి తీసుకరావడం, చేతన (Conscious) అవ్యక్తచేతన (unconscious) అనుభవాలు సమీకరించడం అతివాస్తవికత. దీనికి మూలం డాడా (Dada). 1966 లో ట్రిస్టన్ జారా (Triston tzara) చేయీ ఉద్యమం మొదలు పెట్టబడింది. ఇది సర్వనీతులు, అభిరుచుల ప్రమాణాలను ఛేదించడమే పరమావధిగాగల ఉద్యమం. ఈ ఉద్యమ కాలాన్ని మూడు దశలుగా విభజించారు. (1) 1920-44 అవ్యక్త చేతనను మేల్కొల్పి భావన సాధించడం మూలంగా, కళాత్మకంగా రాజకీయ దశలో నిర్మాణాత్మకమైన రూపంలో ఉన్నది. (2) ఐదేళ్ళ తరువాత 1930 ఆరంభంవరకు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యం చెందింది. (3) 1930 చివర రాజకీయాలకారణంగా మాస్కోను వీడిపోయింది. ఈ వాదం ఫ్రాన్సు పతనానంతరం జన్మభూమియైన పారిస్‌ను వదలి అమెరికాలో నివాసం ఏర్పరచుకుంది ఇప్పటికీ. దాదాపు మరుగున పడిపోయిఉన్న ఈ సిద్ధాంతానుయాయుల రచనలలోనేగాక ఇతరులు అంతే ఈ వాదాన్ని ఒప్పుకోని వారి రచనలలోనూ స్థానం కల్పించుకొన్నది. (1) క్రొత్తదనం, (2) బలమైన తిరుగుబాటుధోరణి. ఈ రెండూ ఈ సిద్ధాంతం, సాహిత్యానికి కలిగించిన ఉపకృతులు.

ప్రతీకవాదం Symbol ism - దీని పుట్టుపూర్వోత్తరాలని మతము, మంత్రశాస్త్రము మొదలుగా నేటి అపరాధ పరిశోధక నవలలవరకు తీసికొని చర్చించవచ్చు. కాని ప్రస్తుతం ఈ కవిత రెండు విధాలని చెబుతున్నాను.

(1) సూటిగా, సులభ శైలిలో నమ్ముదిత ప్రతీకలు (వస్తువులు లేదా సంకేతాలు)తో అస్పష్ట మనస్థితులు (vague mental states), లేదా అంతశ్చేతన (Sub conscious) భావాల వ్యక్తీకరణ కలది. (2) ఇది ప్రధానంగా చేతనా (Conscious) త్మకం, క్లిష్టమూ (Intricate), సంయోజనాత్మక శిల్ప (Synthetic Art) లక్షణం కలది. ఈ వాదం ముఖ్యంగా చిత్రకళలో, సంగీతంలోనూ, కొంతకాలం రాణించింది. మొదటిదానికి Verlaine అనుయాయులు; Lecardonnel, Mikhael, Rodenbach, Maeterlink, Mallarama అనుయాయులు? రెండవదానికి Gwil, Manclair; Merril, Varheeren, Rette మొదలైనవారు చెప్పుకోదగ్గవారు. శ్రీ శ్రీ రచనలు కొన్ని వీటి ప్రయోగ స్వరూపాలు.

"ఛందో బందో బస్తులన్నీ
ఛట్ ఫటమని త్రెంచి
Damnit! ఏమిట్రా? నంటే
Pray, its Poetry అందాం!

……

జీవితానికి Algebra చిహ్నాల
లాంకోటూ సాంకోట్యా తొడిగి
సాహిత్య పౌరోహిత్యం ఇస్తే
వ్రాసేవాడు Surrealism కవితా"

అని 'కొంకేవోశాలు' ముగింపులో ఆకపిత తీరిని వాక్యం చేశారు. ఇలా చేయడం, తాను ప్రయోగం చేసే మార్గం ఇది అని పాఠకులకు తెలియ జేయడం కోసమే. ఆ మధ్య గమ్మత్తుగా "హాష్, హూష్, హూష్, హోష్" కేకలు, 'కావ్, కావ్, మ్యావ్, మ్యావ్ అరవులూ, మ...ము...మ...ము... న...న...న...న... నత్తిమాటలు వీలు కల్పించుకున్నాయి.

"శ్రీనివాసరావు వ్రాస్తున్నది.
మా విషాద గీతంలో ఉన్నది" అని సందర్భం కల్పించి, స్వేచ్ఛాజీవి argument కోసం ఒప్పుకున్న ఈ వ్రాతని పానుగంటివారు ఒప్పుకోరని, తోటి మిత్రుడైన అంతరాత్మతో పలికి, వారికి సమాధానంగా మరొకరి చేత పై మాటలు పలికించబడ్డాయి. ఇలా ఒక సంఘటన కల్పన, ఈ చిన్ని గీతానికి కొంత కండపుష్టిని సంపాదించిపెట్టి ఉన్నంతలో నిండుదనం కల్పించింది. ఈ శిల్పం పాఠకుని మనస్సులో, భావార్థాన్ని యథాతథంగా ఒప్పింప జేసేటంత భ్రాంతిని కలిగించేది.

'మానిషాద... అన్న శ్లోకం వాల్మీకి రామాయణావతరణకు మూలం. ఈ శ్లోకావిర్భావానికి హేతువు క్రౌంచ పక్షి వియోగ బాధా సంతాపం, మహర్షి, పొందిన వేదనానుభూతి వాగ్రూపం చెంది, మహాకవిఅయ్యారు. ఈ వాగ్ధార వెనుక స్వచ్ఛము, పవిత్రమునైన దర్శన శక్తి ఉంది. దాని ఆగమన మహోద్ధృతి రామాయణ రచనా రూపాన్ని పర్యవసింప జేసింది. ఐతే శ్రీ శ్రీ కి పీడితులు, తాడితులు, వ్యథార్తులు, క్షుధార్తులను చూచి పొందిన వేదనకూ, వాల్మీకి వేదనకూ కొంత పోలిక ఉంది. కాని పూర్వం చెప్పిన వాల్మీకి దర్శన శక్తితో పోలిక అనవసరం. ఎవరిశక్తి వారిది.

"టాం టాం" కేవలం శబ్ద చమత్కృతి సాధించిన రచన.

నిన్ను ఇంద్రుడవనీ, చంద్రుడవనీ
ఇంద్రుని సుతుడవనీ, చంద్రుని
హితుడవనీ
ఇంద్రసుతుని హితుని మేనమామవనీ
చంద్రహితుని సుతుని బావమరదివనీ
కరి కరిభిత్, గిరిగిరిభిత్ - కబుర్లతో
కవులు పొగడడం మే విన్నాం; విన్నాం!

ఇలా ఒకే భావాన్ని పరిపరి విధాలుగా తిరుగల, మరగలవేసి చెబుతూ అర్థంలో కొంత దూరాన్వయంతో, అనుప్రాసల ఇంపుతో రచన. తెలుగులో ఎప్పుడో పాత బడిన వనితనపు మేరలు కొలవడానికి యోగ్యంగా ఉంది.

కాని నువ్వు పసుపువనీ ముసుపువనీ
ఏమీ ఎరుగవనీ, వొట్టి చేటపెయ్యవనీ
కొయ్యవనీ, గుడ్డిగవ్వ చెయ్యవనీ

……

పేదావ సాధారణ గాధలు మేంనమ్మమనీ
కష్టం కావచ్చు గాని స్పష్టంగానే మేం
అంటాం! అంటాం

ఈ గీతం ముగించినపుడు పాఠకుడు, పొందే ఆనందం, హాస్య స్ఫోరకమూ, చమత్కార జనకమూ ఐనది. రచనా క్రమం కూడ దీనికి సహాయకారి అనవచ్చు.

'Decompositions' అనిమరో ఖండిక శీర్షికలోనే రచనా పద్ధతి సూచింప బడింది. పై శీర్షిక పేరు వినగానే ఏ భాగానికాభాగం విడిపోయిన స్థితిగల రూపం స్ఫురణకు వస్తుంది. రచనలో ఏ ముక్కకు ఆ ముక్క వేరు, ఒకదానితో వేరొకటి సంబంధం కలిగివుండదు. ఎక్కడన్నా క్వాచిత్కంగా కాకతాళీయ న్యాయంగా, ఉండవచ్చు, దీని భావమేమి తిరుమలేశ!" "సశేషం బహుశా" అన్నమాటలు - ఉద్దిష్టార్థ రాహిత్యాన్ని తెలియజేసేవి.

భుజంగ ప్రయాతం - బుభుక్షాభిఘాతం,
చలంగారి పాపం, ప్రజామిత్ర కోపం
జముక్ నాథ Zamk-Buk; మిణీకొత్త
Humbul[k.]
లతాంతార్ధరాగంబు లంబాడిలంగా.

చలం నవల 'పాపం' పై ప్రజామిత్రలో విమర్శ: జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిని గురించి కవి హాస్యశీలమైన అభిప్రాయం: లతా...లం బాడి — అన్నది లంబాడిలంగాగా చమత్కరించి వ్రాయడం. కన్పిస్తుంది. కవి అంతశ్చేతనలోని, కొన్ని అనుభవాలు అనుభూతులు చిహ్నాలు యథాతథంగా, క్రమ రహితంగా వెలువడినవి వెలువడినట్లుగా చిత్రీకరింప బడిన రచన.

'మహాకవి అశ్వర్యం' వచన రూపంలో ఉంది. ఇందులో మహాకవి అశ్వర్యం మొదలైన 13 శీర్షికలున్నాయి. ఇందులోని వాక్యాలకు అన్వయం ఉంటుంది. (1) శబ్దగతంగా, అర్థగతంగా చమత్కృతి (2) ఒకభావం సూటిగా చెప్పేటపుడు ఏదో ఒక కల్పన. ఊహాచిత్రం రూపంలో ఆవిష్కృతమౌతుంది. మొదటిలక్షణానికి ఉదాహరణగా "కప్పూర నీహారం ధరించి" అన్నది కర్పూర నీహారంగా విడదీయవచ్చు. పూర్వంచెప్పిన రీతిగా చేతన. అవ్యక్తచేతన అనుభవాలు స్వీకరించి సమీకరించి వ్రాయడంలో కవి అభిప్రాయం మన ఊహకందక, కొంత తికమక పడవలసివస్తూ ఉంటుంది. ఈ దృష్టితో రెండుపక్షాలం పరిశీలించవలసి ఉంటుంది.

'పిల్లిరాసుకున్న పాలలాసు బాధతో పను న్నున్నారు. ఇది కొంత అర్థ మవ్వేది. "ఛందస్సు ఎటుతిరిగితే అటే ఒదుగుతుంది. విధానంలో వికారం, మాత్రలు మింగడం నాకు ...వాడు, అల్లికరంగవల్లిక" అంతేలు మనసంతేక్క అడగవయ్యా అర్థికశాస్త్ర పండితుణ్ణి" ఇది చాలవరకు స్పష్టంగా ఊహను పట్టి యిచ్చేది. కాకపోతే ఒక సెకండు మనస్సును నిలువరింపజేస్తుంది.

మోహం మోదం మోసం అన్న శబ్దాలలోని ఉమ్మడి అక్షరం "మో" లెక్కలలో వలె విడదీసి ప్రక్కకు రాయడం

హం
మో దం } ఇది లిపిలోనే సాధ్యం.
సం

లిపి రూపంలో చమత్కారం సాధింప బడింది. ఈ విధమైన రచన Ezra pound 'canto' లో విస్తారంగా కనబడుతుంది.

"కోతీ హూ స్వరహామై కోతీ రోరహా..." ఎవరో నవ్వుతున్నారు, ఎవరో ఏడుస్తున్నారన్నది. ప్రపంచంలోని వివిధ వ్యక్తుల భిన్న మనో దశలు, వరుసగా చిత్రించిన రచన. వారి జీవితాలను పరిపాలించే ఒక్కొక్క ముఖ్యమైన స్వభావం ప్రవర్తనకు మూలమైన మనోభూమికపై వెలుగు ప్రసరింపజేసి దానిలోని రంగులు భంగులు చూపబడ్డాయి. ఇదీ ఇందులోని విశేషం. ఇదీ వచన. రచనే. జీవిత చిత్రపరంపర అఖండమైంది. ఈ భావం "అంతజ శీము దంగదడ దండడ దండ...స్వామీ! దీని కంత మెచ్చుకు?" అని శబ్ద సహాయంతో చమత్కార స్ఫూర్తి కల్పింపబడింది. చివరకు "శిష్యా! అనంతం! అన్న మెరపువంటి మాటతో (స్పృత పరంపరల అనంతత్వ సూచనతో) సమాప్తమైంది.

'నగరంలో వృషభం' చక్కని వ్యంగ్య గర్భితమైన ప్రతీకాత్మక రచన. అభ్యుదయ భావాలకు దూరంగా, చైతన్య రహితంగా, ప్రస్తుతం దేశాన్ని పరిపాలిస్తున్నవారి నుద్దేశించి వ్రాసింది. నగరం నడివీధిలో వృషభం "గత జన్మ సంస్కృతులు, కనులరమోడ్చి నెమరవేస్తూ" కదలకుండా మెదలకుండా దారి కడ్డంగా నిలబడింది, దారికి హక్కుదారు తానే అయినట్లు. మోటారుకారు, సైకిళ్లు తమ తమ వేగాలు తగ్గించుకోక తప్పదు నాగరికత గమనాన్ని నిరోధిస్తూ ఇలా ఎంత సేపైనా సరే ఆ మొద్దు నిలబడగలదు. కాని, "ఎద్దుకు లేక పోతే బుద్ధి, మనిషికైనా ఉండొద్దా" అంటాడు కవి. "ఓటిచ్చినప్పుడే ఉండాలి బుద్ధి, అనుచుంటే నీమాట అనుభవముకొద్ది" అని సూటిగా సూత్రాలవలె చెప్పిన కాళోజీ మాట సందర్భంలో జ్ఞాపకం వస్తాయి. ఏ ప్రయత్నమూ లేకుండా చూస్తూ నిలబడిపోవడం జడలక్షణం, మనిషికి బుద్ధి అంటూ ఒక విశేష శక్తి ఉంది కాబట్టి, ఏ మాత్రం చైతన్యం ఉన్నా, ఆ స్థితిలో ఎద్దును పక్కకు నెట్టేసి ముందుకు సాగిపోవడమే చేయవలసిన తక్షణకర్తవ్యం అని ధ్వని.



'మంచి ముత్యాలసరాలు' అన్న ఖండికా ఎన్నదగిన ప్రతీకాత్మరచనే.

"ఎర్రకాలువ కప్పుకొని మా
ఇంటికొచ్చిందొక రివాల్వర్,
బాదలో బెంజైన్ సీసా
ప్రేమలో డైమన్ రాణీ'

పాతపాటలు పాడుతుంటూ, కొత్తగొంతుక నీసడిస్తూ, కూపస్తక ల్లూ కాలూ, "గోడపై రుద్రాక్ష పిల్లుల"వంటి అభ్యుదయ భావుల స్వరూపం చిత్రించిన రచన.

"ఆంధ్రపత్రిక కప్పుకొని కా
రడవి కేగిందా రివాల్వర్"

ఇందులోని గీతాలు కొన్ని, కొంతమంది వ్యక్తులను పురస్కరించుకొని, కొన్ని సంఘటనల నాశ్రయించి వ్రాసినవి. అది తెలిసినపుడు పాఠకుడు పొందే ఆనందస్వరూపమే వేరు. వాటిని కప్పిపుచ్చి లేనిపోని అర్థాలు తీసి వ్యాఖ్యానంచేస్తే, అతివ్యాప్తి దోషం పట్టి, కవి ఉద్దేశానికే భంగం వాటిల్లుతుంది. అలాంటివన్నీ కలిపి మరొక్కప్పుడు ప్రత్యేకంగా వ్రాయదగినవి.

"గిర గిర గిరాం
భ్రమరం
గిరాం భ్రమణం
భ్రమణం
భ్రమరం
భ్రమరణం
భ్రమణ భ్రమరం

భ్రమర భ్రమణం అని సాగిన 'భ్రమర గీత' అనితరమైన శబ్దగత శిల్పంగల రచన. భ్రమర పరిభ్రమణ నాదానుగుణంగా శబ్ద సార ప్రసరణ చేయాలని కవి అభిప్రాయమై ఉండవచ్చు.

"శాంతిలో అశాంతి. అశాంతిలో శాంతి అనుభవించగలవాడు శ్రీ శ్రీ కాబట్టి, ఈ శబ్ద ఘోష వెనుకనున్న 'ప్రణవ' తరంగాన్ని పట్టుకోగలడు. శాంతిని అనుభవించగలడు దానిలోనుండి అశాంతి సృష్టించగలడు. ఈ గీతం చివర కొంత ఊహాతవకాశం కల్పింప బడింది.

"నాలోపల భ్రమా భ్రమర సంచరణం
రణ ద్ర... నిస్స్వాన ప్రణవం
అది నా హృదయంలో ఘరిల్లునం,
గీతా జననం"

అంతఃకరణంలోని మా యావధి లక్షణమే భ్రమించు భ్రమరం, భ్రాంతిరూపమైన భ్రమరం. అది జీవిత సమరంలో ధ్వనింప

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ శ్రీ

—శ్రీ కాళోజీ

[శ్రీ శ్రీ వరంగల్ వచ్చిన సందర్భంలో శ్రీ కాళోజీ రచించిన గేయం.]

మనవంటివాడు సామాన్యుడు
మనవలె బ్రతికున్నవాడు

అపనిందల పాలగుచును
బ్రతికున్నవాడు వాడు

కీర్తికి గురై మెలగగ
వచ్చిన పీసుగుకాడు
నీ నా 'వంబోడు'వాడు
మనవంటివాడు సామాన్యుడు

సామాన్యుని జీవితాన్ని
'వడ్డించిన విస్తరి'గా
చూడకోర్కె వున్నవాడు
మనవంటివాడు సామాన్యుడు

శరీరాన్ని మరచినట్టి
'మహితాత్ముడు' కాడువాడు
ఆత్మ విస్మరించి బ్రతుకు
కళేబరము కూడ కాదు

ఆత్మ శరీరాల సరస
సంయోగము రాణింపగ
బ్రతికివున్న సామాన్యుడు

ఆత్మ శరీరాల జంట
అదుపుల్లో మెలగువాడు
నీ నా 'వంటోడు'వాడు
మానవుడు, సామాన్యుడు

వ్యక్తిత్వము వున్నవాడు
దాసుదెవరికి కాడు
వ్యక్తిత్వము కోరువాడు
దాసు నొకని జేసుకొనడు

మనిషికి మనసిచ్చిన వాడు
మనందరకు నచ్చినవాడు
'ఋషి అంతటివాడు' కాడు
దేవుడు కానే కాదు
మనవంటి వాడు సామాన్యుడు
అందుకె మనవాడు వాడు

కాళ్ళబడుటకు కాదు
కౌగిలికి తగినవాడు
మన మిత్రుడు సమాగతుడు
మన వూరికి: కాదు కాదు
తన వూరికె వచ్చినాడు
మానవునకు జేజేలను
గానము చేసినవాడు
'జగన్నాథ రథ చక్రాల్'
వస్తున్నాయన్నవాడు

''జనార్దనుని''; జనతా
* జనార్దనుని నేస్తగాడు
మన ఊరికి; కాదు కాదు
తన ఊరికి; వచ్చినాడు

'ఎండిన డొక్కలకు కూడు
తడిసెడి నెత్తికి గూడు
దిన మెలగప్పగ నూలు'
సామాన్యుని కోరికలు
సామాన్యుని అవసరాలు
తీరుజాడ కోరువాడు
మనవంటివాడు సామాన్యుడు

మనవలె బ్రతికున్నవాడు
వచ్చినాడు మనవూరికి
వచ్చినాడు మన శ్రీశ్రీ
అసలేశ్రీ యీ శ్రీశ్రీ
ప్రజావాణి యీ శ్రీశ్రీ
ప్రజల సిరి యీ శ్రీశ్రీ
ప్రజా క్రోధశ్రీ యీ శ్రీశ్రీ

* కాంపెల్లి జనార్దనరావు

'సోవియట్ భూమి' నెహ్రూ బహుమాన విజేత

మహాకవి శ్రీశ్రీతో

సోవియట్ భూమి సంపాదకులు మహాకవి శ్రీశ్రీ తో జరిపిన గోష్టిని శ్రీశ్రీకి ఆంధ్రదేశ వివిధ సాంస్కృతిక సంస్థలు విజయవాడలో డిసెంబరు 11 వ తేదీన సన్మానం జరుపుతున్న సందర్భంగా ప్రచురించుతున్నాం.

శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావును (శ్రీశ్రీని) కలవినప్పుడు నిజానికి నాకు మహా సంతోషమనిపించింది. ఆ దొక అపురూప సన్నివేశమే. ఆడంబరాలేవీ లేని ఈ తెలుగు కవిలోని ఆ ఉగ్రతనూ, ఆసుంటలనూ ఆ నిష్కాపట్యమే తనలో దాచుకొన్నదనిపిస్తుంది. తనే కవిత్వమైన వ్యక్తి. ఆడంబరాలూ, బాహ్యాలంకరణలూ అనావశ్యకమైనవే మరి. ఆయన మాట్లాడేతీరు, ఆ ఉత్సాహం, ఉద్రేకం ఎవరినైనా యిట్టే ఆకర్షిస్తాయి.

మొటమొదటి పద్యం మీ రెప్పుడు వ్రాసి ఉంటారని మాటల సందర్భంగా అడిగితే, ఎనిమిదో ఏటనని ఆయన చెప్పారు. అంతప్పటిబట్టే కవిత్వం చెబుతూ ఈ మహాకవి దక్షిణాది సుప్రసిద్ధ రేవుపట్నం విశాఖపట్నంలో పెరిగి పెద్దయినారు. ఆనాటి ఆయన రచనలలో ఆయనకు నచ్చిన ఉత్తమ కావ్యం, మహాప్రస్థానం (1930-40 మధ్య వ్రాయబడిన కవితా సంకలనం, 1950 లో ప్రచురణ అయింది) అన్నారు. శ్రీశ్రీ భారత స్వాతంత్ర్యావతరణానికి పూర్వపు ఈ కవితలలో కార్మిక, కర్షకులు కొనసాగించిన మహత్తర పోరాటాలు కళ్ళకు కట్టినట్లుగా చిత్రించబడ్డాయి.

శ్రీశ్రీ కి తమ కవితల్లో మరీనచ్చినది ఆయన ఎంచుకొన్నది "గర్జించు రష్యా" అన్నది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వ్రాయబడిన ఈ గీతం, ప్రజల్ని ఎంతో కదిలించివేసింది. ఉద్రూతలూగించింది. హిట్లరు సేనలు సోవియట్ భూమిమీదకురుగు పెట్టడంతోనే, సోవియట్ విమానదళం రంగంలోకి దూకి ఎదురుదెబ్బ తీసినప్పుడు శ్రీ శ్రీ దాన్ని రచించారు, 'సోవియట్ విమానదళం కార్యరంగంలోకి దూకింది' అన్న ఆనాటి వార్తా పత్రిక ప్రధాన శీర్షికే, వాస్తవానికి ఆయన దానిని వ్రాయటానికి ప్రేరణ అయినదని శ్రీ శ్రీ చెప్పారు.

కవితానువాదాల ప్రసక్తి తెచ్చినప్పుడు ఆయన, మయకోవ్‌స్కీ మహాకావ్యం 'లెనిన్'ను 1950-60 లలో అనువదించినట్లు చెప్పారు. 'శీతాకాలపు ఒక రోజు' అన్న పుష్కిన్ గీతాన్ని, ఫ్రెంచి కవి పాల్ ఎలార్డ్ సుప్రసిద్ధ కవితలనుకూడా ఈ మహాకవి తెనిగించారు.

'సోవియట్ భూమి' నెహ్రూబహుమాన సంపాదు సాహిత్య ప్రథమ బహుమతి నందుకొన్న శ్రీశ్రీ కవితా సంపుటి, 'ఖడ్గ సృష్టి' ఇందులో, శ్రీ శ్రీ కవితలతోపాటు ఆయన చేసిన అనువాదాలు కూడా ఉన్నాయి.

'ఖడ్గ సృష్టి' అన్న అందులోని ఒక కావ్యపు శీర్షికే ఆ సంపుటి పెట్టబడ్డదని, అందులో ఇంకొక కావ్యఖండిక శరత్చంద్రిక ను గురించి చెప్పినప్పుడు ఉప్పొంగి పోయ్యారు,

మొట్టమొదటి సోవియట్ స్పుత్నిక్ కక్ష్యలోకి ప్రవేశపెట్టబడినప్పుడు వ్రాసారు శ్రీశ్రీ ఆ గీతాన్ని. అందులో చంద్రమండల రహస్యాలు వెలుగుకు రాబోతున్నవని, మానవుడు చంద్రమండలం మీద అడుగుపెట్టే రోజు చేరువవుతున్నదని, ఆ చంద్రలోక నగరాలు, రోడ్లు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల గురించి ఈ ద్రష్ట మనకూ చంద్రునికి చెబుతారు, రవి కిరణం సోకని దూర దూర తీరాలను స్పృశించే చూపు ఈయనిది.

మహత్తర సాహితీ సంప్రదాయాలను కావ్యరీతులను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్న ప్రతిభాశాలి. ఛందశ్శాస్త్రాన్నీ ఆంధ్ర సాహిత్య చరిత్రలనూ తరచిచూచి కావ్యసృష్టి రహస్యాన్ని కరతలామలకం చేసుకున్నారు.

"మీకు నచ్చిన సోవియట్ కవి. మిమ్మల్ని ప్రభావితం చేసిన వారెవరు" అన్న ప్రశ్నకు, "వేరే చెప్పాలా, మాయకోవస్కీ!" అని చటుక్కున సమాధానమిచ్చారు శ్రీశ్రీ. యువ సోవియట్ కవి ఎవ్‌తుషేంకో రచనలు కూడా శ్రీశ్రీ అభిమానాన్ని చూరగొన్నాయి.

ఆయనకు ఒక కొడుకూ, ముగ్గురు కుమార్తెలు. "మా అమ్మాయిల్లో ఒక పిల్లపేరు లెనినా అంటోయ్!" అన్నారు చిరునవ్వు నవ్వుతూ శ్రీశ్రీ.

అంజలి

యస్వీ. జోగారావు

ఎవడీ
అభినవాంధ్ర జగతి
అభ్యుదయ యుగప్రగతి
కవితా ప్రస్థానములో
కలమె చలత్ ఖలీనముగ
దౌడెత్తిన
యువభావుక హృదయాశయ
జగన్నాథ రథసారథి!
ఎవడీ
భూతకాల వైతరణిన్
బాతువులగు జడబుద్ధుల
కులవృద్ధుల కురువృద్ధుల
కలమె గదా దండముగా
దట్టించిన
కృద్ధ వృకోదర ధీరుడు!
ఎవడీ
ధందన ధనమదాంధఘన
దౌర్జన్యపు టూహలపై
కలమె ఖంశపరశువుగా
దండెత్తిన
నవవిప్లవ రవభైరవ
మారాపర భార్గవుడు!
ఎవడీ
ధనికప్రజ పరపీడిత
ప్రజాహృదయ ప్రతినిధియై
కలమె విజయకాహళిగా
ధ్వజమెత్తిన ధనంజయుడు
అతడే
అభినవాంధ్ర మహాభ్యుదయ
శుభోదర్క సుకవి సభా
విభావసుడు మన శ్రీశ్రీ!
అతనికిదే
మహాభ్యుదయ సభాసమయ
సభ్యహృదయ సదాసదా
శయ మరందమయ సరోజ
నిచయాంజలి! నిత్యాంజలి!

[1955 లో జరిగిన ఆయిదవ అభ్యుదయ రచయితల మహాసభ సంచిక నుండి పునర్ముద్రితం.]

స్వీకారం

తెలుగు నాటక కవులు

రచయిత - శ్రీ శ్రీనివాస చక్రవర్తి
వెల: రు. 2-00
ప్రతులకు: జయంతి పబ్లికేషన్సు
గోపాలరెడ్డి రోడ్డు
విజయవాడ-2

* * *

నటుడు - శిల్పము

రచన - శ్రీ పాలెంరఘుపతి
వెల రు. 1-50
ప్రతులకు: శ్రీరామా అండ్ కో వరంగల్

* * *

ఏకపాత్రాభినయ

నవరస మాలిక

రచయిత: శ్రీ కొడాలి గోపాలరావు
వెల: 3.00
ప్రతులకు:
రమణశ్రీ పబ్లికేషన్స్, తెనాలి - 2.

నిరీక్షణ

ఉర్దూ: శ్రీ మగ్దూం మొహియుద్దీన్
తెలుగు: శ్రీ గజ్జెల మల్లారెడ్డి

[శాంతిని ప్రేయసిగా ఊహించి అశాంత్యనల దగ్ధమైన వసుధకు కవితా సుధ లొలికించుకుతున్న ఉర్దూ కవితకిది తెలుగుసేత]

తడి కసుల రేయెల్ల
తొలకాడుచున్నావు!
వలపు టూర్పులవోలె
వచ్చి పోతున్నావు
కలల పంటలు పండి
కామనలు ఫలియించి
నీవు వస్తావంచు
నా హృదయ ముప్పొంగె.

మేలిముసు గలవోక
లీలగా సవరించి
మోముపై ముంగురులు
గోముగా పొరాడ
వాలుచూపుల సిగ్గు
లొలికించు నిను దలచి

విరహబాధా తప్త
హృదయాంతరాళాన
ప్రణయ వీణాగాన
నిక్వాణములు సాగె
ఎండు టాకుల సవ్వ
డులలోన నీ రాక
తలపోసి నా తపః
ఫలసిద్ధిగా నెంచి
మురిసిపోయితి నేను
మరచిపోయితి మేను.

రేయెల్ల మేల్కొన్న
తారకలు నిదురించె
బద్ధకముతో ఒళ్లు
విరిచె ప్రత్యూషమ్ము
ఉదయానిలము కూత
వచ్చె నేకాకియై.
నీవు వస్తావన్న
నా యాశ లడుగంటె
నా నిద్దురను కొల్ల
గొన్న నా ప్రేయసీ!

నా అంతరాత్మలో
నాట్యమాడే చెలీ!
రా గదే నా ప్రణయ
రాజ్యాధి దేవతా!
రా గదే నీ చరణ
రాజీవముల మ్రోల
అత్మార్పణముచేసి
అమరత్వ మొందెదను

(డిసెంబరు 10 న హైదరాబాదులో శ్రీ మక్దూం సన్మానోత్సవం జరుగుతున్న సందర్భంలో)

వెలువడినది
1967 పంచాయితీరాజ్ డైరీ
విలువైనవివరములతో వెల రు. 3-00
వి. పి. పి. ద్వారా వెల రు. 4-25
100 అంతకు మించి కాపీలు ఆర్డరు చేయు డీలర్లకు 20% కమీషన్
6 అంతకు మించిన కాపీలు ఆర్డరు చేయువారికి పోస్టేజి ఉచితం
వివరములకు:
ఆఫీసు సెక్రటరీ
ఎ.పి. స్టేట్ ఛాంబర్ ఆఫ్ పంచాయత్‌రాజ్
3-6-160, హైదరగుడ, హైదరాబాద్-1

FREE ONE WATCH
4 Jewels Radium, Shock-Protected Chrome
One watch FREE with order of two watches in Single Packing. Stock Limited
Round 15 Jewels centre second Chrome or Rolledgold
WRITE IN ENGLISH
Guarantee 5 Years Postage Rs 2/- Extra
VIJAYA RAJAN WATCH CO.
P.O. BOX. No.3068, BOMBAY. 3.

నారసింహ లేహ్యం
బంగారు వంటిది. మేహము, సెగ్గ, నిస్సత్తువను హరించి బలమును, రక్త వృద్ధిని కల్గించును. 20 తు. డబ్బీ రు. 4-50.
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి, చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-75. పోస్టేజి రు. 1-30. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం.
పి.సి.వి. అండ్ కో: ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

పూర్తి ఉచితం
సొగసైన రంగులలో, అందమైన డిజైనులలో అతి తక్కువ ధరలలో కాశ్మీర్ చేనేత చీరెలను పొందండి. ఒక చీర రు. 8/-, రెండు చీరెలు రు. 15/-, 3 చీరెలు రు. 21/-. డీలక్స్ క్వాలిటీ: రు. 10/-, రెండు చీరెలు రు. 19/-, 3 చీరెలు రు. 27/-. స్పెషల్ క్వాలిటీ రు. 16/-, రెండు చీరెలు రు. 30/-, 3 చీరెలు రు. 43/-. రెండు లేదా అపైబడి చీరెలు కొన్నవారికి ఒక బ్లౌజు ముక్క. ఒక జత ఇయర్ టాప్స్ ఉచితంగా యివ్వబడతాయి. ఇంగ్లీషు అక్షరాలతో నేడే ఆర్డరు చేయండి.
THE ROYAL STORES.
(Srees Deptt. DVA)
Post Box No. 1774, DELHI-6.

అభ్యుదయ యుగ
మహాకవి శ్రీ శ్రీ
రచనలు:
1. ఖడ్గసృష్టి రు. 2-50
2. మహాప్రస్థానం 1-25
3. మూడు యాభయిలు 1-00
4. 1+1=1 మొదలైన రేడియో నాటికలు 2-00
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్ :: విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్ బజారు :: హైదరాబాదు

“శ్రీమతి”లో రవి (కాంతారావు). అతని శ్రీమతి సరోజ (శారద)

గుణవతులను గుర్తింపజేసిన శ్రీమతి

“శ్రీమతి” అయినా “పతిత” అయినా భారతీయ యువతుల హృదయనైర్మల్యంలో సమానులేనన్న అంశాన్ని కథకుడు ఆడంబర రహితమైన, అతిశయోక్తి రహితమైన, అతి సహజమయిన కథలో యిమిడ్చినాడు.

ఆయన ఇందుకై రెండు పాత్రలను తీసుకొన్నారు. అందులో ఒకరు ఒక యువకునిచే వంచింపబడిన యువతి ఆకారణంగా ఆమె ‘పతిత’. అయినా ఒకానొక సందర్భంలో ఆమెను “శ్రీమతి”గా స్వీకరించటానికి, ఆమె పతనత్వం తెలిసికూడా ఒక విద్యావంతుడు - అతని తల్లికూడా - సిద్ధమైనారు. కాని, పూర్వాపర విషయాలను గమనించి, అతనిని మోసగించిందన్న యువతి మోసకారిణి కాదని తెలిసి వివాహావకాశాన్ని త్యజించిన “సుమతి”, ఆమె.

మరొక యువతి తన ప్రియుడూ, తానూ గాంధర్వ పద్ధతిలో వివాహ మాడినందున తాను “శ్రీమతి”నే నన్న భావం కలది. యథార్థంగా ఆ యువకునిలో ఏ తప్పు లేకున్నా, స్వార్థపరులైన యితరుల కుట్ర మూలంగా ఆ యువకుడు మరొక యువతిని పెద్ద కష్టంనుండి కాపాడుకొని వివాహ మాడినట్లూ, తనను వదలినట్లూ విన్నది. ఆ తర్వాత అతడు మరణించినట్లూ విన్నది, కాని ఆమె మరొకమారు “శ్రీమతి”కా నిచ్చగించలేదు. సేవా వ్యాసంగంలో కాలం గడప నిర్ణయించుకొనింది. నిజానికి తాను అందవతి, ధనవతి. కోరితే మంచి సంబంధాలు కరువు కాకున్నా ఆమె ఒప్పుకోలేదు.

ఈ రకమైన విభిన్నావస్థలలోవున్న ఇద్దరు యువతులలో కూడ మనోనైర్మల్యద్యుతి సమానంగా వర్ధిల్లడం సంభవమని కథకుడు చెప్పదలచాడు. చెప్పాడు.

సాంఘికాలను జానపదాలకు ఆస్తి తేదాలు మూసిపోతున్న ప్రస్తుత పరిస్థితిలో ఇలా కేవల సాంఘికాంశాన్ని తీసుకొని దానిపైనే కథను నడపడం ప్రశంసనీయం. నాయకుడంటే క్షత్రియుడాలు, గుర్రపు స్వారీలు, విలన్‌ను దావగొట్టగలిగినబలం మొదలయినవన్నీ కలిగి యుండాలనుకొంటున్న నేడు ఈ కథలో నాయకునికి కథకుడు అలాంటి “ఫార్ములా లక్షణాలను” అంటగట్టలేదు. ఒకే ఒక ఫైటింగ్‌వుంది. అదికూడా నాయకునికీ, విలన్‌కూ కాదు. సందర్భం అందుకు అతికిపోయింది. అలాగే విరుద్ధ మానసిక పరిస్థితులలోకూడా “ప్రేమకలలు” వచ్చినట్లు చూప సాహసిస్తున్న నేటి పరిస్థితుల్లో ఇందులోని నాయకికి వచ్చిన కల ఎలాంటి భావనల, పరిస్థితులమధ్య వచ్చిందో చూచినప్పుడు చాల సంతృప్తి కలుగుతుంది. నాయకి విషయంలో కూడా ఒక యువతి, అందులోనూ ఒక పెద్ద యింటి యువతి, తన ప్రియునితో ఎంతవరకు సరసంగా (బహిరంగంగా) వుండదగునో అంతమట్టుకే ఆపాత్రలో చూపించడం ప్రశంసనీయం.

ఇక ప్రత్యేకంగా చెప్పవలసిన విషయం శారద నాయికా పాత్రధారిణి కావడం. అందమూ, అభినయ చాతుర్యమూ గల ఈ యువతి నిజానికి ఎప్పుడో ‘నాయకి’ కావలసినట్టిదని నేడు ‘శ్రీమతి’గా ఆమె నటన. భావప్రకటన మరొకసారి స్పష్టపరచాయి.

దీనికితోడు కీర్తిశేషులయిన డా. రాజారావుగారు ఒకచిన్నపాత్రలో అతిథినటులుగా రెండుమాటలు మాట్లాడారు. కీర్తిశేషులయిన శ్రీ కె. వి. యస్ శర్మగారు సరోజతండ్రి లక్షాధికారి పరంధామయ్య పాత్రలో కనిపించారు. ఇవికూడా ఇందలి విశేషాలు.

* * *

హైద్రాబాద్‌లో కాలేజీలో సరోజ (శారద) రవి, (కాంతారావు) సహాధ్యాయులు రవి సాహిత్యాభిరుచి కలవాడు. తల్లి అప్పుచేసి అవస్థలుపడి అతన్ని చదివిస్తూ వుంటుంది. సరోజ, పరంధామయ్య (శర్మ) గారనే లక్షాధికారికి ఏకైక పుత్రిక. రవి, సరోజల పరిచయం ప్రేమగా మారుతుంది. కోవెలలో దేవుని ఎదుటవారు భార్యాభర్తల మోదావాసని నిశ్చయించుకుంటారు పరీక్షలవగానే ఎవరి యిళ్ళకువారు చేరుకుంటారు.

సరోజ సవతితల్లి ప్రభావతి (సూర్యకళ) ఈ లోపుగా సరోజను తన తమ్ముడు శేషు (సత్యనారాయణ) కు యిచ్చి పెళ్ళి చేయటానికి ప్రయత్నిస్తుంది. సరోజ హృదయం తెలుసుకున్నతండ్రి ఆమె వివాహం రవితోనే జరగాలనే నిర్ణయం స్పష్టంగా ప్రకటిస్తాడు. దీంతో ప్రభావతి, శేషు చెప్పుతుంటాడు. శేషు అప్పటికే దుర్వ్యసనాలకు [illegible] అలవాటైనవాడు. తన నేస్తుడు వీరాంజనేయం ద్వారా రవిని సరోజను పెళ్ళిచేసుకోయినట్లు దొంగ ఉత్తరాలు ఫోటోలు సృష్టించి నమ్మిస్తాడు. రవి సరోజల మధ్య పుత్తర ప్రత్యుత్తరాలు అందకుండా మాయం చేస్తాడు. సరోజ రవిదగ్గరనుండి జవాబులేక పోవడం చూచి రవి వూరికి స్వయంగా బయలుదేరుతుంది. శేషు, తన ప్లాను ప్రకారం ఏకాంబరం రవిని తల్లిని పూసిదాటించి సరోజతో కూడా రవికి మరొకరితో పెళ్ళయినట్లు నమ్మిస్తాడు. సరోజ పెళ్ళి విషయంలో తానూహించిన మార్పు లేకపోవటం చూచి, రవి చనిపోయినట్లు పత్రికల్లో ప్రకటన వేయిస్తాడు. ఈ మంత్రాంగం కూడా పారకపోగా విరక్తి వైరాగ్యంతో తండ్రిని ఒప్పించి రవిపేర ఒక అనాథశరణాలయం నడుపుతూవుంటుంది సరోజ.

ఒక రోజున వెంకట్ ఆత్మహత్య చేసుకోబోతున్న పద్మ వాసంతి అనే అమ్మాయిని కాపాడి రక్షిస్తాడు. ఆమె అతని నాటక కంపెనీలోనే వుండిపోతుంది

సరోజ మరొకర్ని పెళ్ళిచేసుకుందని రవి, మతి భ్రమణంతో తిరుగుతూ వుంటాడు. తల్లి నానా అవస్థలూ పడుతూ అతన్ని చూచుకుంటూ వుంటుంది. వెంకట్ బృందానికి రవి కనిపిస్తాడు. చచ్చిపోయాడనుకున్న మిత్రుడు ఈ స్థితిలో వుండటం చూచి అతన్ని మామూలు స్థితికి తీసుకురావటానికి వెంకట్ పద్మసాయం కోరతాడు. పద్మ అంగీకరించి తన ఓర్పు నేర్పు రూపు వినియోగించి అతన్ని ఆరోగ్యవంతుణ్ణి చేయడమే గాక అతని సాహిత్యాభిలాషను రేకెత్తించుతుంది.

నిర్మాణం: శ్రీ నిలయం పిక్చర్సు
సమర్పణ: ఎస్. వి. నాగిరెడ్డి
కథ: వి. ఎస్. రాయుడు
కథనం: దర్శకత్వం విజయారెడ్డి
మాటలు: వీటూరి
పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, వీటూరి
సంగీతం: నిత్యానందం
నృత్యం: చిన్ని-సంపత్
ఛాయ: వరదరాజన్, శ్రీకాంత్
కళ: రంగా
కూర్పు: వి. జగదీశ్
విడుదల: వాణీఫిలింస్

నేపథ్యగానం: ఘంటసాల, పిఠాపురం, సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి. జానకి, స్వర్ణలత, మాధవపెద్ది.

నటీనటులు: శారద, కాంతారావు వాసంతి వి. ఏ. చలం, గీతాంజలి, సత్యనారాయణ, రామన్న పంతులు, అల్లురామలింగయ్య, మీనాకుమారి, నిర్మల, బాలకృష్ణ, సూర్యకళ, పేకేటి, కీర్తిశేషులురాజారావు. కె.వి.యస్.శర్మ

రవి తల్లికి పద్మమీద అభిమానం వస్తుంది. ఆమె పద్మను రవికి వివాహం చేయాలని ముహూర్తం నిశ్చయిస్తుంది కాని వెంకట్ మూలంగా సరోజ అదే సమయానికి అక్కడకు చేరింది పూర్వాపరాలన్నీ తెలుసుకొన్న పద్మకు రవి “శ్రీమతి” స్థానాన్ని సరోజకిచ్చి తాను తప్పుకొంటుంది.

* * *

ముఖ్యపాత్రలు సరోజా పద్మలుగా శారదా వాసంతులు ప్రతిభావంతంగా, ప్రశంసనీయంగా నటించారు. విలాస సన్నివేశాలలోను విషాద సన్నివేశాలలోను శారద భావప్రకటన, అభినయం అనుభవంగల నాయికలకు ఏ మాత్రం తీసిపోలేదు.

నిత్యానంద్ సంగీత దర్శకత్వంతో పాటలు సంగీత విద్వత్వంతమైనవి కాకున్నా శ్రవణసుఖదంగానే వున్నాయి. మాటలుబాగున్నాయి. హాస్యంలో ప్రతిఅంశం చక్కగా నవ్వించింది. ప్రత్యేకంగా రామలింగయ్య తన గోదావరి యాసతో మరీ ఎక్కువగా నవ్వించారు. అయితే హాస్యంలో ఎక్కడా “అతి” “అసహ్యం” లేవు ఛాయాగ్రహణంలో మాత్రం అంత పసితనం లేదన్న మాట నిజమే. దానికితోడు “మెటీరియల్ డిఫెక్టువల్ల కాబోలు అక్కడక్కడ పాతప్రింట్‌లా వెలుగు నీడలు తేలోవంతంగా లేవు, సెట్టింగులు కూడా అంత భారీవికావు

రవిగా కాంతారావు, పరంధామయ్యగా కె.వి.ఎస్. శర్మ, ఆయన రెండవభార్యగా సూర్యకళ, శేషుగా సత్యనారాయణ, వెంకట్‌గా చలం, అతని ప్రియురాలు “పాప”గా మీనాకుమారి ఏకాంబరంగా రామన్నపంతులు రవి తల్లిగా నిర్మల తమతమ పాత్రలను సమర్థవంతంగా నటించారు. “గయ్యాళి పిన్ని”గా “సూర్యకాంతం మార్కు” నటనకు అలవాటుపడిన మనకు సూర్యకళ, మరీ అంత ఇదినా గాక, వున్నంతలో తన శైలిలో నటించటాన్ని కూడా ప్రత్యేకంగా చెప్పాలి.

“శ్రీమతి”లో పద్మగా వాసంతి

పాటలలో అణుశక్తి దుర్వినియోగంపై శ్రీశ్రీ రచించిన మొదటిపాట అర్థవంతంగా వుంది. ఆలాగే రవి - సరోజలు పాడిన “మ్రోగింది గుడిలోని గంట” “కోరికల కుటీరములో” పాటలు (ఆరుద్ర రచనలు) ఘంటసాల, సుశీలల గాత్రంలో హాయిగా వినిపించాయి.

ఏ విషయమూ అతికాకుండా, ముఖ్యంగా కథకుని అభిమతానుసారం శ్రీమతి పతితల హృదయాలలో సమాన లక్షణం చూపించడంలో దర్శకుని శ్రమ, కృషి స్పష్టం. ఈ కుటుంబగాథ, ఆలోచనాపరులకు పరిశ్రమను పరితుష్టిని ఇవ్వగలదు. ముఖ్యంగా స్త్రీలను ఈ చిత్రం హెచ్చుగా ఆకర్షించగలదు.

— యశోధర

సినిమా

అతిత్వరలో “రంగులరాట్నం”

వాహినీ పతాకం క్రింద ప్రజారంజకంగా నిర్మింపబడుతోన్న “రంగులరాట్నం” సాంఘిక చిత్రాన్ని అతిత్వరలోనే విజయా డిస్ట్రిబ్యూటర్స్‌వారు ఆంధ్రదేశ మంతటా విడుదల చేయటకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ బి. యన్. రెడ్డిగారి దర్శకత్వంతో రూపొందుతున్న ఈ చిత్రంలో అంజలీదేవి. సుకన్య. నిరజ. వాణిశ్రీ. పుష్పవల్లి, రామ్మోహన్, చంద్రమోహన్, రమణారెడ్డి, వి. శివరామ్, విజయశ్రీ-ప్రభృతులు మున్నగు తారాగణమంతా నటిస్తున్నారు. కథ: పాలగుమ్మి పద్మరాజు. మాటలు: డి. వి. నరసరాజు, సంగీతం; యస్. రాజేశ్వరరావు, పాటలు: సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు, ఆంధ్ర ప్రజానీకానికి ఈచిత్రం ఒక కానుకనే చెప్పవచ్చునట.

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ సాంఘికం “పిన్ని”

మనిషి నీతి నిజాయితీల నిగ్గు తేల్చగలిగిన శక్తి ఒక్క పేదరికంలోనేవుంది. డబ్బుగల మహారాజుల దర్పం ప్రపంచాన్ని ప్రలోభంలో ముంచి మంచి చెడుల తారతమ్యాల్ని గ్రహించనియ్యదు. మానవత, త్యాగశీలత-సామాన్య విషయాలు గావు.

సంసారంలోని సాధకబాధకాలాలోచించి తన తల్లి తండ్రీ పడే వేదనను చూడలేక ఓ వయస్సు ముదిరినవానికి ఇల్లాలై పోయింది ఓ చిన్నారి. మూడు ముళ్ళూ పడిన ఆ అమ్మాయి అతనికి ‘ఇల్లాలు.’ ఆ యింటి పిల్లలకు ‘తల్లి’ కావలసివచ్చింది. తన తమ్ముడు చదవాలి, పెద్ద డాక్టరు కావాలి, అతనివలన తన పుట్టింటి వారంతా సుఖించగలగాలి అదీ ఆమె ధ్యేయం. అందుకే తను మనసిచ్చిన వానినిగూడా కాదనుకొని తన్ను తాను త్యాగంచేసుకుని యీ యింటి యిల్లాలై వచ్చింది. పిల్లలంతా ‘పిన్నీ పిన్నీ’ అంటూ తన్నొక్కక్షణం వదలరు. వయస్సు ముదిరినా వలపు విరగని భర్త తన కొంగు వదలడు. పుట్టిన యిల్లు. మెట్టిన యిల్లు రెండూరెండు విభిన్నదృశ్యాలు, లేనివారు కావడంలో అంతరాలలో భేదం. అంతస్తులలో భేదం! అందుకే ఆమెకా భేదం!! చిత్రాతిచిత్రమైన సమస్యలతో సతమతమైపోయే ఆ రెండు ఇళ్లను చివరకు ఒకటి చేసుకోగలిగింది. యీ ‘పిన్ని,’ ప్రతిఇంటి కథ.. ప్రతి కుటుంబపు గాథ. యీ ‘పిన్ని’!

సంక్రాంతి కానుకగా ఆంధ్ర ప్రేక్షకులకు శ్రీకాంత్ ప్రొడక్షన్సువారు సమర్పించుతున్న సాంఘికచిత్రం ‘పిన్ని’. ఈ చిత్రంలో కాంతారావు, రేలంగి, శోభన్‌బాబు, రమణారెడ్డి, అల్లురామలింగయ్య, చలం, రాజబాబు, దేవిక, సూర్యకాంతం, విజయనిర్మల నటిస్తున్నారు. పినిశెట్టి సంభాషణలు వ్రాశారు. టి. వి. రాజు సంగీతం కూర్చారు. ఆరుద్ర, కొసరాజు పాటలు వ్రాశారు. కెమేరా జెమినీ ఎల్లప్ప, దర్శకుడు: బి. ఏ. సుబ్బారావు.

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ జానపద చిత్రంలో ఎల్. విజయలక్ష్మి.

గౌతమి పిక్చర్సువారి ప్రథమ చిత్రం

ఎన్. టి. రామారావు, సావిత్రి, అంజలీదేవి, పద్మనాభం గీతాంజలి, ముక్కామల, మిక్కిలినేని, సత్యనారాయణ, రావి కొండలరావు ప్రభృతులు నటిస్తున్న గౌతమి పిక్చర్స్ వారి “ప్రొడక్షన్ నెం 1” సాంఘిక చిత్రం యిప్పటికి 10 రీళ్ళకు పైగా చిత్రీకరింపబడింది. సి. నారాయణరెడ్డి, కొసరాజు వ్రాసిన 6 పాటలను శ్రీ ఘంటసాల సమకూర్చిన కమ్మని సంగీతంతో యిప్పటికి రికార్డు చేయబడి పిక్చరైజ్ చేయబడింది.

విజయా కంబైన్స్ స్టూడియోలో అతి వేగంగా నిర్మించబడుతోన్న ఈ చిత్రానికి దర్శకుడు: శ్రీ దాదామిరాసీ. మాటలు: డి.వి. నరసరాజు, ఛాయ: జాగీర్దార్, కూర్పు: కందస్వామి: నిర్మాత: శ్రీ నరా రామబ్రహ్మం. 1967 జనవరి మాసంలో - గౌతమి డిస్ట్రిబ్యూటర్స్‌వారు ఆంధ్రలోనూ, విజయావారు సిడెడ్ ప్రాంతాలలోనూ, నేషనల్ ఆర్టు పిక్చర్స్‌వారు నైజాం ప్రదేశాలల్లోనూ ఈ చిత్రాన్ని విడుదలచేస్తారు.

“గోపాలుడు - భూపాలుడు”

శ్రీ ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయంతో గౌరీ ప్రొడక్షన్స్‌వారు భారీ ఎత్తున సర్వజనాకర్షణీయంగా నిర్మించుచున్న “గోపాలుడు - భూపాలుడు” షూటింగ్ డిసెంబరు 15 న ముగుస్తుంది. యీ నెలాఖరులోగా చివరి మెరుగులుదిద్దుకొని జనవరిలో విడుదలకు సిద్ధమౌతుంది, సంక్రాంతికి విడుదల చేయాలని నిర్మాతల సంకల్పం.

రెండు విభిన్న మనఃప్రవృత్తులుగల పాత్రలను ఎన్. టి. రామారావు నిర్వహించారు. వారితో పాటు జయలలిత, రాజశ్రీ, ఎస్. వరలక్ష్మి, వాణిశ్రీ, హేమలత, రాజనాల, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, జగ్గారావు, సిహెచ్. కృష్ణమూర్తి ప్రభృతులు యీ చిత్రంలోని తదితర భూమికలను పోషించారు. మాటలు - పాలగుమ్మి పద్మరాజు, పాటలు సి. నారాయణ రెడ్డి, ఆరుద్ర, సంగీతం కోదండపాణి. ఛాయాగ్రహణం - వేణు. నృత్యాలు: చోప్రా, కళ: పి. ఎస్. మీనన్, కూర్పు: కె. యస్. ఆర్. దాస్, దర్శకత్వం: జి. విశ్వనాథం. నిర్వహణ: యస్. భావనారాయణ విడుదల: పూర్ణా. ఇటీవలే యీ చిత్రానికిగాను దాదాపు యాభై వేల రూపాయల ఖర్చుతో సిటెడల్ స్టుడియో ఆవరణలో వేసిన సెట్టులో జలక్రీడదృశ్యాలు, పతాక సన్నివేశాలు చిత్రీకరింపబడ్డాయి.

‘డాకూ మంగళ్‌సింగ్’లో ముంతాజ్

విజయవాడ శ్రీ విజయాలో ‘వీరఘటోత్కచ’

విజయవాడ శ్రీ విజయా టాకీస్ లో హోమీవాడియా వారి ‘వీరఘటోత్కచ’ (తెలుగు) చిత్రం 11 వ తేదీ ఆదివారం ఉదయం 9-30 గంటలకు బాలలకు ప్రత్యేకంగా ప్రదర్శింపబడుతుంది. రేట్లు 0-43 0-20

వాహినీవారి ‘రంగుల రాట్నం’ లో రమణారెడ్డి, రామమోహన్, అంజలీదేవి.

ఆంధ్రసాహిత్యం

(8 వ పేజీ తరువాయి)

వెంకటకవి మరొక ఉద్దండుడు. కవిత్వాన్ని రసాయన ప్రక్రియలకు సమం చేసినవాడు. విజయవిలాసం గురించి తాపీవారి ప్రసంగం విన్నవారెవరూ దాన్ని జన్మలో మరువలేరు. ఇదే మరోదేశంలో అయితే, తాపీవారిచేత ఊరూరా విజయవిలాసం మీద ఉపన్యాసాలిప్పించి టిక్కెట్లు పెట్టి విని ఉందురు, ఆ తరవాత పుస్తకం అచ్చేసి లక్షలకొద్దీ కాపీలు అమ్మి ఉందురు.

“చేమకూరవారు” గొప్ప కవేకాక చాలా గడుసుపిండం. మాటల గారడీల మాట అటుంచి మన స్వత్వాన్ని మంచి నవలా కారుడిలాగా చిత్రించగలవాడు. ఆరుద్రగారిచ్చిన (పేజీ 117) ఒక ఉదాహరణే తీసుకోండి. మునివేషంలో ఉన్న అర్జునుణ్ని సుభద్ర యాదాలాపంగా అడిగినట్టు “మీకెక్కడైనా అర్జునుడు తగిలాడా?” అని అడగాలి లోపల తహ తహ ఉన్నది.

కాని సుభద్ర దాన్ని ఎవరో మునికి ఎలా తెలియనిస్తుంది? మాటవరసగా అడిగినట్టు ధ్వనించటానికి కవి ఆమెచేత “మీరందందు నరుగనరు గానరుగా” అనిపిస్తాడు.

“[illegible] రచియించిరేని సమకాలము వారలు మెచ్చరే కదా” అని వెంకట కవి అన్నదానిమీద ఆరుద్రగారు “కీర్తి రాక ముందు ప్రతి ప్రథమ శ్రేణీ రచయితా ఇలా కుమిలిపోక తప్పదు కాబోలు” అంటున్నారు. అనవాయితీకి భిన్నంగా వెళ్ళటం ప్రథమ శ్రేణి రచయిత లక్షణం. అందుచేత అతడికి కీర్తి వెంటనే రాదు. చిరకాలం దక్కివుండే కీర్తి కాస్త ఆలస్యంగా రావటమే మంచిదేమో. విజయవిలాసాన్ని అంకితం పుచ్చుకున్న రఘునాథుడంతటివాడే వెంకట కవిని, “ఒకటగావన్నిటను ప్రయోజకుడ వీవు” అన్నాడు. మంచి సర్టిఫికేటు.

చిత్రమేమంటే ఈ చేమకూరకవి రాజాదరణ పొందినా, రాజభక్తి గలవాడే అయినా రాజుల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని, అవసరం కలిగినప్పుడు వాళ్ళను తూర్పార బట్టినవాడే.

పుష్పగిరి తిమ్మన్న మరొక తెలుసుకోదగిన వ్యక్తి. ఆయన స్వయంప్రతిభ గలవాడేగాక, కొందరు ప్రసిద్ధులైనవారిపైన తన ప్రభావాన్ని వరపాడుకూడా. అంటే తన కాలపు కవులకు అనేకమందికి గురుపీఠం లాంటివాడు. ఇటువంటివాళ్ళకు సాహిత్య చరిత్రలో ఎప్పుడూ పెద్ద పీట వెయ్యాలి. ఈ విషయంలో ఆరుద్రగారు ఏమీ లోపం చెయ్యలేదు. ఈ సంపుటంలో అయిపోవంతు పుష్పగిరి తిమ్మన్నకూ, ఆయన మిత్రబృందానికి కేటాయించబడింది.

చక్కనిశైలీ. రచనా శిల్పమూ, నిగూఢమైన సమన్వయమూ కరతలామలకమైన ఈ కవి ఆంజనేయ భక్తుడు. “సమీరకుమార విజయం” అనే ఆంజనేయ చరిత్ర వ్రాశాడు. పోతన్నగారి లాగే “రామనరేంద్రుదట్టి ప్రభురత్నము శాశ్వతకీర్తిగా నేమిటికి నరాధముల కిత్తురొ కావ్యము లీ కవుల్ ?” అని ప్రశ్నించుకున్నాడు. ప్రశ్నించుకోవటమే కాదు. తన జీవితాంతందాకా రాజాదరణను తోసిరాజని, దుర్భరమైన దారిద్ర్యానికి కూడా గురిఅయి, అప్పులపాలై వాటి బాధపడలేక ఇతర కవులకు “ఘోస్టు”గా పనిచేశాడా అన్న సంశయానికి కూడా ఆస్కారం కలిగించాడు. ఉత్తర రామాయణం రాసి ప్రసిద్ధిలోకి వచ్చిన కంకటి పాపరాజునే పండితులు శంకించారు ఈ శంక నిరాధారమైనదే కావచ్చు. కాని ఆరుద్రగారు చూపినట్టు (157-8 పేజీలు) కంకటి పాపరాజు పద్యాలు పుష్పగిరి వారి వాసనలు కొట్టుతున్నమాట నిజం.

ఈ సంపుటంలో మనకు తగిలే మిగతా కవులలో రామరాజీయం రచించిన అందుగుల వెంకయ్య ఒకడు రామరాజీయం చరిత్ర గ్రంథం. మన సాహిత్యం తిరిగిన సుడిగుండంలో వాస్తవ చరిత్రలకు స్థానం లేకపోయిందనుకోవాలి. మనని ఏలినముసల్మాను పాదుషాలు చరిత్రలు రాయించారు. బాబరు కూడా రాసుకున్నాడు. కాని మనవాళ్లు ముసల్మానులను చూచి చరిత్రలు రాయించుకోవటం జరిగింది. అయితే రామరాజీయం రాసిన వెంకయ్యగారు తాను రాస్తున్నది అరవీటిరాజుల వంశ చరిత్రే అయినా, సంప్రదాయం చెడకుండా వారి మూలపురుషుడు చంద్రుడితో కథ ఎత్తుకున్నాడు! అయితే ఇందులో కొన్ని తెలియదగిన చారిత్రక విషయాలున్నాయట. చరిత్ర కదా అని మరీ నీరసంగా రాయకుండా వెంకయ్యగారిందులో బంధకవిత్వమూ, చిత్ర కవిత్వమూ, ఎవరూ వాడని కొన్ని మారుమూల వృత్తాలూ అవీ ప్రయోగించారు.

అందుగుల వెంకయ్య అడుగు జాడలలో కుమార ధూర్జటి అనే “ప్రాడిజీ” కృష్ణరాయ విజయం రాశాడు. ధూర్జటి వంశంలో పుట్టిన ఈ కవి కుమారుడి అసలుపేరు వెంకటయ్య. అయితే కృష్ణరాయ విజయం చరిత్ర గ్రంథంగా చెప్పుకోదగినదికాదట. ఈ కుమార ధూర్జటే “ఇందుమతీ పరిణయం” ఇంకా రసవత్తరంగా రాశాడట. ఇతని కొడుకూ, మనుమడూకూడా కవులే.

ఈ సంపుటంలో మరొక గట్టివాడు ఏనుగు లక్ష్మణకవి. భర్తృహరి సుభాషితాలకు ఈయన రాసిన అనువాద పద్యాలను తెలుగువాళ్ళు ఈనాటికీ ఆదరిస్తారు. భర్తృహరి శ్లోకాలను ఉదహరించనివాళ్ళు లక్ష్మణకవి పద్యాలను ఉదహరిస్తారు.

ఇప్పటికి సమగ్ర ఆంధ్ర సాహిత్యం 16 వ శతాబ్ది చివరికి చేరుకున్నది. వచ్చే సంపుటంలో ఇది మరొక ముక్కాలు శతాబ్దం ముందుకు జరుగుతుంది. అది శీఘ్రంగానే బయటపడుతుందని ఆశించువాం.

ప్యార్ మొహబ్బత్

అలంకార్ చిత్రవారు సైరాబాను, దేవానంద్. ప్రేమనాథ్, శశికళ, దుర్గాఖోటే డేవిడ్, ఆసిత్‌సేన్ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, మురాద్ [illegible] మున్నగువారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం ప్యార్‌మొహబ్బత్ ఈనెల 16 న విడుదల అవుతున్నది.

శ్రీశ్రీ కవితాదర్శనం

(5 వ పేజీ తరువాయి)

వాద్యం. అది, సృష్టి ఆవిర్భూతికి మూలమైన ప్రణవం. ‘భ్రమా భ్రమరం’, ‘రణత్ ప్రణవం’, ‘రుధిర జ్వాలనం’, ‘గీతాజననం’; కవితావిర్భావానికి మూలమైన వివిధ మనో దశలను సూచించేవి. ఒక విధంగా అభేదాద్వవసాయమూ ఊహించజేసేవి. బహిర్ముఖీనమైన (Extrovert), ఇతని సృష్టి అంతర్ముఖీనం (Introvert) గా వేళ్ళు పాదుకుని ఉంది.

శ్రీశ్రీ అంతరాత్మ (Super Ego) లో తెలియకుండా, అంతశ్చేతన దశలో (sub consious level) లో అస్పష్టంగా సుషుప్తిలో ఉన్న అజ్ఞాతస్మృతులు, నిరాకృత వాంఛలు Jung చెప్పిన Archetypes, ఈ రూపంలో ప్రకటితమై ఉండవచ్చు. ఇలా ఎందుకు చెపుతున్నానంటే, స్వప్నాలలో, ఒక్కొక్కప్పుడు స్వప్నతుల్యమైన మనస్థితిలో బహు పురాతన భావాలు (Old concepts) మేధాచిత్రాల (Mental Images) రూపంలో అవి వ్యక్తం కావడం మనస్తత్వ శాస్త్రం సమ్మతమైందే.

‘మాటలమూట’ అతివాస్తవిక రచనలలో చెప్పుకోదగింది, ఇందులోని కల్పన. ఊహా ప్రతిబింబాలు (Images) కలది. భావన చేతనా ప్రధానంగా, అంతశ్చేతనా స్పృష్టంగా సాగింది. ఇలాంటివి స్వయంగా చదివేప్పుడు వినేప్పుడు పొందే అనుభూతి మాటల్లో చెబితే ఉండదు. స్థూలంగా కవి మనోభావం, అంతర్యం. ఇది

ఈ కవి భాషను మూటకట్టి, బుజాన వేసికొని వెంట విశ్వాసంగల కుక్కతో బయలుదేరతాడు. దారిలో అడ్డంకులు కలిగాయి. వాటి నధిగమించి యాత్ర సాగించాడు. ఇంతలో విశ్వనాథ వేషం వేసుకొని నన్నయభట్టు కన్పించాడు, అతడు మూట విప్పమన్నాడు. ఇతడాయనను వేషం విప్పమన్నాడు. వీలులేదని అతడు ఇతడు హోరాహోరీగా పోరాడుతుంటూ ఉండగా రుక్మిణీనాథశాస్త్రి రుక్మిణీనాథశాస్త్రి వేషంలో వచ్చాడు. ఆ మూటలో ఏముందో తెలిపాడు. అవి శ్రీశ్రీ అన్న రెండక్షరాలు. కవి సాహిత్యయాత్రలో పూర్వమార్గం వదలి అభ్యుదయమార్గానికి రావడం ఈ లోపల వెనుకకు ఈడ్చే ఆకర్షణలు, యత్నాలు, వాటిని ధిక్కరించి, అధిగమించి ప్రశ్నలతో ప్రయాణం సాగిస్తూ ముందుకు పోవడం - పై సంఘటన జరిగి శ్రీశ్రీ వ్యక్తిత్వం వ్యంజితమైంది.

ఆ మూట భావసంపుటిని, కుక్క మనస్సును తెలిపేవి. అంటే ప్రతీకలు: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి అతని వేషంలోనే కన్పించడంలో-ఆయన ఎవరి వ్యక్తిత్వాన్ని ధరించి శ్రీశ్రీని చూడలేదని. స్వీయమైన అనుభూతి ప్రధానంగా చూచాడు కాబట్టి ముందుగా శ్రీశ్రీ నిజస్వరూపం కన్పించిందని అర్థం. అతడు“సహృదయ” స్థానీయుడు శ్రీశ్రీకే ఆయన తన రహస్యం చెప్పడం ఆశ్చర్యం వేసింది,

ప్రాస్తావికంగా ఇక్కడ ఒక విషయం— రుక్మిణీనాథశాస్త్రి ఒక ఉదయం చెలం వద్దకువచ్చి ‘ఇదేమిటి; ఈ మూలస్త్రీలకోసం ఇల్లా మూలుగుతున్నారు! శ్రీశ్రీ పద్యాలవేగంతో పాత దుమారమంతా [illegible] వుంటే హృదయాలమీది పెంకులు పగిలిపోతున్నాయి. ఇట్లా రండి, రోడ్డు మీదికి” అని అన్నట్లు మహాప్రస్థానానికి చెలం వ్రాసిన పీఠికలో వుంది. అప్పటివరకూ (1940) “శ్రీశ్రీ కవిత్వాన్ని ఎరగడు” చెలం.

శ్రీశ్రీ క్రొత్తను అన్వేషించే తత్వాన్ని తెలియజేసే అంశాలివి.

ఈ ప్రయోగాత్మక రచనలన్నిటిలోను ఏదోఒక విధంగా క్రొత్తదనం కోసం అన్వేషణ. ఇది నిలబడటం కోసం పూర్వ సంప్రదాయాలపై ఒక్కొక్కప్పుడు బలమైన తిరుగుబాటు ధోరణి కన్పిస్తుంది. ఈ అన్వేషణలో మహోన్నత సృష్టి జరుగవచ్చు. ఒక్కొక్కప్పుడు వికార రూపాలు అవిర్భవించవచ్చు. శాస్త్రీయంగా ఆలోచిస్తే ప్రయోగాలుజరగడమే మంచిది. ఫలితాలు మంచివైతే ముందు తరాలవారు స్వీకరిస్తారు. లేకపోతే వదిలేస్తారు ఏవో కొన్ని రచనలు తాముకొన్న ప్రమాణంలో లేవని, కేవలం చమత్కార జనకాలనీ ప్రయోగపద్ధతినే కాదనడం మంచిదికాదు. విజ్ఞత, వివేచన ఉన్నంతవరకు ఏది ఏ రూపంలో విరచుకపడ్డా ఏమీ అవదు. ఎవరెన్నిచెప్పినా కాలం పెట్టే ఒరపిడి తప్పదు, కాని ఆ కాలానికున్న విలువల రూపాన్నిబట్టి దీన్ని అంగీకరించడం, అంగీకరించక పోవడమనేది ఉంటుందని తెలియజేస్తున్నాను,

ఇందులోని రచనలు చాలభాగం ఛందోరహితమైనవే. కొన్ని సవసత్వంశయం, సామాన్యుని కాపున, మున్నుడి మొదలైనవి మాత్రాఛందంలో రచనలు, ‘అతివాస్తవికుల ప్రవేశం’ అన్న పద్యాలూ ఉన్నాయి. అభ్యుదయిక భావాలు, పద్యంలో పెడితే ఏలా ఉంటుందో చూడాలనీ, సరదాగా వ్రాసి. ‘అతివాస్తవిక’ ధోరణీ ప్రయోగం చేసినట్లు కన్పిస్తుంది.

ఈ సంపుటి తెలుగు ‘వాడి’కి అంకితం. ఇంకా తెలుగు జాతిలో ‘వాడి’ ఉందనే కవి విశ్వాసం, ఈ విశ్వాసంతో అవతరింప జేసిన ‘ఖడ్గసృష్టి’ ప్రతివ్యక్తిని చైతన్య శిఖరంగా రూపొందించాలనేదే కవిలక్ష్యం.

ఖడ్గసృష్టి మహాప్రస్థానం తరువాత శ్రీశ్రీ చైతన్య శీలమైన నవ్యసృష్టి. ఇది ఈతని అభ్యుదయికమైన మహావ్యక్తిత్వాన్ని ప్రకాశవంతం చేసేదిగనే భావిస్తాను.

(సమాప్తం)

గ్రంథ సమీక్ష

‘ఆంధ్ర స్టీల్’

ఆంగ్ల రచన:
శ్రీ ఆర్. పి. రావు

వెల: రు. 8.00
ప్రచురణ: రచయిత
3-5-272 విఠల్‌బాయి వీధి. నారాయణగూడ.
హైద్రాబాద్ - 29

ఖనిజసంపదలో బీహారు తరువాత దేశంలో రెండవ స్థానం అలంకరించుచుంది ఆంధ్రప్రదేశ్, అయితేనేం? పరిశ్రమలలో మాత్రం అట్టడుగునపడివుంది.' మూడు ప్రణాళికలలోను ఆంధ్రకు ఈ విషయంలో న్యాయం జరగలేదు.

ఎట్టకేలకు విశాఖపట్నం ఉక్కు కర్మాగారం నిర్మాణానికి అన్ని విధాల అనువైన స్థలమని ఆంగ్లో అమెరికన్ కన్సార్టియమ్ సిఫారసు చేసింది. ఇప్పుడైనా ఆంధ్రకు తగున్యాయం జరుగుతుందనుకుంటే నేడు ఏమి జరిగిందో మనందరకు తెలుసు. ఒక మహోద్యమం - 32 మంది ఆత్మబలిదానం ఆయినా కేంద్రం మొండిపట్టు ఇత్యాది...

హిందూస్థాన్ టైమ్స్, టైమ్స్ ఆఫ్ ఇండియా హైద్రాబాద్ విలేకరి శ్రీ ఆర్. పి. రావు ఈ అదనులో “ఆంధ్రస్టీల్” అన్న 130 పేజీల తమ ఆంగ్ల రచన ద్వారా స్వరాష్ట్రంలోని విద్యాధికులకు ఇతర రాష్ట్రాలలోని వారికి ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్ర ప్రజలకోర్కె ఎంత సహేతుకమైనదో సబబైనదో తెలియజెప్పే చక్కని గ్రంథాన్ని అందచేశారు. 1965 నవంబరులో ప్రచురించిన ఈ గ్రంథం అప్పుడే రెండవ ముద్రణ కూడా వచ్చింది.

రచయిత తమ గ్రంథంలో ఆంధ్రప్రదేశ్‌లో ముడియినుము, బొగ్గు, ఎంతో అపారంగా లభ్యమవుతాయో అంకెల వివరాలు, వివిధ ప్రణాళికలలో ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరిగిన అన్యాయం, జాతీయ ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ హీనస్థితిని సవివరంగా తెలిపారు. ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి విశాఖ పట్నానికిగల సౌకర్యాలు, అనుబంధ పరిశ్రమల వ్యాప్తికిగల అనుకూల్యం తెలిపారు.

ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియమ్ నివేదిక పూర్తిపాఠం అనుబంధంగా చేర్చబడివున్న ఈ గ్రంథం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి గురించి అధ్యయనంచేసే ప్రతివారికి, గ్రంథాలయాలకు, విద్యాసంస్థలకు ఎంతో ఉపయుక్తమైనదని చెప్పవచ్చు.

—పట్టాభిరామారావు

నాటక ప్రదర్శన

కురుక్షేత్రం

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం నిర్వహించిన నాటకోత్సవాలలో కడపటికార్యక్రమంగా రవీంద్ర భారతిలో తెనాలి ఆంధ్ర ఆర్టిస్ట్సు అసోసియేషన్ వారు ‘కురుక్షేత్రం’ నాటకం ప్రదర్శించారు. ప్రేక్షకులు నాటకాన్ని ఆద్యంతం మిక్కిలి ఉత్సాహంతో తిలకించి పెక్కు సందర్భాలలో పద్యాలను మరలా పాడించుకొనివిని తన్మయులయ్యారు, రాత్రి పదిగంటలకు ప్రారంభమైన ప్రదర్శన తెల్లవారు ఝామున మూడు గంటలకు ముగిసింది. అప్పటికీ కొన్ని దృశ్యాలు తీసివేశారు, వాటిని విడిచివేసినందుకు కొందరు ప్రేక్షకులు అభ్యంతరం కూడా చెప్పారంటే వారి ఉత్సాహం విదితమవుతుంది.

నాటకం మయసభతో ప్రారంభమయి దుర్యోధన వధవరకు సాగింది. కృష్ణుడుగా శ్రీ పీసపాటి “బావా” “చెల్లియో చెల్లకో” “జెండాపై కపిరాజు” “అలుగుటయే ఎరుంగని” “సంతోషంబున సంధి చేయుదురే” మున్నగుపద్యాలు పాడుతూ వుంటే రసజ్ఞులు సంతసించారు. శ్రీమతి పూర్ణిమ ద్రౌపదిగా మంచి నటనను ప్రదర్శించటమేగాక పద్యాలు కమ్మగా వినిపించింది, అర్జునపాత్రధారి బి.పి.రంగారావు కంఠంలో మంచిజీవం శక్తి వున్నాయి. శ్రీ పాతూరి రామకృష్ణమూర్తి రారాజు దర్పాన్ని చక్కగా అభినయించారు. భీముడుగా శ్రీ మానేపల్లి శ్రీరామమూర్తి ప్రేక్షకుల ప్రత్యేక మన్నన లందుకొన్నారు. మిగిలిన వారు కూడ అరితేరిన నటులు, అందరివీ సానపట్టిన కంఠాలు. అందుకే నాటకం చక్కగా రక్తికట్టింది. శ్రీయుతులు పంచాంగం వెంకటాచారి (ధర్మరాజు), రామకోటేశ్వరరావు (నకుల), వెంకటస్వామి (సహదేవ) రంగరామానుజాచార్యులు (భీష్మ), షేక్ మీరా (వికర్ణ, అభిమన్యు), ఈమని వెంకటేశ్వర్లు (శకుని) కూడా పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎం. యస్. లక్ష్మీనరసయ్య నటీనటులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని అభినందించారు.



నిర్మాత, దర్శకుడు: బి.ఎ.సుబ్బారావు. సంగీతం: యస్.రాజేశ్వరరావు.

NEGATIVE RIGHTS CONTROLLED BY NAVAYUGA FILMS, VIJAYAWADA.

కమ్యూనిస్టుపార్టీపై కేంద్ర ఉద్యోగి అనుచిత వ్యాఖ్యలు

రాజ్యసభలో వాగ్యుద్ధం : గందరగోళం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

కేంద్రప్రభుత్వ ఉద్యోగి ఒకరు ఆయన వ్రాసిన "ఇందిర ప్రియదర్శిని" అనే గ్రంథంలో కేరళ కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యల ఫలితంగా ఈ రోజు రాజ్యసభలో అత్యంత ఉద్రిక్తత, తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి. సభలో కొంత సేపు గందరగోళం ఏర్పడింది.

ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ జవాబుచెప్తూ, యీ గ్రంథాన్ని రచించిన శ్రీ కె. యం. అగర్వాల్ కేంద్ర శాస్త్రీయ పరిశోధనా వ్యవహారాల సంస్థ ఉద్యోగి అని చెప్పారు. ఉద్యోగులు వ్రాసినట్టి వ్యాసాల ప్రచురణకు ముందు వారు ప్రభుత్వం అనుమతి తీసుకోవాలన్న నిబంధనలు శాస్త్రీయ పరిశోధనా సంస్థకు వర్తించవని మంత్రి అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులతోపాటు కాంగ్రెస్ సభ్యులు కొందరు నానా అభ్యంతరం చెప్పారు.

శ్రీ అగర్వాల్ వ్రాసిన వ్యాసం రాజకీయ స్వభావం కలదో? కాదో? పరిశీలించి, ఆ శాఖ నిబంధనల క్రింద ఆయనపై చర్యలు తీసుకోవచ్చో? లేదో? ప్రభుత్వం పరిశీలిస్తుందని చివరకు మంత్రి హామీయిచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో 25 నిమిషాలు పాటు ఉద్రేకపూరిత వాతావరణంలో చర్చ జరిగినతర్వాత, సభాధ్యక్షులు జాకిర్‌హుస్సేన్ జోక్యంచేసుకొని, సభ్యులు వెలిబుచ్చుతున్న ఆందోళనదృష్ట్యా, ఈవిషయాన్ని ప్రభుత్వం జాగ్రతగా పరిశీలించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

కమ్యూనిస్టునాయకులు శ్రీ భూపేష్‌గుప్తా మొదట ఈవిషయాన్ని సభలో ప్రస్తావిస్తూ అగర్వాల్‌వ్యాసంలో వున్నఒక పేరాను సభలో చదివారు. ఆ పేరాలో యిలా వుంది.

"సమాజంలో అట్టడుగు వర్గాలకోసం పాటుపడతామనీ, ప్రజాస్వామ్య వ్యవస్థా పరిరక్షకులమని చెప్పుకునే కేరళకమ్యూనిస్టుల అసలురంగు వారు 1957ఎన్నికల్లో అధికారంలోకి రావటంతో బయటపడింది....కమ్యూనిస్టులునిరంకుశవిధానాన్ని చేపట్టారు...కేరళ వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకునేటట్లు ఇందిరాగాంధి చేయగల్గారు. తిరిగిఎన్నికలు జరిగేటట్లు చేయగల్గారు."

ఇది నూటికి నూరుపాళ్ళు "రాజకీయ ప్రకటన" అని భూపేష్ అన్నారు.

ఇటువంటి వ్యాసాన్ని ఒక ప్రభుత్వ ఉద్యోగి వ్రాయవచ్చా? అని మంత్రిని అడిగారు. కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి ఒకరు యిటువంటి వ్యాసాన్నే 1958లో ఒకదాన్ని వ్రాశారని గుప్తా పేర్కొన్నారు. అలా వ్రాయటంసర్వీసురూల్స్‌లోని52వనిబంధనకు అనువైన పనికాదని అప్పటి హోంమంత్రి శ్రీ జి. బి. పంత్ పేర్కొన్నారని జ్ఞాపకం చేశారు.

యీ వ్యాసాన్ని ప్రచురించడానికి ముందు అగర్వాల్ ప్రభుత్వ అనుమతిని పొందారా? అని గుప్తా ప్రశ్నించారు.

కేంద్ర శాస్త్రీయ పరిశోధన సంస్థకు ప్రత్యేక సర్వీసు నిబంధనలున్నాయనీ, అగర్వాల్ వ్యాసం రాజకీయ వ్యాసంకాదని చారిత్రక ఘటనల పత్రం లాంటిదని శ్రీ మంత్రి అన్నారు.

ఈ వ్యాసం 1957 నాటి కాంగ్రెస్ అధ్యక్షునికి సంబంధించినదనీ, కమ్యూనిస్టు పార్టీపై దాడిచేసే రాజకీయ వ్యాసం యిదని గుప్తా వాదించారు. ప్రధానమంత్రి మెహర్బానీకోసం, ప్రమోషన్‌లు పొందటంకోసం వ్రాసిన వ్యాసం యిదని విమర్శించారు.

ఉన్నత స్థానంలోవున్న వారిని పొగిడి ప్రమోషన్‌లు పొందే అలవాటు ఈ ఉద్యోగికి వున్నదా? అని అడిగారు.

శ్రీ గుప్తా కోపానికి కారణం తనకి అర్థమయ్యిందని, మొత్తం విషయాన్ని పరిశీలించిన తర్వాతగాని ఏ నిర్ణయానికయినా రావటం సబబుగా వుంటుందని మంత్రి అన్నారు.

గుప్తా వెలిబుచ్చుతున్న అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నానని శ్రీ యమ్. ధారియా (కాంగ్రెస్) అన్నారు.

రాజకీయ వివాదాల్లో తలదూర్చటం ప్రభుత్వ ఉద్యోగులకు తగనిదనే విషయంలో ఎవరికీ అభిప్రాయభేదం లేదని అయితే దర్యాప్తు పూర్తికాకముందే ఆ ఉద్యోగిపై ఆరోపణ చేయటం తగదని రాజ్‌బహదూర్ అన్నారు.

అగర్వాల్ సర్వీస్ నిబంధనలను ఘోరంగా ఉల్లంఘించారని పిల్లా గోవిందరెడ్డి (పి. యస్. పి) అన్నారు.

శాస్త్రీయ పరిశోధనా సంస్థ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోదని మంత్రి అంటూవుండగా యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ లేచి, రవాణాశాఖ మంత్రిగా 1964లో, శ్రీరాజ్ బహదూర్ పార్లమెంటరీ కార్యదర్శి ఎగ్రింగ్‌కు ఒక లేఖ వ్రాశారనీ, ఆలేఖప్రతి తన వద్దవున్నదని చెప్పారు. బస్ పర్మిట్లగురించి ఆ లేఖలో మంత్రి వ్రాశారని ప్రవర్తనా నిబంధనావళి మంత్రులకయినా ఉద్యోగులకయినా ఒకటేనని ఆయన అన్నారు.

తనఫైలులోనుంచి రాజ్‌నారాయణ్ కొన్ని కాగితాలు తీసి, వివిధ శాఖల మంత్రులు వ్రాసిన లేఖలు తనవద్ద వున్నవని చూపారు.

ముందు నోటీస్ లేకుండా సభలో ఒక లేఖను చదవటం మంచి సంప్రదాయంకాదని రాజ్‌బహదూర్ అన్నారు.

"కాదు" "కాదు" అని ప్రతిపక్ష సభ్యుల కేకలు.

బస్ పర్మిట్లు యిచ్చేది మంత్రులు కాదనీ, కేబినెట్ ట్రాన్స్‌పోర్టు అధికారులనే రాజ్ నారాయణ్ పేర్కొని, ఈ లేఖను ఎందుకు మంత్రి వ్రాశారని అడిగారు.

ఈ పెద్దమనిషి (రాజ్‌బహదూర్)గురించి మాకు చాలా సంగతులు తెలుసునని (కాంగ్రెస్ సభ్యుల కేకలమధ్య) హేళనగా రాజ్‌నారాయణ్ అన్నారు.

సభ వెలుపల ఈ ఆరోపణలు చేసి, దాని పర్యవసానం ఏమిటో తెల్సుకోటానికి సిద్ధంగా వున్నారా? అని మంత్రి యస్. యస్. పి. సభ్యుల్ని సవాలు చేశారు.

రాజ్ నారాయణ్ ; ఈ ఆరోపణనే బహిరంగసభలో చేయటానికి సిద్ధంగా వున్నాను.

ఉభయ పక్షాల సభ్యులు యిలా ఉద్రేకపడి వాగ్వివాదంలోకి దిగరాదని, ఓర్పుతో సభా కార్యక్రమాన్ని కొనసాగించాలని జకీర్ హుస్సేన్ కోరారు.

మంత్రిని గురించి రాజ్‌నారాయణ్ చేసిన వ్యాఖ్యలను సభ రికార్డులనుంచి తొలగించవలసిందిగా దివాన్ చమన్‌లాల్ చేసిన విజ్ఞప్తి ఫలించలేదు.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి శ్రమజీవుల కానుక

గౌరారం కష్టజీవుల శ్రమదానం

దేవరకొండ, డిసెంబరు 9

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలోని తిప్పలెని గౌరారం కష్టజీవులు, పొలంలో కష్టపడి పనిచేసి సంపాదించుకున్న కూలి డబ్బులను, కష్టజీవులపార్టీ కమ్యూనిస్టుపార్టీకి ఎన్నికల నిధికిగాను విరాళంగా ఇచ్చి పార్టీపట్ల, పార్టీ విజయాలపట్ల తమకు గల ప్రేమాభిమానాలను ఆకాంక్షను వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ గ్రామశాఖ ఇచ్చిన పిలుపునందుకొని గౌరారం గ్రామంలోని 750 మంది స్త్రీలు పురుషులూ గ్రామ పార్టీశాఖ కార్యదర్శి శ్రీ బి. నారాయణరావు నాయకత్వాన అరుణ పతాకాలతో 'కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్' అని నినదిస్తూ ఊరేగింపుగా బయలుదేరి పంటచేలకు వెళ్ళారు.

18 ఎకరాల పొలంలో కోత కోసి, కూలీ క్రింద వచ్చిన రు. 450 లను కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల నిధికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బి. రామశర్మ కూడా పాల్గొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికోసం గౌరారం కష్టజీవులు చేసిన శ్రమదానానికి తాలూకా కమ్యూనిస్టు పార్టీ అభినందనలందజేసింది.

డాంగేకు బొంబాయి కమ్యూనిస్టు సమితి ఆహ్వానం

మధ్యబొంబాయి లోక్‌సభకు పోటీ చేయవలసిందిగా

బొంబాయి, డిసెంబరు 9

మధ్య బొంబాయి (సెంట్రల్ - సౌత్) లోక్‌సభ స్థానానికి, పోటీచేయవలసిందిగా, భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు, శ్రీ యస్. ఏ. డాంగేకు బొంబాయి కమ్యూనిస్టు సమితి నేడు విజ్ఞప్తి చేసింది.

బొంబాయి నుండి అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న 6 గురు అభ్యర్థుల పేర్ల జాబితాను బొంబాయి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ప్రభాకర్ వైద్య నేడు ప్రకటించారు.

భారత కమ్యూనిస్టుపార్టీకి బొంబాయిలో 6 అసెంబ్లీ స్థానాలను, ఒక పార్లమెంటు స్థానాన్ని సంయుక్త మహారాష్ట్రసమితి కేటాయించింది. ఈ సమితిలో భారత కమ్యూనిస్టుపార్టీ భాగస్వామిగా వున్నది. మధ్య బొంబాయిలో కాంగ్రెస్ అభ్యర్థిగా హరీష్ మహేంద్ర పోటీ చేస్తున్నారు.

మీనన్‌పై పాటిల్ ఆరోపణల ఖండన

బొంబాయి, డిసెంబరు

బొంబాయి కాంగ్రెస్‌ను గత జనరల్ ఎన్నికలలో విస్మరించారని శ్రీ కృష్ణమీనన్‌పై శ్రీ పాటిల్ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని బొంబాయి "జై" వార్డు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జగదీశ్ దేశాయ్ కోశాధిపతి శ్రీ గులాబ్ జోషీగారలు నేడు ఖండించారు.

డిసెంబరు 7 వ తేదీన జరిగిన బొంబాయి కాంగ్రెసుసమావేశంలో తాముకూడా ఉన్నామనీ శ్రీ పాటిల్ చెప్పినదానిని పలువురు కాంగ్రెసు కార్యకర్తలు వ్యతిరేకించారని ఈ యిద్దరు తెలియజేశారు.

కృష్ణమీనన్‌మీద పాటిల్ చేసిన మరొక ఆరోపణను శ్రీ దేశాయ్ నిరాకరిస్తూ, తాను గత ఎన్నికలలో బంద్రా కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘానికి కార్యదర్శిగా ఉన్నాననీ ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో యితరులు ఏర్పాటు చేసిన ఏ ఒక్క సభలోను శ్రీ కృష్ణమీనన్ వెళ్ళి ప్రసంగించి ఉండలేదనీ అన్నారు.

చండీఘర్, డిసెంబరు 9

ప్రజాశ్రేయస్సుకు భంగకరంగాని యెడల మంత్రులు తమతమ ప్రస్తుతఆస్తులవివరాలను సభముందు వుంచాలని హరియానా విధాన సభలో స్పీకర్ శ్రీమతి షన్నోదేవి నేడు రూలింగ్ యిచ్చారు.

రూలింగ్‌ను పునః పరిశీలించవలసిందిగా ఆర్థికమంత్రి శ్రీమతి ఓం ప్రభాజైన్ స్పీకర్‌ను విజ్ఞప్తి చేయగా ఆమె అందుకు తిరస్కరించారు.

117 శాసనసభ, 16 లోక్‌సభ సీట్లకు స్వతంత్రపార్టీ పోటీ

డిసెంబరు 22న పూర్తి అభ్యర్థుల జాబితా

హైదరాబాద్, డిసెంబరు 9

వచ్చే ఎన్నికలలో 117 శాసనసభ సీట్లకు, 16 లోక్‌సభ సీట్లకు స్వతంత్రపార్టీ పోటీ చేస్తుందని, ఇవిగాక మరో 19 శాసనసభా సీట్లకు పోటీ గురించి పరిశీలిస్తున్నామని రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

స్వతంత్రపార్టీ పోటీచేస్తున్న లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థుల వివరాలు ఇవి:

1. అచార్యరంగా-చిత్తూరు, 2. శ్రీ సి. యల్. నరసింహారెడ్డి-రాజంపేట, 3. వి. వి. రమణ-అనకాపల్లి, 4. శ్రీ వి. నరసింహారావు గౌడ-పార్వతీపురం, 5 శ్రీ గౌతు లచ్చన్న-శ్రీకాకుళం 6. శ్రీ తేళ్ళ కృష్ణమ్మ చౌదరి-నరసరావుపేట, 7. శ్రీ సిద్దయ్యనాయుడు-తిరుపతి, 8 శ్రీ గాడి లింగన గౌడ్-కర్నూలు 1. శ్రీ డి. రామచంద్రారెడ్డి-హిందూపురం, 0 శ్రీ డి. గోపాలరావు-వరంగల్.

కేంద్ర బోర్డుకు సిఫారసుచేసిన ఆరు లోక్‌సభ నియోజక వర్గాలు ఇవి: విశాఖపట్టణం. రాజమండ్రి. కావలి. గుడివాడ. సిద్దిపేట. మిర్యాలగూడా.

జిల్లా ఎన్నికల సంఘాలచే సిఫారసు చేయబడి, కేంద్రబోర్డు పరిశీలనలో ఉన్న మరి నాలుగు లోక్‌సభ నియోజక వర్గాలు ఇవి: అనంతపురం, మహబూబ్‌నగర్. సికింద్రాబాద్. ఖమ్మం. లేక భద్రాచలం.

అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు ఇవి:

శ్రీకాకుళం జిల్లా

ఇచ్ఛాపురం- శ్రీ బి.కరయ్యరెడ్డి సోంపేట శ్రీ గౌతు లచ్చన్న, టెక్కలి - శ్రీ ఎన్. రాములు.నరసన్నపేట. శ్రీ ఎన్. జగన్నాథం (చివర ముగ్గురూ ప్రస్తుత సభ్యులు) శ్రీకాకుళం - శ్రీ టి. సత్యనారాయణ. నగరికటకం - శ్రీ డి. జగన్నాథం, పాలకొండ (షెడ్యూల్డు) శ్రీ జె. జోజి పార్వతీపురం. శ్రీ ఎం. వెంకట రామనాయుడు. సాలూరు జె. ముత్యాలు, మూనాపురం శ్రీ జి. [illegible] నాయుడు.

విశాఖపట్టణం జిల్లా :

జామి- శ్రీ జి. సి. అప్పారావు. చోడవరం శ్రీ వి. పాలవెల్లి. నర్సీపట్నం. శ్రీ ఆర్ ఎల్ ప్రాటుకు. గొంప-శ్రీఎస్. అప్పలనాయుడు.

పశ్చిమ గోదావరిజిల్లా

పెంటపాడు- శ్రీకొమ్మారెడ్డిసావయ్యచౌదరి.

కృష్ణాజిల్లా

నూజివీడు శ్రీ సుంకర సత్యనారాయణ. నందిగామ- శ్రీ కె. వెంకటేశ్వర్లు.

గుంటూరుజిల్లా :

వేమూరు - శ్రీ ఎర్లపాటి వెంకటరావు, అద్దంకి - శ్రీ నాగినేని వెంకయ్య, నరసరావుపేట - శ్రీ కె. వెంకటేశ్వర్లు.

నెల్లూరుజిల్లా

వెంకటగిరి (షెడ్యూల్డు) శ్రీ డి. చంద్రశేఖరం, సూళ్ళూరు పేట (షెడ్యూల్డు) శ్రీ సి. బలరామయ్య.

చిత్తూరుజిల్లా:

తిరుపతి- శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి. సత్యవేడు (షెడ్యూల్డు) శ్రీ కె. మునిస్వామి బంగారుపాలెం (షెడ్యూల్డు) శ్రీ డి. చినస్వామి. వేపంజేరి (షెడ్యూల్డు) టి. దొర.

అనంతపురంజిల్లా

ధర్మవరం- శ్రీకె. రంగయ్య. పెనుగొండ శ్రీ డి.నారాయణస్వామి మడకశిర(షెడ్యూల్డు) శ్రీ ఎం. నరసింహస్వామి.

కర్నూలుజిల్లా :

ఎమ్మిగనూరు- శ్రీ వై. సి. వీరభద్రగౌడ్.

మహబూబ్‌నగర్ జిల్లా :

కొడంగల్- శ్రీ విజయ్‌గోపాల్.

మెదక్ జిల్లా :

దొమ్మట- శ్రీ కె. నారాయణరెడ్డి.

వరంగల్ జిల్లా :

వర్ధన్నపేట - శ్రీ యం. జగన్నాథం, మహబూబాబాద్ - శ్రీ యం. నరసింహారెడ్డి, హసనపర్తి (షెడ్యూల్డు) శ్రీ డి. రామకృష్ణయ్య, పరకంపేట - శ్రీ ఎస్. రంగారావు. చెన్నూరు - శ్రీ కె. చంద్రమౌళీశ్వరరావు. చేర్యాల్ - శ్రీ కె. దేవదానం. జనగాం - శ్రీ ఎల్. రామదయాకరరెడ్డి.

మొన్న ఆదివారం 15 గురు ముకో తిరుగుబాటువాళ్లు భద్రతాదళాలకు లొంగిపోయారు.

వియత్నాం ఘర్షణకు విదేశీజోక్యమే కారణం

ఫ్రాన్స్-రష్యాల సంయుక్త ప్రకటనలో స్పష్టీకరణ

పారిస్, డిసెంబరు 9

విదేశీ జోక్యమే వియత్నాంలో ప్రస్తుత సంఘర్షణకూ ఉద్రిక్తతకు కారణమని ఫ్రాన్స్, సోవియట్ ప్రభుత్వాలు ఈరోజు ప్రకటించాయి. వియత్నాం పరిస్థితిపట్ల ఉభయదేశాలు విచారాన్ని వ్యక్తం చేశాయి.

ఫ్రాన్స్‌లో సోవియట్ ప్రధాని 9 రోజుల పర్యటన ముగింపు సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది. అంతర్జాతీయ శాంతికి వియత్నాం ఘర్షణ తీవ్ర అవరోధమని ఉభయ ప్రభుత్వాలు సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి.

వియత్నాం సమస్యపై ఉభయదేశాలు పరస్పరం చర్చలు జరుపుతుంటూ, ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకుంటూ వుండాలని ఇరుదేశాల నాయకుల మధ్య జరిగిన చర్చలలో అంగీకారం కుదిరింది.

యూరప్ భద్రతగురించి కూడా కొసిగిన్-డిగోల్‌ల మధ్య సంభాషణలు జరిగాయి.

యూరప్ భద్రతా సమస్యల గురించి పరస్పర చర్చలవల్ల ప్రయోజనం వుంటుందని ఫ్రాన్స్ - సోవియట్ యూనియన్‌లు భావించాయి.

పరస్పర సామరస్య ధోరణి, యూరప్ భద్రతను, యూరోపియన్ దేశాలమధ్య సహకారాభివృద్ధికి ప్రథమచర్య కాగలదని సంయుక్త ప్రకటన స్పష్టం చేసింది.

ఫ్రాన్స్-సోవియట్ యూనియన్‌ల మధ్య మాదిరిగానే, యూరపు దేశాలన్నింటి మధ్య పరస్పర ఒప్పందాలు అభివృద్ధి చెందాలని కోరింది. అటువంటి పరిణామంవల్ల యూరప్ సమస్యలన్నీ పరిష్కారం కాగలవనే ఆశాభావాన్ని వ్యక్తంచేసింది.

వియత్కాంగ్ గెరిల్లాల యుక్తి

సైగాన్, డిసెంబరు 9

సైగాన్ నదిపై నగర శివారుల్లో ఉన్న బిన్‌లాయ్ వద్దగల ఒక వంతెన దిగువను నేడు ఏదో గుర్తు తెలియని వింత వస్తువు తేలియాడుతూంది. దక్షిణ వియత్నామ్ గస్తీ సైనికులు ఇదేదో ప్రమాదమైన వస్తువని దానిపై గుళ్ళు కాల్చారు. అంతే. యీవస్తువు సైగాన్‌నగరం దద్దరిల్లిపోయే బ్రహ్మాండమైన ప్రేలుడు సంభవించింది. ఏమిటీ వింత వస్తువు? శత్రువు తన ప్రేళ్లతో తన కంట్లోనే పొడుచుకునేటట్లు చేయడంలో వియత్కాంగ్ గెరిల్లాలు రోజురోజుకూ అద్భుతమైన యుక్తులను పన్నుతున్నారు. తుపాకి దెబ్బ తగలగానే బ్రహ్మాండంగా ప్రేలే మందునులోపల పెట్టి ఈ వస్తువును నదిలో వదిలారు. ఇదేదో వింతగా వున్న వస్తువని దక్షిణ వియత్నామ్ కాపలా సైనికులు కాల్చడం, సైనిక రవాణాకు ప్రధాన రహదారిపై వున్న వంతెన ప్రేలిపోయేటంత పని జరగడం సంభవించింది.

ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను నిలిపివేయాలి

అమెరికా క్రైస్తవ పీఠాధిపతుల విజ్ఞప్తి

ఫ్లోరిడా, (అమెరికా) డిసెంబరు 9

ఉత్తరవియత్నాంపై అమెరికాజరుపుతున్న బాంబు దాడులను వెంటనే నిలుపుదల చేయాలని అమెరికా జాతీయ క్రైస్తవ పీఠ సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్నికోరింది.

వియత్నాం వివాదాన్ని ఐక్య రాజ్యసమితికి నివేదించాలని అధ్యక్షుడు జాన్సన్‌కు ఈ పీఠాధిపతుల సమావేశం విజ్ఞప్తిచేసింది.

ఈ సమావేశం ఒక పెద్ద ప్రకటనను విడుదల చేసింది. అమెరికా ప్రయోజనాల కొరకు, శాంతి ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యను ఉమ్మడి తీర్పుకు నివేదించడం మంచిదని వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాలోని రోమన్ కేథలిక్కు వ్యతిరేక, ప్రామాణిక పీఠాలన్నిటికన్నా ఈ పీఠము చాలా పెద్దది.

ఉత్తర వియత్నాంపై 439 వ అమెరికన్ విమానం కూల్చివేత

సైగాన్, డిసెంబరు 9

ఉత్తర వియత్నాంపైకి దాడికి వెళ్ళిన విమానాలలో 439 వ విమానాన్ని హనోయ్ భద్రతాదళాలు నిన్న కూల్చివేశాయని అమెరికా సైనిక ప్రతినిధి యీ రోజు చెప్పారు.

హనోయ్‌కు ఈశాన్యంగా 6 మైళ్ళలో వున్న రాడార్ కేంద్రంపై దాడికి వెళ్ళగా ఈ విమానాన్ని కూల్చివేసినట్లు ఆయన చెప్పారు.

హనోయ్‌పై దాడికి వెళ్ళిన తమ విమానాలు. అనుకున్న లక్ష్యాలపైకి వెళ్ళకుండా ఉత్తర వియత్నాం మిగ్‌లు ఎదురువచ్చి ప్రతిఘటించి కాల్పులు జరిపాయని చెప్పారు. వైమానిక యుద్ధంలో హనోయ్ విమానాలు ఏమీ దెబ్బతినలేదని కూడా అన్నారు.

కూల్చివేయబడిన విమానంపై లెట్ జాడ తెలియలేదన్నారు.

నిన్న తమ విమానాలు ఉత్తర వియత్నాంపై 75 సార్లు దాడులు చేశాయన్నారు.

దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన దళాలు(గెరిల్లాలు) రెండునిన్న అమెరికన్ విమానాలను నేల కూల్చాయి. 1961తర్వాత గెరిల్లాల చేతపడి కూలిపోయిన తమ విమానాల సంఖ్య 136 అయ్యిందని ఆ ప్రతినిధి చెప్పారు.

వియత్నాంలో ఖైదీల మార్పిడి

అమెరికా ప్రతిపాదన

వాషింగ్టన్, డిసెంబరు 9

వియత్నాంలోని యుద్ధంలో ఉభయపక్షాల స్వాధీనంలో వున్న ఖైదీలను మార్చుకుందామని ఉత్తర వియత్నామ్‌ను ఉద్దేశించి అమెరికా విదేశాంగ శాఖ నేడిక్కడ ఒక ప్రకటన జారీ చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్టు మెక్లోస్కీ యీ ప్రకటనను వెలువరించారు.

1949 లో అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన జరిగిన జెనీవాసదస్సును వియత్నాంకు వర్తింపచేయడానికి ఉద్దేశించిన మహాసభలో పాల్గొనాలని ఆ ప్రకటనలో ఉత్తర వియత్నాంను కోరారు.

ఈ సంవత్సరం జూలై మాసంలో టోంకిన్ సింధుశాఖలో [illegible] యుద్ధ నావలపై దాడిచేసిన సందర్భంగా 19 మంది ఉత్తర వియత్నాం సైనికులను ఖైదీలుగా పట్టుకున్నామని వీరు పేర్కొన్నారు.

ఇటలీలో పత్రికలు బంద్

పాత్రికేయుల సమ్మె ప్రారంభం

రోమ్, డిసెంబరు 9

వారానికి రెండురోజులు సెలవు వుండాలని డిమాండ్‌చేస్తూ ఇటలీ వార్తాపత్రికలు, వార్తాసంస్థలు, రేడియో, టెలివిజన్‌లలో పనిచేసే పాత్రికేయులు యీరోజు 48గంటలు సమ్మె ప్రారంభించారు.

ఈ సమ్మెవల్ల, రేపూ ఎల్లుండీ దేశంలో దిన పత్రికలుగాని వెలువడవు, ఆదివారం మధ్యాహ్నం వరకు రేడియో, టెలివిజన్‌లు పాక్షికంగా మాత్రం పనిచేస్తాయి.

ఆర్. యస్. పి. కి తిరువనంతపురం రెండవ అసెంబ్లీసీటు

యస్.యస్.పి. అభ్యంతరం

తిరువనంతపురం, డిసెంబరు 9

తిరువనంతపురంలోని రెండవ శాసనసభ స్థానాన్ని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీకి కేటాయిస్తూ కాలికట్‌లో, నిన్న ఏడు ప్రతిపక్షాలు చేసిన నిర్ణయానికి, తిరువనంతపురం జిల్లా యస్. యస్. పి కమిటీ నేడు అభ్యంతరం చెప్పింది.

జిల్లా కార్యదర్శి శ్రీ పి. నీలకంఠన్ నేడొక ప్రకటన యిస్తూ, తమకు యీ నిర్ణయం అనంగీకార యోగ్యమైనదని యే పరిస్థితులలోనూ, తమ పార్టీ ఆస్థానాన్ని యివ్వదని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకొనడానికి, జిల్లా కమిటీ త్వరలోనే సమావేశం అవుతుందని చెప్పారు.

రు. 80 కోట్లు రక్షణ నిధి

న్యూఢిల్లీ, డిసెంబరు 9

నవంబరు 30వ తేదీనాటికి జాతీయ రక్షణ నిధికి రు. 79.77 కోట్లు విరాళంగా వచ్చింది.

రొడీషియా సమస్య

"స్మిత్ ముఠాపై బల ప్రయోగం అవసరం"

భద్రతా సంఘంలో జాంబియా డిమాండ్

బ్రిటన్ కపట నాటకంపై నిశిత విమర్శ

ఐ. రా. స, డిసెంబరు 10

రొడీషియా సమస్య పరిష్కారానికి బలప్రయోగం అవసరమని జాంబియా ప్రతినిధి నిన్న భద్రతాసంఘ సమావేశంలో డిమాండ్‌చేశారు.

బ్రిటన్ దక్షిణ రొడీషియా పట్ల 'అతి హేయమైన దగాకోరు' విధానాన్ని అనుసరిస్తున్నదనీ. ఇయాన్ స్మిత్ అనంతరంకూడ దక్షిణ రొడీషియాలో 'స్మిత్ ఇజం' వర్ధిల్ల చేయడానికి అది కోరుతున్నదని ఆయన విమర్శించారు.

జాంబియా విదేశాంగ మంత్రి కాప్వేపే నిన్న భద్రతా సంఘంలో ప్రసంగిస్తూ, రొడీషియా విషయమై బ్రిటన్ అనుసరిస్తున్న విధానాన్ని నిశితంగా దుయ్యబట్టారు. గతంలో రొడీషియాపై ఐచ్ఛికంగా ఆంక్షలు విధించాలన్న విధానం విఫలం కావడానికి బ్రిటన్‌దే బాధ్యత అని ఆయన విమర్శించారు. అంతేగాక జాంబియాను ఇబ్బందుల పాల్జేయడానికి చేయవలసినదంతా బ్రిటన్ చేస్తున్నదన్నారు.

ప్రధానమైన కొన్ని సరుకుల మీద నే ఆదేశపూర్వక ఆంక్షలు విధించాలన్న బ్రిటన్ వాదన పని చేయదనీ, ఇది కేవలం జాంబియాకు నష్టం కలిగించడానికి ఉద్దేశించినదేననీ ఆయన విమర్శించారు.

రొడీషియాపై ఐచ్ఛికంగా ఆర్థిక ఆంక్షలను విధించాలన్న విధానాన్ని బ్రిటన్ ఉల్లంఘించి, జాంబియాకు ఆర్థికంగా ఇబ్బందులు కలిగించిన విషయాలను ఆయన సోదాహరణంగా పేర్కొంటూ బ్రిటన్ ఇస్తానని వాగ్దానం చేసిన ఆర్థిక సహాయానికి అనేక షరతులు ఉన్నాయని చెప్పారు. ఈ సహాయ వ్యవహారం జాంబియాను బలిపెట్టి బ్రిటన్ తనంతట తనకు సహాయం చేసుకొనేది తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు.

రొడీషియా విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న దివాళాకోరు విధానంవల్లనే జాంబియాకు ప్రస్తుత సమస్యలన్నీ ఏర్పడినాయనీ అందుకు బ్రిటన్ నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌కు సైతం వర్తింప చేయకుండా ఒక్క రొడీషియా విషయంలో మాత్రమే ఆదేశ పూర్వక ఆంక్షలు విధించినందువల్ల ఉపయోగం లేదన్నారు. దక్షిణాఫ్రికా పోర్చుగీసు, మొజాంబిక్‌లు సైతం ఒప్పుకొనక తప్పని విధంగా ఈ ఆంక్షలు విధించవలెనన్నారు. బ్రిటిష్‌ప్రభుత్వ కపటనాటకం నగ్నంగా బయటపడుతున్నదన్నారు.

రొడీషియా సమస్యను సాయుధ జోక్యం మాత్రమే పరిష్కరించగలదన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంఇయాన్‌స్మిత్‌తో కుమ్మక్కై వ్యవహరిస్తున్నదని స్పష్టమవుతున్నదని అన్నారు. అది ఇలా వ్యవహరించడానికి కారణం దక్షిణాఫ్రికాపట్ల అదిఅనుసరిస్తున్న జాతి వివక్ష విధానమే అన్నారు.

అంతకు క్రితం రోజు జరిగిన సమావేశంలో బ్రిటన్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్, కొన్ని సరుకులను మాత్రమే రొడీషియాకు ఎగుమతి చేయరాదని కోరుతూ ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన విషయం పాఠకులకు విదితమే.

బలప్రయోగానికి బ్రిటన్ నిరాకరిస్తూ, బలప్రయోగం ప్రారంభించడం సులభమేననీ, అయితే అది ఎక్కడకు త్రోవతీస్తుందో చెప్పడం కష్టమనీ, దానిని ఎలా అజమాయిషీ చెయ్యాలో, నిరోధించాలో అనేదికూడ కష్టమేనని వాదనను పూనుకొన్నారు.

ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వాల దుశ్చర్యలు

శ్రీ రాములు విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 9

"రాష్ట్రోద్యోగుల ఆందోళనను భగ్నపరచాలని, ప్రభుత్వం ప్రయత్నించినా దేశవ్యాపితంగా, ఈనెల 6 వ తేదీన జరిగిన ప్రదర్శనలువిజయవంతంఅయ్యాయిఇదిప్రభుత్వానికే సవాలు. రాష్ట్రోద్యోగుల సంస్థల కార్యకలాపాలను భగ్నపరచాలనీ, వారి ప్రాథమిక హక్కులు హరించి వేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు తమకు వస్తున్న వార్తలబట్టి తెలుస్తున్నదని" అఖిల భారత రాష్ట్రోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ శ్రీరాములు నేడొక పత్రికా ప్రకటన చేస్తూ తెలిపారు.

ఆయన తన ప్రకటనలో యిలా అన్నారు: ప్రత్యేకంగా ఉత్తరప్రదేశ్‌లో మరీ దారుణంగా వున్నది. ప్రభుత్వం తన బలాన్ని ప్రదర్శిస్తున్నది.

డిసెంబరు మొదటి వారంలో రాష్ట్రోద్యోగుల నాయకులపై అరెస్టు వారెంట్లు యివ్వవలసిన అవసరంలేదు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నాయకులపై అరెస్టు వారెంట్లు యిచ్చింది, రాష్ట్రోద్యోగుల నిరవధికసమ్మెకు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరియే మూలకారణం."

[illegible]లో శాంతియుతంగా జరిగిన ప్రదర్శనపై పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు.

ఉత్తరప్రదేశ్‌లోని పరిస్థితిని గురించి చర్చించడానికి, ఈ నెల 18 హైదరాబాద్‌లో ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గం ప్రత్యేక సమావేశం జరుపుతున్నదని ఆయన అన్నారు.

త్వరలో చైనాచే మరో హైడ్రోజన్ బాంబు పరీక్ష ?

టోక్యో, డిసెంబరు 9

రానున్న కొద్ది రోజుల్లో చైనా ఒక హైడ్రోజన్ బాంబును పరీక్షించనున్నదని, జపాన్ అధికారులు నేడిక్కడ చెప్పారు. ఇది ఐదవ అణ్వస్త్ర పరీక్ష అవుతుంది.

కలకత్తాలో తిరిగి విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

38 మంది విద్యార్థుల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 9

నిన్న సాయంత్రం ప్రెసిడెన్సీ కళాశాల ఆవరణలో పోలీసులు జరిపిన అత్యాచారాలకు నిరసనగా ఈరోజు ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై మూడుచోట్ల పోలీసులు బాష్పవాయువు ప్రయోగంచేశారు.

కొంతమంది విద్యార్థులపై విధించిన బహిష్కరణ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండుచేస్తూ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు నిన్నబాష్పవాయువు ప్రయోగించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులు ఈరోజు కళాశాలఆవరణలోప్రవేశించి కెమికల్ లేబరేటరీకి నష్టంకలిగించారని పోలీసులు ఆరోపిస్తున్నారు. పోలీసులపై రాళ్ళు రువ్వారనీ, కళాశాల ఆస్తులకు నష్టం కలగకుండా చేయటానికి విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగించామని పోలీసులు చెప్పుకొంటున్నారు.

కలకత్తా విశ్వవిద్యాలయం వద్దవిశ్వవిద్యాలయాన్ని తెరవాలని డిమాండు చేస్తూ సమావేశం జరుపుతున్న మరికొంత మంది విద్యార్థులతో వీరు కలబడగా బాష్పవాయు ప్రయోగించామని పోలీసులు అంటున్నారు.

శ్యామ్ బజారులో 800 మంది విద్యార్థులు ప్రయాణాలకు అంతరాయం కలిగించగా బాష్పవాయువు ప్రయోగించామని పోలీసులు అంటున్నారు.

గతరాత్రి నుండి కళాశాల ఆవరణలో అరెస్టు చేసిన 38 మంది విద్యార్థుల్ని మేజిస్ట్రేటు ఎదుటప్రవేశపెట్టారు. వారు బాంబులు రాళ్ళు రువ్వారని కేసులు బనాయించారు.

పెంగ్‌చెన్‌ను అరెస్టుచేసిన తీరు

రెడ్‌గార్డుల పోస్టర్ కథనం

పెకింగ్, డిసెంబరు 10

పెకింగ్ మాజీమేయర్ పెంగ్‌చెన్‌ను డిసెంబరు 4 న తెల్లవారుజామున ఆయన పడకమీదుండగానే తామువెళ్ళి అరెస్టు చేసినట్లు రెడ్‌గార్డులు నేడు ప్రకటించుకున్నారు.

పెకింగ్‌లోని ప్రధాన వ్యాపార కేంద్రంలోని వాంగ్‌ఫూచింగ్‌రోడ్డులో పోస్టర్లను అతికించి తమ 'వీర' కృత్యాన్ని ప్రజలకు రెడ్‌గార్డులు వివరించారు.

అదేరోజున సాంస్కృతిక మంత్రిత్వశాఖకు, కేంద్ర ప్రచార విభాగానికి చెందిన ఆరుగురు మాజీ సభ్యులను అరెస్టు చేశామని కూడా వారు ఆ పోస్టర్లద్వారా తెల్పారు.

పెంగ్‌చెన్‌ను అరెస్టు చేయటానికి రెడ్‌గార్డులు వెళ్ళేసరికి ఆయన పడక మీద ఉన్నాడట. నిలువెల్లా వణికిపోయాడట. దుస్తులుకూడా వేసుకోలేక పోయాడట. రెడ్‌గార్డుల పోస్టర్ పెంగ్‌చెన్ అరెస్టు ఉదంతాన్ని అలా అభివర్ణించింది.

తంజావూర్ విద్యార్థుల ఆందోళనల సందర్భంలో పూండీలోని పుష్పకళాశాల విద్యార్థుల్ని అనేక మందిని నేడు నాపనాళం పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

హోమియోపతి

మీ భవిష్యత్తును దిద్దబడే M.D.H. డిప్లొమాపొందుటకు పోస్టుద్వారా హోమియోపతి బోధించబడును. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి. ప్రీమియర్ హోమియోపతి మెడికల్ కాలేజి 1222, సెక్టార్ 22-B ఛండీఘర్, ఇండియాలోకెల్ల పెద్దహోమియోపతి కళాశాల.

రైల్వే ఆస్పత్రిలో సంతాన నిరోధక పథక ప్రదర్శన

విజయవాడ, డిసెంబరు 10

స్థానిక రైల్వే ఆస్పత్రిలో ఈ నెల 6 వ తేదీన కుటుంబ నియంత్రణ పథక ప్రదర్శన ప్రారంభమయింది. ఈ ప్రదర్శన 10వ తేదీవరకు సాగుతుంది.

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ నిర్ణయాన్ని అనుసరించి దేశవ్యాపితంగా ప్రభుత్వ సర్వీసులలోనున్న ఆస్పత్రులలో కుటుంబ నియంత్రణ పథక ప్రదర్శన జరుగుతున్నది.

ఈ సందర్భంగా నిన్న యిక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. చోప్రా అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

ఈ సభలో వైద్య ఉన్నతాధికారి డాక్టర్ యస్. యస్. శ్రీనివాసన్ ప్రసంగిస్తూ, కుటుంబ నియంత్రణ అనగా కుటుంబ సంక్షేమ పథకమని అన్నారు. రోజురోజుకు ప్రపంచ జనాభా పెరిగి పోతున్నది. ఇప్పటికే అత్యధిక జనాభాతో సతమత మవుతున్న భారతదేశంలాంటి దేశాలకు జనాభా పెరుగుదల మంచిది కాదు. అందుచే జనాభా పెరుగుదల అరికట్టడానికి కుటుంబ నియంత్రణ పథకం క్రింద అనేక పద్ధతులున్నాయి. వీటిని ముఖ్యంగా ఆదాయంతక్కువగావచ్చే కుటుంబాలు, కార్మికులు ఆచరించి సంక్షేమంగా జీవించాలని కోరుతూ ఆయన తన ఉపన్యాసాన్ని ముగించారు.

తరువాత డాక్టర్ సి. నరసింహం, శ్రీ సి. హెచ్. మల్లేశ్వరరావులు కుటుంబ నియంత్రణ ప్రయోజనాలను వివరించారు.

సభ అనంతరం కుటుంబ నియంత్రణను వివరించే ఫిల్మును ప్రదర్శించారు. (వి.వి)

వేలం నోటీసు

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

భద్రాచలం ఫారెస్టు డివిజను

భద్రాచలం ఫారెస్టు డివిజనులోని 1966-67 సం॥ రం, వంటచెరకు (Burn) కూపులు, మరియు కట్టెకూపులు (Small) timber coupes. ది. 16-12-1966 వ సం॥ రం. తేదీన శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే గాని, వారి అనుమతి పొందిన మరి ఎవరిచేగాని, భద్రాచలం జిల్లా ఫారెస్టు ఆఫీసువద్ద మధ్యాహ్నం గం॥ 2-00 లకు బహిరంగముగా వేలము వేయబడును.

2. కూపుల వివరములు, షరతులు మరి యితర వివరములు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారినుండి ఆఫీసు పనిచేయు కాలములో స్వయముగాగాని పోస్టుద్వారాగా గాని, పొందవచ్చును.

3. ఇతర ముఖ్యమైన షరతులేమైన యున్నచో పాట రోజున వేలము నందు ముందుగా తెలియపరచబడును.

(సం) వి. బ్రహ్మేశ్వరరావు.

భద్రాచలం
30-11-1966

జిల్లా ఫారెస్టు ఆఫీసరు
భద్రాచలం డివిజను



మీ కుటుంబమునకు
నోగీస్
మంకీ బ్రాండ్
నల్లటూత్ పౌడరు
ఇప్పుడు కుటుంబ సైజు ప్యాకింగ్‌లో లభిస్తోంది

సోల్ సెల్లింగ్ ఏజంట్లు
నోగి సేల్సు కార్పొరేషను.
గణేష్ బాగ్, సురేన్ రోడ్, అంధేరి (తూర్పు)
బొంబాయి-69 (ఎ.ఎస్)

5 వ ఆసియా పోటీల ప్రారంభోత్సవం

బాంగ్‌కాక్, డిసెంబరు 9

11 రోజులపాటు ఇక్కడ జరుగనున్న 5 వ ఆసియా ఆటల పోటీలను నేడు థాయ్‌లాండ్ రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవము 3 గంటలపాటు జరిగింది. 18 దేశాల ప్రతినిధులు ఈ పోటీలలో పాల్గొనటానికి వచ్చేశారు. మొత్తం 2,000 మంది ఆటగాండ్రు అరుదెంచారు. ఇక్కడి అతిథి సౌకర్యాలన్నీ థాయ్ విశ్వ విద్యాలయ విద్యార్థులు చేస్తున్నారు.

ఈ ప్రారంభోత్సవానికి దాదాపు 5 వేల మంది పాల్గొన్నారు. భారతనుండి వెళ్ళవలసిన ఆఖరిజట్టుకూడా సమయానికి చేరుకుంది. ఎప్పటివలనే ఇండియాపాకిస్తాన్‌లు ఫైనలుకు రాగలవని భావింప బడుతుంది. భారత్‌జట్టు ఫుట్‌బాల్ పోటీలో జపాన్‌తో ఆడవలసివుంది. ఈ రెండు దేశాలమధ్య టెన్నిస్ పోటీ కూడా జరగవలసివుంది. రేపుజరగనున్న వాలీబాల్ పోటీలలో భారత్ ఫిలిప్పియన్స్‌తో ఆడు తుంది.

హైజంప్, లాంగ్‌జంప్‌లో భీమ్ సింగ్ తప్పనిసరిగా విజయం పొందగలడని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ఉత్సవానికి చిహ్నంగా తుపాకులు కాల్చారు.

ఈ పోటీలలో దక్షిణ కొరియా, చైనా, జపాన్, నేపాల్, పాకిస్తాన్, బర్మా, ఫిలిప్పియన్స్, మలేషియా, సిలోన్, దక్షిణ వియత్నాం, సింగపూర్, ఆఫ్ఘనిస్తాన్, ఇండియా, ఇండొనేషియా, ఇస్రాయిల్, ఇరాన్, హాంగ్‌కాంగ్, థాయ్‌లాండ్‌లు పాల్గొంటున్నవి.

బాంగ్‌కాక్, డిశంబరు 10

5 వ ఆసియా పోటీలలో పాల్గొన్న భారత్, పాకిస్తాన్ బాడ్మింటన్ టీములను [illegible] [illegible] హాజరు కానందున స్క్రాచ్ చేశారు, కాబట్టి ఇక 11 టీములు మాత్రమే ఆటవలసి వుంది.

ఎందువలన టీములు హాజరు కాలేదో ఏఒక్కదేశ అధికారి కూడా తెలియ పరచ లేదు.

అంతర్ విశ్వవిద్యాలయ హాకీ పోటీలలో ఆంధ్రాపై బెంగుళూరు గెలుపు

తిరుపతి, డిసెంబరు 9

దక్షిణమండల అంతర్ విశ్వవిద్యాలయ పురుషుల హాకీ ప్రారంభపు ఆటలో బెంగుళూరు విశ్వవిద్యాలయజట్టు ఆంధ్రాజట్టును 3-2 గోల్సుతో ఓడించింది.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయగ్రౌండ్సులో విశ్వ విద్యాలయ రిజిష్ట్రారు శ్రీ విశ్వనాధం ఈ పోటీలను లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు.

బెంగుళూరు జట్టు మంచి కాంబినేషన్‌తో ఆడి మొదటి అర్ధభాగానికి ఒక గోల్ చేశారు. రెండవ భాగంలో ఇంకా ప్రబలంగా ఆడి మరి రెండు గోల్సు చేశారు. ఈ 3 వ గోల్‌ను కరియప్ప చేశారు.

ఆంధ్రా జట్టు చక్కగా ఆడి బెంగుళూరు జట్టును ముందుకు సాగనివ్వకుండా నిరోధించి చివరలో 2 గోల్సు చేసింది.

ఆంధ్రరాష్ట్ర బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల వివరాలు.

మచిలీపట్నం, డిసెంబరు 9

12వ ఆంధ్ర రాష్ట్ర బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఫైవ్స్ పోటీల బాలుర ఫైనల్సులో ఈ రోజు సాయంత్రం మునిసిపల్ ఎంప్లాయీస్ క్లబ్ 'బి' (గుడివాడ) టీము వెంకటేశ్వరా క్లబ్ (రాజమండ్రి టీమును 29-7, 21-4 స్కోరుతో ఓడించి గెలుపొందింది.

నిన్నటి పోటీలో ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ (మద్రాసు) జట్టు - మైసూర్ రాష్ట్ర జట్టును 29-28, 17-29, 29-21 స్కోరుతో ఓడించారు.

పురుషులు ; భారత మోటార్స్ (ఎ) రాజమండ్రి ధనుంజయ ఫైవ్స్(గుంటూరు)ను 29-4, 29-11 స్కోరుతో ఓడించారు, భారత్ మోటార్స్ (బి) - సింగరేణి కాలరీస్ (కొత్తగూడెం) టీమును 29-2, 29-12 స్కోరుతో ఓడించారు. బి. వి. ఆర్. మెమోరియల్ (అన్నవరం) - చిన్నా మెమోరియల్ (గూడూరు) టీమును 29-14, 29-17 స్కోరుతో ఓడించారు, భారత మోటార్స్ (ఎ) (రాజమండ్రి) - ఆంధ్ర జాతీయ కళాశాల (మచిలీపట్నం) టీమును 29-22, 29-22 స్కోరుతో ఓడించారు.

స్త్రీల పోటీలు : ప్రభుత్వ కళాశాల (గుంటూరు) టీము, లేడీ టీచర్స్ టీము (మచిలీపట్నం)ను 29-20, 29-12 స్కోరుతోనూ, హిందూ కాలేజి (మచిలీపట్నం) గుంటూరు ప్రభుత్వ కళాశాలను 29-19, 22-29, 29-21 స్కోరుతోనూ, గుంటూరు లేడీస్ క్లబ్ టీము, కల్చరల్ అసోసియేషన్ (పున్నమ్మతోట, విజయవాడ)టీమును 29-14 29-21 స్కోరుతోను ఓడించారు.

ఆంధ్రా యూనివర్సిటీలో బి. ఇ. డి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిశంబరు 10

1966 అక్టోబరులో ఆంధ్ర యూనివర్సిటీవారు నిర్వహించిన బి ఇ డి డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నంబర్లు ఈ దిగువ ఇవ్వబడినవి.

బి. ఇడి. డిగ్రీ పరీక్షలు

పార్టు I (రిటెన్)

ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు : లేరు

రెండవ తరగతిలో ఉత్తీర్ణులు : 19 79 84 94 105 10 13 18 27 35 74 91 202 15 19 303.

మూడవ తరగతిలో ఉత్తీర్ణులు : 1 2 3 4 6 9 10 14 15 17 18 22 23 24 26 35 36 37 39 45 46 48 51 52 55 59 60 61 63 64 65-ఎ 66 68 69 70 71 72 75 76 77 78 81 83 86 89 90 91 93 95 96 97 98 99 100 01 02 03 04 06 07 08 12 16 17 20 21 26 28 29 30 32 33 34 38 41 43 44 45 48 50 52 53 55 56 57 58 59 61 62 63 64 67 70 71 73 75 76 79 81 83 85 88 89 90 93 94 95 97 99 200 01 03 04 06 07 08 09 10 11 12 14 16 17 18 20 21 22 23 25 26 29 30 32 32-ఎ 34 35 37 39 41 42 43 44 48 49 51 53 54 55 53 57 60 62 63 64 67 69 71 నుండి 81 84 85 87 89 90 91 91-ఎ నుండి 98 300 01 02 04 05 06 06-ఎ 07 11 16 17 18 20 24 26 28 నుండి 40 41-ఎ 42 43 44 44-ఎ 45 46 47 49 50 51 52 53 54 55.

ఈ క్రింది నంబరుగల అభ్యర్థి ఫలితము నిలిపివేయబడినది:- 73

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి :- 33, 114

బి. ఇ డి. డిగ్రీ పరీక్షలు

పార్టు II (ప్రాక్టికల్)

ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు లేరు.

రెండవ తరగతిలో ఉత్తీర్ణులు; 116 17 18 19 21 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 37 38 40 43 44 45 49 50 52 53 54 57 58 59 60 61 64 65 66 68 69 70 71 72 73 74 76 77 78 80 81 82 83 84 87 90 201 02 03 04 06 07 09 12 14 16 19 22 23

మూడవ తరగతిలో ఉత్తీర్ణులు :- 115 22 42 51 56 75 211 18 63.

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి :-

114 20 36 41 46 47 48 55 62 63 67 79 83ఎ 85 88 89 91 92 93 94 95 97 99 200 08 10 13 15 17 20 21.

గమనిక :- ఈ పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు వచ్చే స్నాతకోత్సవంలో ఎట్టి రుసుము చెల్లించకుండా వారిమొక్క డిగ్రీ డిప్లమాలను పొందవచ్చును.

టోక్యోలో విద్యార్థి ప్రదర్శనలు

టోక్యో, డిసెంబరు 9

5 వేలమంది విద్యార్థులు ఈ రోజు గంటకుపైగా టోక్యో వీధులలో ప్రదర్శన జరిపిన సందర్భంగా పోలీసుల చర్యలవల్ల అనేకమంది గాయపడ్డారు. ముగ్గురి విద్యార్థుల్ని కస్టడీలోనికి తీసుకున్నారు.

ఈ ప్రదర్శకులలో అధికభాగం టోక్యో ప్రయివేటు కళాశాలలకు చెందినవారనీ వారు ఉన్నత సౌకర్యాలకోసం డిమాండ్ చేస్తున్నారని పోలీసులు తెలుపుతున్నారు.

చెహూ విశ్వవిద్యాలయ విద్యార్థుల డిమాండ్లను కూడా వీరు బలపరుస్తున్నారు. ఈ విశ్వ విద్యాలయ విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఆందోళన జరుపుతున్నారు.

8 గురు బెంగాల్ రాష్ట్రోద్యోగుల సస్పెన్షన్

కలకత్తా, డిసెంబరు 9

నిన్న అరెస్టుచేసిన నలుగురుతోసహా ఎనిమిదిమంది రాష్ట్రోద్యోగులను పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం నేడు సస్పెండ్ చేసింది. వివిధ అభియోగాలపై 56 మంది సంజాయిషీ నోటీసులు జారీచేసింది.

ఐ. పి. సి.లోని వివిధ సెక్షన్లక్రింద నిన్న అరెస్టు చేయబడిన నలుగురు రాష్ట్రోద్యోగులపై కేసులుపెట్టారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించి రాష్ట్ర సచివాలయం ఆవరణలో ప్రదర్శన జరిపిన సందర్భంగా పైవారిని అరెస్టు చేశారు.

హోటల్
అద్దెకివ్వబడును
ఏలూరులో బస్సు స్టాండు ప్రక్కనే జి. ఎన్. టి. రోడ్డు మీద అన్ని సౌకర్యములతో పేరు పొందిన హోటలు అద్దెకివ్వబడును.
వివరములకు :
'విశాలాంధ్ర' ఏజెంటు
(గాంధీనగరం, ఏలూరు) తో
సంప్రదించుడు.

25 వ రోజు
జగపతి పిక్చర్స్
ఆస్తిపరులు
దర్శకత్వం: వి.మధుసూదనరావు * నిర్మాత: వి.రాజేంద్రప్రసాద్ B.Sc.,
VANI PUBLICITIES

మిమ్ములను కవ్వించి, నవ్వించే జంట
శశికపూర్ — మెహబూబ్
నటించిన చిత్రం!
నేడే చూడండి!
శ్రీ విజయ - విజయవాడ
రోజూ 3 ఆటలు
Gope Productions'
BiRADARi
బిరాదరి
ఇంకా లలితాపవర్: ప్రాణ్, ఫర్యాల్, హెలెన్ మొ॥
సంగీతం: చిత్రగుప్త
ఇంటర్నేషనల్ 'క్రర్ రిలీజ్
సీడెడ్: బాలాజీ పిక్చర్స్ గుంతకల్
SUVARNA


డిశంబర్ 16 విడుదల
దేవానంద్
సైరాబాను
ప్రేమ్‌నాథ్.. శశికళ
నటించిన...
అలంకార్ చిత్రా వారి
ప్యార్ మొహబ్బత్
...ఈస్ట్‌మన్‌కలర్...
విజయవాడ: శ్రీసరస్వతీ
విశాఖపట్నం: చిత్రాలయ
గుంటూరు: నాజ్‌లిటిల్‌బిగ్ (ఎయిర్‌కండిషన్డ్)
దర్శకత్వం శంకర్‌ముఖర్జీ..
సంగీతం శంకర్‌జైకిషన్..
వెరైటి రిలీజ్

డిసెంబరు 15 వ తేదీకి వెలువడును
విశాలాంధ్ర 1967 డైరీ
డిసెంబరు 5వ తేదీలోగా 25% అడ్వాన్సు పంపిన వారికి మాత్రమే
సప్లయి గ్యారంటీ చేయబడును..
దైనందిన జీవిత వ్యవహారాలకు సంబంధించిన
సకల సమాచారం పొందుపర్చి
అందాలు చిందే పాకెట్ సైజులో
1967 'విశాలాంధ్ర డైరీ
డిసెంబరు 15 వ తేదీకి వెలువడుతుంది
డీలక్స్ టైప్ రు. 1—50 } పట్టు అమర్చిన పాకెట్ సైజ్ { డాలరు టైప్ రు. 1—90
ఏజెంట్లకు కమీషన్ 20%
★ అడ్వాన్సు డ్రాఫ్టు, వి. పి. పి., మనియార్డరు లేక నగదు చెల్లింపు ద్వారా మాత్రమే పంపబడును.
★ ఏ టైపు డైరీలు ఎన్ని కావలెనో ఆర్డరులో స్పష్టంగా పేర్కొనవలెను.
★ ఈ సంవత్సరం టేబుల్ డైరీలు ప్రచురించడంలేదు. గమనించ ప్రార్థన.
వివరములకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు హైద్రాబాద్

డిశంబర్ 16 విడుదల
ఉషా ఫిలిమ్స్
సమర్పించు
స్పైడర్ వారి
నవయుగ...
దైవశాసనం
దర్శకత్వం: A.P. నాగరాజన్
మాటలు-పాటలు: శ్రీ శ్రీ• సంగీతం: పామర్తి
నిర్వహణ: పాతూరి సుబ్బారావు
NVKR

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.